# శతక మంజరి

(మొదటి భాగం)



రచయిత:

చివుకుల లక్ష్మీనారాయణ శాస్త్రి B.A.

సూర్యనారాయణ పురం

రేణిగుంట

చిత్తూరు జిల్లా.

తిరుమల తిరుపతి దేవస్థానమువారి ఆర్థిక సహాయముతో

శ్రీ శ్రీ శ్రీ సద్గురు శ్రీ రాఘవేంద్రస్వామివారి కృపతో

" శతకమంజరి " ప్రథమ భాగము


ప్రథమ ముద్రణము శ్రీముఖ నామ సంవత్సర కార్తికమాసం

కాపీలు ౧౦౦౦ 1993

సర్వ స్వామ్యములు గ్రంథకర్త్రివి



PLACED ON THE SHELF

Date............................


మూల్యము రు. 30 – 00


ప్రాప్తిస్థానము :

శ్రీమతి చివుకుల సీతాలక్ష్మి

ఇంటి నెంబరు 4-247,

సూర్యనారాయణ పురం,

రేణిగుంట

చిత్తూరు జిల్లా.



...SWARA

...RY &

...CENTRE.

50229

...TIRUPATI.



కాపీరైటు హెచ్చరిక :

All Rights what so ever in this book are strictly reserved and no Portion of it may be are produced by any process for any purpose without the written Permission of the Coqy Right Owner.



ముద్రణ :- మహేశ్వరి ప్రెస్, బాపట్ల.

గ్రంథకర్త వారి మాతా పితరులు



మాతల్లిగారైన [illegible] గారికి

[illegible]

# ప్రశంస

"పిలిచిన పలికెడు దైవము కలడాయను సంశయంబు కలిగినయెడల పిలిచి పరీక్షింపుడు మీ పిలుపు హృదయాంతరము నుండి వెడలగవలయును" అని ఒకమహాత్ముడన్న మాటలు బ్రహ్మశ్రీ చివుకుల లక్ష్మీనారాయణశాస్త్రి గారు ఆలంబన చేసుకున్నారేమోననిపిస్తుంది. హృదయాంతరాళ్లోంచి భగవంతుని అనేక విధాలుగా ధ్యానించి ఆభావావేశంలో తమ భక్తి పూరిత మనోభావాలకు అక్షరరూపం కలగ చేస్తూ సుమారు (25) ఇరువదియైదు శతకాలు వ్రాసినారు.

పండితులు సాహసించేపని ఇది పామరులైనా భక్త్యపరులు కనుక వీరు ఈవ్యవసాయములో చక్కగా ఫలవంతులవుతున్నారు. వేదశాస్త్రాల్లోఉన్న అద్భుత విషయాలు పురాణేతిహాసముల ద్వారా సామాన్యులకు అందేప్రయత్నం వాల్మీకి, వేదవ్యాసాది మహర్షులు చేయగా

అంతకంటే సులువుగా లోతుగా మన ప్రాచీన శతక కర్తలు అవే విషయాలు మనకందరికీ అందించారు.

నేటి కాలంలో భక్తి పూరిత శతకాలు తక్కువగా కనిపిస్తున్నా యనటంలో సందేహం లేదు.

శాస్త్రిగారు తమ భక్తితత్వాన్ని విశిష్టతను చాటుకొన్నారు వీరుగొప్ప విద్యాధికులు కాకపోయినను ప్రతిభావంతులు భక్తిపరులు వీరిప్రతిభ వ్యుత్పన్నత, వీరిశతకము, అందు పుష్కలముగా కన్పడును. వీరి వినాయక, వేంకటేశ్వర, శంకర పాండురంగ, వేణుగోపాల శతకములు అత్యద్భుతములు నీతిబోధకములు భక్తిపూరితములు భగవత్ చరిత్రలు నిత్యనూతనముగా సార్వకాలికముగా శ్రీశాస్త్రి గారు వివరించినతీరు ప్రశంసాపాత్రము శతక సాహిత్యము ద్వార భక్తి ప్రచారమును తదనుగుణమైన ఆచరణను వర్తమానదుస్థితికి నైతిక అధ్యాత్మిక శిక్షణా విధానమును కావించిరి. శ్రీశాస్త్రిగారి శతకములు సామాజిక ప్రయోజనమై పండిత పామర ఆబాల గోపాలమును అలంకరించి జాతికి కర దీపికలు కాగలవని ఆశింపవచ్చును.

ఎస్. గంగిరెడ్డి, ఎమ్.ఏ.లిట్.
ఆంధ్రోపన్యాసకులు
శ్రీగోవిందరాజస్వామి కళాశాల
తిరుపతి

# పరిచయము

శ్రీ ఎమ్. కె. ఉమావతి ఎమ్.ఏ
ఆంధ్రోపన్యాసకులు
శ్రీ గోవింద రాజస్వామి కళాశాల
తిరుపతి

తెలుగు సాహిత్య చరిత్రలో శతక రచన మిక్కిలి ప్రసిద్ధి గాంచినది, ఒక వస్తువు విలువ వినియోగం వలన వెల్లడవుతుంది. ఒక సిద్ధాంతం ప్రయోజనము, ఆచరణల వలన ప్రకటితమవుతుంది ప్రాచీన శతక సాహిత్యంలోని ఆలోచనామృతాన్ని నేటి జీవనపరిస్థితులకు అన్వయింపజేసి ప్రబోదించిన వారు శ్రీచివుకుల లక్ష్మినారాయణ శాస్త్రీగారు, నేటి ఆధునికకాలంలో నవలాసాహిత్యానికి విలువలెక్కువ కాని నేడు శతక రచన అరుదు. నేటి యువతరము వీని ప్రయోజనము గుర్తించ లేకున్నారు. ఈఅవస్యకతను గుర్తించి శ్రీసూర్యనారాయణ పుర నివాసి శ్రీ శాస్త్రి గారు పలురకాల శతకములను రచించిరి. వీరి శతకములు భక్తి ప్రపూరితములు నీతిబోధకములు. వీరి పద్యములలో భక్తిరసము తొణికిస లాడుచుండును, సమాజంలో ఎదురయ్యే జీవన సమస్యలు కన్నీటి గాధలు, అనాధల ఆర్తనాదములు ప్రత్యక్షమగుచుండును. ఊహించని వేగమును పెంచుక పోతున్న ఈనాటి నాగరిక జీవన సమాజంలో మనస్సును క్రమబద్ధముచేసి, మనుగడను ఫలవంతమొనర్చి నైతిక ప్రమాణములను సుస్థిరంగా పునఃప్రతిష్ఠించుటకు తగినంత ప్రయత్నమును శ్రీ శాస్త్రీ గారు తమ శతకములలో ప్రవేశ పెట్టారు.

సమాజ శ్రేయస్సు కోరే ఎన్నో భావనలతో వీరి పద్యములు కన్పించును. నేటి ప్రజానీకానికి సత్సాంగత్యము, చిత్త స్థైర్యము భక్తిభావము వీరి పద్యములు చేకూర్చగలవు. విజ్ఞానాత్మకమైన విశ్వాసము వ్యక్తి యొక్క జీవిత లక్ష్యము వీరి పద్యములు ప్రబోధించగలవు.

భౌతిక, ఆధ్యాత్మిక విషయములగల సమన్వయ స్వరూపము శ్రీ లక్ష్మీనారాయణశాస్త్రి గారి శతకసముదాయము. సత్యధర్మములను, భక్తిప్రపత్తులు యోగ్యంగా శ్రీ శాస్త్రిగారు తమ శతకపద్యములందు వివరించి, ప్రచారం చేసిరి. వ్యక్తి, కుటుంబము, సమాజము, దైవము అనే క్రమములో ఆలోచనసాగించి జీవితలక్ష్యం అందుకొనదలచినవారికి శ్రీ శాస్త్రి గారి శతకములు ఎంతో ఉపయోగపడగలవని నొక్కివక్కాణింపవచ్చును. శ్రీ శాస్త్రిగారు ధన్యజీవులు శ్రీ వేంకటేశ్వరకృపాకటాక్షమునకు పాత్రులు కాగలరని ఆశించెదము.

# నా మా ట

సి. శేషాద్రి ఎం.ఏ.
ఆంధ్ర భాషోపన్యాసకులు
ఎస్. వి. ఆర్ట్సు కాలేజి తిరుపతి

సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థిగా శ్రీ శాస్త్రి గారితో నాపరిచయం రెండేండ్ల క్రిందటిది. అప్పుడే ఆయన పద్యరచనను గురించి తెలిసింది. వాటిని చూడడం కూడా జరిగింది.

ఆశువుగా వ్రాయడమే కాని, ఛందోవ్యాకరణాదులను గురించి ఆయన అంతగా పట్టించుకోలేదనిపించింది. కాని ఆయనలోని దృఢమైన భక్తిభావం మాత్రం ఆశ్చర్యకరంగా తోచింది. మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామివారే ఆయనతో పలికిస్తున్నట్లు, ఆయన్ను నడిపిస్తున్నట్లు నమ్ముతున్న ప్రవృత్తి ఆయనది.

ఈ శతకాల ద్వారా ఆయన భగవంతుని అన్ని రూపాలను కొలిచి నట్లయినది. ఆయనలోని ఈ అద్వైత భావానికి మెచ్చి శ్రీ వేంకటేశ్వరస్వామియే ఈ ముద్రణకు ధనసహాయం చేసినాడేమో! ఈ విధంగా 108 శతకాలను పూర్తి చేయవలెననే గొప్ప సంకల్పం ఆయనకుంది. అందులో ఆయన విజయం సాధిస్తాడని నా విశ్వాసం.

తిరుపతి ఇట్లు

19-7-93 సి. శేషాద్రి

చరిత్రాత్మకంగా, భావాత్మకంగా తప్పులను తెలియపరచిన మరి ముద్రణలో సవరణ చేయగలవాడను.

కంద పద్యములలో చంధస్సుకు ప్రాధాన్యత యివ్వబడలేదు. అందువలన విజ్ఞులు సహృదయంతో మన్నించి ఆదరించగలరని కోరుచున్నాను.

నమస్కారములతో

యస్.యస్. పురం

రేణిగుంట

సి. యల్. యన్. శాస్త్రి బి.ఎ.

ఓం శ్రీ సూర్యసిద్ధి విఘ్నేశ్వరాయనమః
ఓం శ్రీ సూర్య వినాయకాయ నమః
ఓం శ్రీ సూర్య గణపతయే నమః
ఓం శ్రీ సూర్య మహాగణపతయే నమః

# శ్రీ విఘ్న వినాయక శతకము

రచన :— శతక కవి చి॥ల॥నా॥శాస్త్రి

శ్రీ సూర్యవినాయక దే
వర గాత్రుడ మము కరుణను వరమిడి వేగన్
దిన దినము నిను గొలిచెదము
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 1

ఈడుంటిమయ్య మేము ని
ను గాంచ దారి గనలేక నుంటిమి తండ్రీ
దారి నొసగూర్చి గావుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 2

ఉండ్రములు చేయుదుము సం
వత్సరమున కొక తరి రుచి చూడగ నీకున్
దంతములు బెట్ట గావుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 3

ఊఁ యను నొక మాటైనను, బ
లుమారులు బిలువ బిలువ పలుజన్మలనుండిన్
కరుణతో గావుము కృపన్
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 4

అదనున బదనుగ గొలిచెద
రు నిన్ వడి వడి బనులన్ గావేరవజేయన్
కార్యముడీరగ కొలవరె
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 5

అబగవత్తురు నిను జూ
డ గడుంగడు నింపు బూలదండల నలరిం
పగ భక్తులు ముచ్చటగను
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 6

ఇంచుక గొంచెమయిన దయను
జూపుము మాయెడ కరుణను జగమున నింకన్
ఇల తప్పొప్పుల నరయక
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 7

ఋషులందరు బూజింతురు
నిను నిల కట్టడికొరకై ప్రథమమునందున్
లోకంబుల దీవించుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 8

ఎప్పుడు దలచిన నప్పుడుగని
పింతువు గద భక్తులకును ప్రియమున వేడన్
భక్తుల పాలిటి బాంధవ
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 9

ఏలోపమున్నను గణన
సేయకు ఓం శ్రీగణేశ శంకయు లేకన్
లోపముల దిద్దు కొందుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 10

ఐదు పదిగ జేసి మ్రొక్కెద
ఐదుమోముల వేలుపపుత్ర ఇరవుగ నెపుడున్
గోరెద నిర్మల మనమున
సూర్యనారాయణపుర సూర్య గణేశా 11

ఒనగూరుచుండ కార్యము
లు వేగిరమ్మున శక్తిగలుగ మదిపోర్మిన్
శుభములు గూర్చుమ బ్రజలకు
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 12

ఓం శ్రీగణేశ యనినన్
బలికెదవు మృదు మధుర స్వరముతోడన్
ఓదార్చుమ మము దయగని
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 13

ఔదల దాలిచెదము నీ
యానల తప్పక మరువక యెపుడున్ గూడన్
దీవెన నీయవె మాకును
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 14

కుశలము జేయుము గణపతి
కొలువును జేయుదుము నీదు కోవెలయందున్
కలువలరాయుని గాచిన
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 15

ఖండమైన నీదు మొండెము
గాంచిన పార్వతి జల జల కన్నీరుగార్చన్
శివుడుంచగ గజమోమును
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 16

గలగల మనచును నుండును
నీదగు గుడియందున జపనామము చేయున్
కృపతో మము దీవించుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 17

ఘణ ఘణ మనచును ఘంటలు
మ్రోగుచు నుండును నిరతము మోదముతోడన్
సతతము కరుణను జూడుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 18

శిఖరము జూసిన చాలును
నికరముగా కలుగు మేలు నీదయ చేతన్
కనికరము తోడ బ్రోవుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 19

చపలము గలిగిన మనుజుల
నా చపలమును విపులముగ బాపుమ శక్తిన్
సఫలము జేయుమ బ్రతుకుల
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 20

ఛలముల నెన్నకు నెపుడును
మన్నన సేయుమ జనులను మరువక నెపుడున్
ఖిన్నవదనముల బాపుమ
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 21

జ్ఞాపకము యుంచుకొను
మమ్ముల, జ్ఞానము నొసగుమ మాకును కృపతోన్
జ్ఞాతము నీవయె గాదయ
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 22

జగముల లోన ప్రథమ పూ
జ్యుడవు నీవెగ నిజముగజననివరపుత్రా
జగముల నడుపుమ రీతిగ
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 23

ఝరివలె జారుచు నుండును
వడివడిగుడియందు భక్తి వరుసగ బ్రియమున్
గుంపులు జేరగ గుడిలో
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 24

వెంకలు బగులుచు నందును
మునుముందు గుడిని మ్రొక్కుల దీరిన్
మ్రొక్కుల దీర్చుము వేగము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 25

కీడిగ నుంటివి నీ వట
కాపులు గప్పితిమి మేము కారు తెగియగా
కాపులుదీరిచి గావుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 26

దంభము గలిగిన వారలు
మెండుగ నిను గొలుచుచుందురి మక్కువతోడన్
మన్నన సేయుము వారల
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 27

శాకాముక్కలు తింటుచు
జీవిత సంగ్రామమందు జీవనభృతికిన్
కృపతో సద్భృతి నొసగుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 28

తలిచెదము మదిని నిత్యము
నినుగొలిచెదము మునుముందు నిశ్చలభక్తిన్
దెలియక జూపవె ఫలితము
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 29

దోషములన్నిటి నెంచక
మా మానసముల వసించి మోచనమిమ్మా
కవి శేషముగలిగిన ఓ
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 30

ధన్యత చెందదె మానవ
జన్మము నీదయయు యుండక జన్మకలేకన్
జననము లేకయు జేయవె
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 31

నయనా నందక రూపము
భయ సంభ్రమములు గలిగించు భయశోకములన్
భవబంధనములు బాపవె
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 32

పరిపరి విధముల బొగడెద
బలుకుము నాకమాత్రైనను తప్పులరయకన్
పరికింపుము మాదెసగని
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 33

ఫలితమున నాశపడకను
బహువిధముల విసిగిలుపగ బంధము నీవే
భక్తుల పాలిటి బాంధవ
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 34

భయము వలదు పలవింకను
మనకును భక్తితో గణపతిని మరిక
భయమును కను గొలువమె
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 35

సూత్రము తెలుగని మనుష్యుల
మా యాజ్ఞానము మంచి మనుగడ నీవా
మనుషుల గొలిచనమే ను
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 36

యశమును గోరుము దేవా!
యమునాశీర్వచనమొసగవె మాకున్
యత్నములో తోడుండవె
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 37

రమ్యము గణపతి నామము
రాగసుధారసము గల్గి రమ్యత జెందున్
రసముల నుత్పాదించవె
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 38

లంబోదరుడవు నీవే
లోకంబుల నేలు నేత లీలగ నీవే
లోకంబుల లాలించుమ
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 39

ఇచ్ఛ పడరె నినుజూడగ
తేపున మాపున బిలబిల వ్రాలరు బ్రేమాలన్
ఊచ్చింపక గణుతింపుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 40

పైనము దెలియదు నిజముగ
వివరింపవలె గతి, జగతిని, వివిధంబులుగాన్
విశదము సేయుచె, రీతిని
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 41

శరణము శరణము గణపతి
శరణము శరణము నీదు చరణములందున్
శరణమిడి మమ్ము గావుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 42

షణ్ముఖ సోదర గావుము
షడాననుని సోదర మరి వరతుల యేలా
వరతుల మరి నెర వేర్చుము
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 43

హోరా హోరిగ బోరరె
హోవదులన్ సుదుశమింప హాటూహాటిన్
హర్షము నింపగ రావయ
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 44

అడుగడుగో గణనాథుడు
అడుగడుగున గానపించు నాతని లీలల్
నడుగిడ నావను నడుపుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 45

ఆనతి నీయవె మొదలిడ
ఆనల నీయవె వేగము యుద్ధరికేరని
ఆజ్ఞల నీయుము గొలువను
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 46

ఆనతి నీయవె ఝల్లన
ఆనల నీయవె నిలకడ నిజగూనమునన్
ఆశీర్వదించు చల్లగ
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 47

ఇక నే రీతిని గొలుచను?
ఇక నెవ్విధమున గొలువును నీకున్ రేయున్
ఇకనైనను పిలవీయుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 48

ఈలోకంబున బుట్టితి
ఈజగతిని దులాడ నీవేగతియున్
ఈగతి మరి రా నీయతు
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 49

ఊన్నావని గొందరుయున్
ఊలుకగ లేని శిలవనిన్ గొందరు యనగా
ఊనికిని దెలుపుము వారికి
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 50

ఊహాకర వెలసి యుంటివి
ఊర్వ్యాదులు పలుప బూజలు మొదట నీకున్
ఊరక నుండవె గావక
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 51

ఋషులకును స్తోత్ర మతులును
గతులును తప్పు, నరవరులు గొలువక యున్నన్
మనుపుండుగ నిన్ను యికను
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 52

ఎటు జూసిన నీవుందువు
ఎట్లెట్లు వెదకిన ఎరుక లేకను యుంటిన్
నెట్టయిన జాడ జూపుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 53

ఏదుగడ లేదు నాకును
ఏదారిని గానలేక ఎదురీదంగా
ఏ జాడ జూపెదవో నిక
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 54

ఐవులను సైపుమ నింకను
ఐదుబది జేసి గొలువంగ నెరుగను నింకన్
ఐశ్వర్యమేల నినుగన
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 55

ఒనరుగ బూజల శేయుమే
ఒప్పుల తప్పుల నరయక సేవలగొనియున్
ఒడుపున యుద్ధరి జేర్పవె
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 56

ఓర్పున నేర్పింతువు గద
ఓంకారాదిగల రూపముల నన్నింటిన్
ఓర్పుకొనవె మాతప్పుల
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 57

ఔరా ఏమి ఫలమిదియు!
ఔగార యెంతటి విలువౌనో యనియున్
ఔన్నత్య గారణ మదియె
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 58

కలవని కొందరు యుందురు
కలవో లేవో తెలుపుమ గన్నులు మెఱయున్
కలవని నే నమ్మెద గద
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 59

ఖండము లన్నిట దెలియవె
ఖండాంతరముల యందు యఖండంబు గావే
ఖండితముగ నీవయె గతి
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 60

కలగల బారును గరుణయు
కలగల కోవెల కిలకిల రావమునుండన్
కలగల శిలలును గరుగవె
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 61

ఘంటలు గణగణ మ్రోగగ
ఘటనలు బుజావగుచు నుండు ఘంటాపదమున్
ఘోషల నింకను నాపుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 62

చల్లగ చూడుము భక్తుల
చల చల్లగ బాడి యూడ సంశయమేలా
చల్లని చూపుల జల్లుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 63

క్షేత్రపు నీవెగ నిజముగ
క్షేమితములు మా మనములె శంకయు లేకన్
ఛటులను జల్లవె మృదువుగ
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 64

ఝరివలె సిరి విల సిల్లదె
ఝరమువలె మెఱగసు ప్రశాంతి క్షమయును, నీచేన్
ఝాంటములఁ, కృపను క్షమింపు
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 65

జ్ఞాతవ్యము యొడఁగనెను
జ్ఞాపకము మలుపుగ జేసె జ్ఞానము గల్గన్
జ్ఞప్తిని యుంచఁగ నిరతము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 66

టెంకాయ లవిగో జూడుము
టంగున టంగున పగులవె టెక్కుయు లేకన్
టక్కరుల మదమడంచవె
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 67

ఠీవి యొనఁగ సిడిగొని గద
ఠావుల్ మెఱయఁగ దిద్దిల్లు ఠారెత్త్రరో
ఠోలాల నికను గావవె
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 68

డంబముగా నుండియు ఆ
డంబరముల్లై మెఱగబడి డంబము బోరే
డెందమున నిను దలఁపగనిక
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 69

ఢమరుకల నడుమ నుండెడి
ఢుంఢివి నీ వగదయ్యె దర్పము వెలయన్
ఢోలములు మ్రోగ గదలవె
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 70

తండ్రివి నీవే యనియును
తలచెడు మనువారి నిరతము దృఢ చిత్తముతోన్
తడయక తనయుల బ్రోవవె
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 71

దాసులము నీకు మేమును
దీవించుము మమ్ము దీన దయా శాలవై
దోషముల సైత రావయ
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 72

ధన్యుల జేయవె మమ్ముల
ధరణిని ధర్మము నడుపను ధరిత్రి వెలయన్
ధర్మముల బాటి చెప్పవె
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 73

నిక్కమయా నీ ఉనికియు
నిక్కమయా యీజగతిని యా వేదనముల్
విస్మృతి గలుగగ జేయుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 74

పరిపరి విధముల బొగడెద
పరాకు లేకను పిలువగ బలుకగ వేలా
పరికించియు బదులీయుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 75

ఫణిరాజు సోదరుడవై
ఫణిరాజును గెల్వనె సభా ప్రదక్షిణముస్
ఫిర్యాదులడుగ దీర్చుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 76

బంటులము నీకు మేమును
బంగరు కొండవు నిజముగ భక్తిని గొలుతున్
బ్రతిమాలుకొనగ యింకను
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 77

భక్తియు లేక ఫలమెచట
భేదము లేకను గొలువగ భ్రాంతియుపోదే
భయమును బారగ ద్రోలుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 78

మదిని మరువకను బిలువగ
ముదముగ జేయుము గజముఖ మముగడ కొలుతున్
మననము సేయగ నామము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 79

యత్నము సేయరె భక్తులు
యుండగ నీవుండెదవని యెట్టియు పనిఁ గన్
యాదృచ్ఛికముగ జేయవె
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 80

రకరకముల సేవలఁగొని
రథమున నూరేగుచుండి రయమున రావే
రక్షణ నీయగ మాకును
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 81

లక్ష్యము నీవే మాకును
లక్షణముల గణనము జేసి లక్ష్మిని గావే
లోకముల రక్షించెదవుగ
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 82

వింతమరి నిజముగ నీవెగ
వినయమున సేవలు జేయ వెలివగనేలా
వేకువను నిన్ను దలపమె
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 83

శిఖరము జూడగ శుభమును,
శరణు శరణు యనుచు వేడ శరణము నీడే
శాసింపడె తనని గొలువ
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 84

షడ్రుతున నిను బిలువంగను
షడాననుని సోదరుడవై షడ్రుతుల దీర్పన్
షోడశ కళలను కలిగిన
సూర్యనారాయణపుర సూర్యగణేశా! ౮౫

సతత స్మరణము (నీ) నామము
సంతత దర్శనము యదియు సంకల్పమునన్
సంకటముల దొలగించుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! ౮౬

పావముల నీయుము బ్రజలకు
పార్షమున నమలు జరుపరె పావముల సద్రమతన్
పావడుల నుపశమింపుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! ౮౭

సూర్యవినాయకుడవుటను
సూర్యోదయ యస్తమాన సూర్యకిరణముల్
సూటిగ సోకగ నీకున్
సూర్యనారాయణపుర సూర్యగణేశా! ౮౮

సూర్యగణపతిగ బిలిచెద
సూర్యుని తేజము గలిగిన సూర్యగణపతిన్
సూర్యానుగ్రహము నుంచుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! ౮౯

శరణు శరణు శరణుగణే
శా! శరణు శరణుసుదమున శరణమునీవే
శరణము బొందిన జాతిను
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 90

షోడశ కళలను గల్గిన
చంద్రుడు నశ్యగ పరవక, శాసించగనే
విలవిలలాడడె పూర్ణుడు
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 91

శ్రీకృష్ణుడున్ నిందల
పాలవడె శమంతకమణి పోవగ నిన్నుపా
లన్ జూడ చతుర్థతిథిన్
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 92

నిను నెలకొల్పిన శేషును
నినుగాంచక సప్తగిరుల నెక్కగపోవన్
నిను పరువక కానరతె
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 93

కలలను గనుపించెదవుగ
కలలకు రూపము నొసగుమ కరుణాలోనీవున్
కన్నకలలు ఫలించగ
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 94

సూర్యనారాయణపుర
మందున సూర్య గణపతిగ వెలిసితివి దయతోన్
సూర్యతేజము గలిగిన
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 95

దినకరుఁడు తాఁకుచు, నీకను
సాగెడి, దినయాత్ర సాగు సంరంభమునన్
అస్తమయమునను మ్రొక్కెడి
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 96

నీదు శిఖరమును గాంచగ
నీదు ప్రశాంత వదనంబు నగుపడ మదినిన్
మూర్ఖుల మనముల మార్చును
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 97

నీ పాదము కడ నుంటిమి
నీదు యభయమును కరుణను నొసగుము మాకున్
కార్యము సఫలము జేయవే
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 98

శోభించును నీకోవెల
శుభ సమయములను శుభముల శోభాకృతమున్
శోభిల్లగ దయజూడుమ
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 99

గమ్యము జేర్చుము గడువున
ముడుపుల దీర్చుమె నడుగక ముంగిటనడువన్
మదమున బాయుము మనుష్యుల
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 100

విఘ్న వినాశకుడవీవే
నిర్విఘ్నముగా బనులను నెఱవేఱుపవే
విఘ్నముల రూపు మాపుము
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 101

50229

"ఓం శ్రీ విఘ్న వినాయకాయ" ని
యెలుగెత్తి బిలువ, బిలబిల మనుచును రావే
గరముల మోడ్చెద నీకును
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 102

రక్ష రక్షయటన్న రక్షకుడె
వరు? బిక్షయనగ బిక్షయనగ బిక్షమెవడొసగు చుండున్
శిక్ష తగ్గింపుము మాకును
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 103

సూర్యకిరణములు సోకగ
విభూతి రేఖలు మెఱియవె వింతయు గొలుపన్
విన్నపముల వినరావా
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 104

గణములలోన ప్రథముడవు
పూజ్యులయందునను బ్రథమ పూజితుడవుగా
మాచిరుపూజల గైకొను
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 105

తనువున, మనమున నీవయె
మనమున నామము మదిమది మననము జేయున్
మమ్ముల దీవించరావా
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 106

సురవర వందిత సూర్యగ
ణేశా నరవర రక్షక గణేశా శరణు గణేశా
శరణము నీవే మాకును
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 107

శ్రీ గణపతి నను దయగను
వ్రాసితి శతకం బొకటియరమరిక లేకన్
చేకొను నాకృతి కృపతోన్
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 108

ప్రియమున వ్రాసితి భక్తిన్
శతకం బొక్కటి మనమున సంతసమరయన్
తప్పొప్పుల బాటింపక
సూర్యనారాయణపుర సూర్యగణేశా! 109

భారద్వాజ స్వగోత్రుడ
లక్ష్మీనారాయణుడన్ శాక్యము లేకన్
వ్రాసిన పొత్తము గైకొను
సూర్యనారాయణపుర సూర్య గణేశా! 110

ఓం శ్రీ సూర్యసిద్ధి విఘ్నేశ్వరాయనమః
ఓం శ్రీ సూర్య వినాయకాయ నమః
ఓం శ్రీ సూర్య గణపతయే నమః
ఓం శ్రీ సూర్య మహాగణతయే నమః

ఓం శ్రీవేంకటేశ్వరాయ నమః ఓం శ్రీమూలరామాయ నమః
ఓం నరసింహమూర్తయే నమః ఓం శ్రీనరసింహరూపాయనమః
ఓం శ్రీప్రహ్లాద వరదాయనమః ఓం శ్రీరాఘవేంద్రాయనమః
ఓం శ్రీసూర్య మహాగణపతయే నమః

# నరసింహ శతకము

## రచన:— శతక కవి చి॥ల॥నా॥శాస్త్రి

మాఅమ్మగారయిన చివుకులశివకామసుందరమ్మగారి అనుభవము

శ్రీహరి నిక తెలియచెప్పంగ తరమౌనా
హరిని దెలియనింక టద్భుతంబె
భయము భక్తి చేత పార్ధన చేయుచూ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 1

అమ్మపైబూని యద్భుతంబును జేసి
ప్రజలుయంత నమ్మ బలుక నేర్పి
రూపుతోడ యింక బుజువును చేయుగా
నమ్మియుంటిమయ్యా నారసింహా! 2

ప్రహ్లాదుడును వేడు ప్రభువతండును గాదె
ఉగ్రరూపముదాల్చి ఉగుమూయితడే
హిరణ్యకశిపు జంపు యిందీవరుడునుగాఁగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 3

నారసింహా నీవు నమామములు గొని
నడచి రావదేల నాదు చెంత
చేర నమ్మకముగ సేవలందు కొనగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 4

అరుగు దెంచవేల నందరు కొలవంగ
ఆదమరచి నావ నందునిక
హారియు, హారుడ వీవే నాదుకొనగనింక
నమ్మియుంటిమయ్యా నారసింహా! 5

ఆది దేవ నీవు యాద్యంతములు నేవి
ఆదుకొనగ రావ అవనినింక
ఆదివిష్ణుగావ నాద్యుడగాగను
నమ్మియుంటిమయ్యా నారసింహా! 6

ప్రహ్లాదయున మిగుల పరవశించెదవుగా
పాముల కరపింప ఫలితమున్నె?
యేనుగునుసిగొల్ప యేమిరా ఫలితంబు
నమ్మియుంటిమయ్యా నారసింహా! 7

ఆవు పాలుపిండు కంత సేపే యిక
స్నేహితుని గృహమున చెలగవలయు
నంచు దెల్ప మిగుల నాశ్చర్యమందగా
నమ్మియుంటిమయ్య నారసింహ! 8

ఇలను వెలసినట్లు నెవరికి దెలియును ?
మహిమలనిక గన్న మానవులకు
గాక! మహిమ నింక గనుటద్భుతంబుయు గాన
నమ్మియుంటిమయ్య నారసింహ! 9

చోద్యముగనుయుండు షోళింగ పురమందు
పానకంబు ద్రావి పవ్వళింప
మంగళగిరి యందు మహిమల జూపగ
నమ్మియుంటిమయ్య నారసింహ! 10

సింగరాయకొండ చిన్నదైనను యేమి
యోగనిద్రనుయుండి యోర్పు తోడ
కాచి యుండి యికను కాపాడ భక్తుల
నమ్మియుంటిమయ్య నారసింహ! 11

సింహాచలమున నిక చేదోడుగా యుండి
నిలువనె యట్లనింక నిల్వవైతు
చందనంబు పూయ చల్లార యుగ్రము
నమ్మియుంటిమయ్య నారసింహా ! 12

నారసింహుడిక నరరూపమును దాల్చి
శివుని యిల్లు జేర చెప్పకుండ
స్నేహ భావమింక చెక్కు చెదరకుండ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 13

ఇంటికోడలింక ఈసులాడుచునుండ
చదువమనగ యింక "శతక" మింక
దేబె మొహము వేయ తెప్పరిల్లగ లేక
నమ్మియుంటిమయ్యా నారసింహా! 14

నడచి రాదెయింక నరసింహ శతకమూ
బీరువాను దెరువ బెరుకుగాను
పద్యమొకటి జదువ పరుగున వెడలగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 15

ఉగ్రముగ నిక యుండ ఉరుములు మెరుపులై
శాంతి నొందద యింక చల్లగాను
భక్తి గలిగి యుండ భయమును పోవగా
నమ్మియుంటినయ్యా నారసింహా! 16

వెనుకవచ్చునారు వెర్రి భక్తులరుగో
సామివచ్చినంత సరళముగను
మాయచేసి తారే మరచినటులయింక
నమ్మియుంటిమయ్యా నారసింహా! 17

నవ్వుతోడ రావె నారాయణాయన
పరుగుతోడ రావె భావరూప
పరవశించిపోవె పదుగురు బొగడగ 18
నమ్మియుంటిమయ్యా నారసింహా!

సగము నరుడ నీవే సగము సింహము నీవే
నారసింహుడనివే నమ్మకముగ
ఎదురు నిల్వ గలరు ఎవ్వారలైనను
నమ్మియుంటిమయ్యా నారసింహా! 19

కొండ కోనల యందు గుట్టుగ యుండగ
పట్టుకోనరె నిన్ను పట్టుగాను
ఆదరింప నీవే నాధారమునుగాగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 20

కలలు నిజము గాగ కలికాలమందున
కనుల ముందు లేవె కదలినట్టు
కలవర మికయేల కనులలో మెరయగా
నమ్మియుంటిమయ్యా నారసింహా! 21

నారసింహా నీవు నాదు మొర వినర
నిలువ రావె నీవు నింగి కెగసి
ఎల్ల చోట్ల యందు నెంతయు నుండగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 22

రాయి రప్పలోన రాతి గుండెలలోన
నిలచిలేవె నీవు నిబ్బరముగ
అబ్బురించు జనులు అబ్బుర పడగను
నమ్మియుంటిమయ్యా నారసింహా! 23

భక్తవశుడవీవె భక్తలోలుడవీవె
భక్తరక్షకుండ పావనుండ
పరమ పుణ్యరూపు పతితపావన గాక
నమ్మియుంటిమయ్యా నారసింహా! 24

పాతకంబు పోయ పరవశించెదవుగా
పెసర పప్పు లింక పెట్టగాను
పొంగి పొరలి పోవె పిండి ముగ్గులనుంచ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 25

భక్తకోటి వేచె భాగ్యంబు కలుగగా
ఆదిలక్ష్మి తోడుండ యక్షులింక
సప్తఋషుల సేవ సర్వ వేళలయుండ
నమ్మియుంటిమయ్యా నారసింహా ! 26

భక్తబంధుడ వీవె భక్తబాంధవుడవె
భక్తరక్షకుండ భక్తలోల
లీలలన్ని నీవె లీలావిగ్రహ రూప
నమ్మియుంటిమయ్యా నారసింహా! 27

మండన మిశ్రు గెల్వ మరియెట్లు గెలతని
వాని పతియు నింక వాదులాడ
శంకరుండు యింక సరి సరి యనగనూ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 28

కామ కళను గూర్చి కల్పన సేయగా
కొమ్మ కోరె నింక కొండలాగ
శంకరుండు మిగుల సమయము కోరగా
నమ్మియుంటిమయ్యా నారసింహా! 29

తనదు తనువు విడిచె తగ్గని పరిగనూ
అమరె శవము నందు నద్భుతముగ
జేరి, కళను నేర్చె చేరియు నఖయుల
నమ్మియుంటిమయ్యా నారసింహా! 30

గగన మింక తెలియు రక్షక భటులునూ
కాయములను యింక కాల్చు చుండ
తనదు కాయమందు తానుయు జేరగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 31

"కాలు" తనువునుండి కన్నీరు రాగను
స్తోత్రి మింక జదువ చోద్యముగను
లక్ష్మి నారసింహు లక్షణముగ యుంచ
నమ్మియుంటినయ్యా నారసింహా! 32

శ్రీహరి మహిమింక చిద్విలాసముగాగ
హరికి సేవచేయు టద్భుతంబు
సన్నిధింక జేర సారథి గాగను
నమ్మియుంటిమయ్య నారసింహా! 33

ఉరవ కొండ యందు ఉగ్రముగ నిలువవె
పెంచల కోనయందు పెద్దగాను
వేడ్క మీర నిలువ వేదాద్రియందున
నమ్మియుంటిమయ్య నారసింహా! 34

చోళ లింగ పురము చూడగ నీదెగా
చూచువారలకును చోద్యమేమి?
చూడ మరియు కొండ షోలింగరము గాగ
నమ్మియుంటిమయ్య నారసింహా! 35

సింగరాయకొండ సేదదీరగయుండ
యోగ నిద్రయందు యెంచిచూడ
వింత గొలుపుచుండ వేడుకమీర
నమ్మియుంటిమయ్య నారసింహా! 36

నీదు ఎదుట నింక నింక నిలుచునే పావలు
భళ్ళుభళ్ళు మంచు బద్దలవగ
నెన్న తరమె? మిగుల నీదు మహిమలింక
నమ్మియుంటిమయ్య నారసింహా! 37

ఓడలన్ని యింక వోటి పోవుచునుండ
దొరలు యుందరింక దుఃఖ పడగ
ఒక్క దొరకు దెలియ యొనరుగ దోవము
నమ్మియుంటిమయ్యా నారసింహా! 38

నడచి రాగయాతడు "నావల" నుండియు
కొండ యొకటి గాంచె గుండెలదర
నారసింహుచూసి నమసుమాంజలిసేయ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 39

కండ్లు దెరచి చూడ గడ గడ లాడగ
నావలింక యున్న చమ్మకముగ
యుంచు దొరకు తెలియ యుడ్డు గోడను బెట్ట
నమ్మియుంటిమయ్యా నారసింహా! 40

విదవిదులు బొగడ వేదాద్రి యుందున
మంగళగిరి యందు మహిమజూపు
చోళలింగపురిని శుభములు గూర్పగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 41

సింహాచలము నందు సింహమై నిలువగా
పెంచల కోనయందు పిలచి యడుగ
ఘటిక చలము నందు కరుణను వేడగా
నమ్మియుంటిమయ్యా నారసింహా! 42

శేష ఘోషలవిగో వేదాద్రి యందున
మంత్ర తంత్ర మదిగో మహిమయదిగో
కోటి సూర్య కాంతి కూరిమి దొరుకగా
నమ్మియుంటిమయ్యా నారసింహా! 43

మహిమ యుండు చోటు మంగళగిరిగాదె!
కర్మ దొలగు చోటు ఘటిక చలమె!
సిరులు కల్గు చోటు సింహాచలము గాగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 44

'యాదగిరి'ని మిగుల యాగములను సేయ
'యమహాబిలము' నందు యాజ్ఞ మేర
కోరికోరి సేయ కోరిన క్రతువుల
నమ్మియుంటిమయ్యా నారసింహా! 45

చిన్న 'యమహాబిలము' చెంతకు చేరరె
పెద్ద 'యమహాబిలము' పెద్దగాగ
కోరు కోర్కెలన్ని కొనరియు దీర్చగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 46

కలసి మెలసి చేరే కానగ సామిని
బండి బస్సుల లోన భక్తితోడ
తెలిసి చేసే తప్పు తెలియక మహిమయు
నమ్మియుంటిమయ్యా నారసింహా! 47

గుడిని చేరినంత గుసగుస లాడరే
రుసుము యడుగ నింక రోషమొచ్చె
యాజమాన్యమింక నదర గొట్టగనింక
నమ్మియుంటిమయ్యా నారసింహా! 48

మువ్వురు మిత్రులు మిగుల ముందుగ దర్శింప
మంత్రముగ్ధులవరె మహిమ తెలిసి
నారసింహ మహిమ నలుగురకిక చెప్ప
నమ్మియుంటిమయ్యా నారసింహా! 49

గర్భ గుడిని దాటి కదలగ వెనుకకు
ఒకరు నొకరు దిట్ట మోర్పు లేక
చేతులింక కలిసె చెమటలు పట్టగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 50

నారసింహ భక్తు నారసింహమెగాగ
సింహనాదమోరి చీదరించె
కతనమింక లేక కలహము యుండునే
నమ్మియుంటిమయ్యా నారసింహా! 51

దరికిసంబు లేక దారియు బట్టరె
కలహ కారణంబు గానలేక
మయుల దగులనింక మరి యూహకుండునా?
నమ్మియుంటిమయ్యా నారసింహా! 52

భయము భక్తి చేత ప్రస్తుతింపగ నింక
తనదు దరియు నింక కాని జేర్చు
నిజము తెలిసినంత నివ్వెర పోవగ
నమ్మియుంటిమయ్య నారసింహా! 53

అప్పుల నరసింహా నాదుకొనగ రావ
ఆర్త త్రాయణుడవె అది దేవ!
ఆది లక్ష్మి లేక యతివేగముగ రాగ
నమ్మియుంటిమయ్య నారసింహా! 54

అప్ప సామి వయ్య నప్పుల దీర్చవె
అప్ప సింహాద్రి యభయమిచ్చి
కొండమీద నుండి కోర్కెల దీర్చగ
నమ్మియుంటిమయ్య నారసింహా! 55

పానకంబె యున్న పట్టునే చీమలు
మంగళగిరి యందు మహిమ యదియె
దీని కారణంబు దెల్పువారెవ్వరో
నమ్మియుంటిమయ్య నారసింహా! 56

నాస్తికులను మార్చ నలుదిశల నిలచి
యాస్తికులుగ మార్చు టద్భుతంబు
రూపు రేఖలెంచ రూపసి నీవెగా
నమ్మియుంటిమయ్య నారసింహా! 57

ఆలుమగలచేసి నాశీర్వదింపవే
నూరుయేండ్లు గడుప నిబ్బరముగ
కనుల పండువు గాగ గాంచినవారికి
నమ్మియుంటిమయ్యా నారసింహా! 58

కులపు దైవమేగ కొందరకును నీవు
ఆదిదేవుడవేగ యందరకును
సాధుమూర్తి గాగ సకలజీవులకును
నమ్మియుంటిమయ్యా నారసింహా! 59

రూపు రేఖలెన్నొ రూపుదూపగనిక
దుష్ట శిక్షణా జేయు దురితదూర
శిష్ట రక్షణ జేయు చిద్విలాసుడవేగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 60

పాపకర్మబోవ పరమాత్మ నీవెగా
దుష్టకర్మదొలగ దూరుడవివే
కర్మదొలగిపోవ కలికాలమందున
నమ్మియుంటిమయ్యా నారసింహా! 61

పాలకడలిలోన పరమపురుషరూప
పరవశించెదముగ ప్రస్తుతించి
యనుదినంబు నింక సరమరిక లేకయు
నమ్మియుంటిమయ్యా నారసింహా! 62

ఉరవకొండయందు యురముచు నిలుపవె
పెన్నగంగ యొడ్డు పేర్మి తోడ
సూర్యకాంతితోడ శోభించగానిక
నమ్మియుంటిమయ్య నారసింహా! 63

కొండ కోనలందు కోరియువెలయవె
నిష్ఠయందుయుండ నిత్యమింక
సత్యసాధనకింక సాటియు నీవెగా
నమ్మియుంటిమయ్య నారసింహా! 64

కాలుమోపినంత కర్మయు దొలగదే
మెట్లుకాకినంత మేఁగల్గు
నీదుకొండలింక నిత్యసత్యముగాగ
నమ్మియుంటిమయ్య నారసింహా! 65

కాలచక్రమునందు కాలపురుషుడవివె
సృష్టికర్త నీవె చూడగాను
సూక్ష్మదృష్టి లేక శోధించ తరమానే
నమ్మియుంటిమయ్య నారసింహా! 66

నారసింహా యనగ నారాయణా యన
"శ్రీహరి" యన మిగుల చిత్రములర
బ్రోవరావె వేగ బ్రోచగా యిలనింక
నమ్మియుంటిమయ్య నారసింహా! 67

చెంచులక్ష్మి యింక చేరగా నీచెంత
శాంతి జెంద యింక సఖ్యతుండ
భూమిదేవియు మిగుల పులకించగానిక
నమ్మియుంటిమయ్య నారసింహా! 68

రూపులేనివాడ! రూపము యేదయా!
యెన్నిరూపులున్న యేమియింక
యదృశరూపులోడ యాదరణ సేయగా
నమ్మియుంటిమయ్య నారసింహా! 69

శక్తిధరుడవీవె శక్తిమంతుడ వీవె
సర్వశక్తి నీవె సౌఖ్యమంత
మోక్ష సౌధమిచ్చి ముక్తియుకలుగగ
నమ్మియుంటిమయ్య నారసింహా! 70

ఒక్కరాత్రి నిదుర తోర్పుతో జేయగా
దర్శనంబు యిచ్చి దారి జూపు
స్వప్న దర్శనంబు సానుకూలత జెంద
నమ్మియుంటిమయ్య నారసింహా! 71

మూడు రాత్రులింక ముచ్చటదీరగ
నిదురసేయ నింక నెమ్మదిగను
కల్గుచుండు మేళ్ళు కలికాల మందున
నమ్మియుంటిమయ్య నారసింహా! 72

మనసు జలదరించు మదిలోన దలువగా
తనువు పులకరించు తనివి దీర
నీదు నామ మింక నిత్యము దలువగా
నమ్మియుంటిమయ్యా నారసింహా! 73

గుడిని చుట్టినంత గురుతును దెలియగా
కొండ చుట్టి తిరుగ కోటి మేళ్ళు
గర్భ గుడిని జుట్ట కన్నులు జెదరగా
నమ్మియుంటిమయ్యా నారసింహా! 74

నింగి లోన నీవె నీటి లోనను నీవె
యఖిల లోకవాస యందు నీవె
కొండ నుండి కరుణ కురిపించగా నిక
నమ్మియుంటిమయ్యా నారసింహా! 75

మేలు కొల్పు యదిగో మేలుకో నరసింహా!
సూర్య కాంతు లవిగో జూడు మింక
సురలు యంత పలుక సుప్రభాతము నీకు
నమ్మియుంటిమయ్యా నారసింహా! 76

పాలకడలి యందు పవ్వళింపవె నీవు
భక్త కోటి మిగుల ప్రస్తుతింప
యాది లక్ష్మి యింక యడుగు లొత్తుచునుండ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 77

యాదగిరిని నిలిచి యాదృచ్ఛికముగను
యాలపాల వినవే యాదరించి
ఉగ్గు పాలతోడ ఉగ్రరూపమైనను
నమ్మియుంటిమయ్య నారసింహా! 78

యాదగిరిని చేర నదృష్టమేనుగా
యాదగిరినిగుట్ట యమితమిట్ట
మిట్టపల్లమింక మెదలు నామదిలోన
నమ్మియుంటిమయ్య నారసింహా! 79

నవ్వుచుండుపగద నారాయణాయన
శ్రీహరియని పిలువ చింతదీరు
హరి హరియన వేగ హరియించు పాపము
నమ్మియుంటిమయ్య నారసింహా! 80

ఎట్లు జూడనీవె యెటుజూడనీవయె
అవనియంతనీవె ఆదిదేవ
సాక్షి నీవెగాగ సకలకార్యములకు
నమ్మియుంటిమయ్య నారసింహా! 81

అసుర సంధ్యయందు యాహిరణ్యకశిపు
చంపగోర నింక జంపలేదే!
రాతికంభ మందె నక్కియు మిక్కిలి
నమ్మియుంటిమయ్య నారసింహా! 82

లోకమాత లక్ష్మి తోడుగ యుండవే
కొండముచ్చుల కిక కొదువ యేమి?
జీవకోటులన్ని చేరగా నీదరి
నమ్మియుంటిమయ్య నారసింహా! 83

ఆదిదేవ నీవు "అంతరవేది"వి
అవతరించితివిగద యాశదీర్చ
సంగమంబు నందు సంధిని గూర్చగ
నమ్మియుంటిమయ్య నారసింహా! 84

తెప్పలును గిరగిర తిరగగ క్రిందను
కొండమీద నీవు కులుకుచుండి
యండయుండి మాకు నాతిథ్య మీయగా
నమ్మియుంటిమయ్య నారసింహా! 85

దయ్యములను బట్ట దారితోననే బోవు
క్షుద్రశక్తులింక చేరబడునే!
రాగల పనులన్ని కడతేర్చగా నిక
నమ్మియుంటిమయ్య నారసింహా! 86

భయము గొల్పుచుండు భౌతిక శిలయును
భక్తి చేత నింక భయము పోవు
భయము భక్తులుండ భక్తదాసులగాగ
నమ్మియుంటిమయ్య నారసింహా! 87

కార్తిమాసమందు కన్నుల పండుగే
చిత్రిమాసమందు చెప్పగలమె!
పండుగ దినమందు ఫలిత మెక్కువ గాక
నమ్మియుంటిమయ్యా నారసింహా! 88

మంచి చెడులుయున్న మాయయుగా దోళ్లో
చెడును లేక మంచి చెప్పగలమె!
మంచి మనసు నీదు మరిక నీవును గాక
నమ్మియుంటిమయ్యా నారసింహా! 89

నారసింహమనెడు నరుడొకండు మిగుల
'పత్రవాడ' యందు నాటి వారి
గూడి యుండె గుబులు మరియు లేక
నమ్మియుంటిమయ్యా నారసింహా! 90

'నారసింహ' మింక నడిచియు చేరడె
ఆలు బిడ్డ గూడి నాత్రముగను
వాగు వొడ్డు కింక వగరుచు మిగులంగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 91

వర్ష మింక పెరుగ వాగుయు పారగా
వాన నీరు గలసి వరద రాగ
చేయు నదియు లేక చేతులు నలుపగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 92

ఒక్కసారి చూచి వొచ్చెదనంచును
భర్తడింక సాగె బయలు జేరి
వాగు యొడ్డు జేరి వంగగ కావిడి
నమ్మియుంటిమయ్య నారసింహా! 93

కాలుజారినంత కనబడకను పోవ
మేను వణికె నింక మిక్కుటముగ
తనువు జలదరించి దడ దడ లాడగ
నమ్మియుంటిమయ్య నారసింహా! 94

పతియు వెదక గోరి సాటి వారిని యింక
సాయపడగ వేడ చాలినంత
ఏటి గట్టునింక యేమారకను యుండ
నమ్మియుంటిమయ్య నారసింహా! 95

ఏటి వాలు సాగ యేమియు దెలియక
వేకువయ్యె నింక వెర్రి రాత్రి!
పాట వినగ రాగ పదిమంది మెచ్చగా
నమ్మియుంటిమయ్య నారసింహా! 96

పాట వినగ రాగ పరవశించె పతియు
'భర్త' సాటె యనవచె పట్ట లేక
కాదు, కాదు యనగ కలవర మందగ
నమ్మియుంటిమయ్య నారసింహా! 97

తెల తెల్లవార్లు తెంపుగ సాగగా
ఒడ్డు నొక్క్రనోట యోర్మి తోడ
దిశ వెలుగనుయుండ తేజము తోడను
నమ్మియుంటిమయ్యా నారసింహా! 98

స్తోత్ర మిఁకను జదివి చోద్యము లేకను
లక్ష్మీ నారసింహా లక్షణముగ
చేర్చి యొడ్డుకింక చేరదీసియు నింక
నమ్మియుంటిమయ్యా నారసింహా! 99

శ్రీలు కురిస్తు జదువ "శ్రీలక్ష్మీ నరసింహ
కరవలంబనమును" గళము యెత్తి
తేలియాడి జేర తెప్పలై యొడ్డుకు
నమ్మియుంటిమయ్యా నారసింహా! 100

నారసింహ కరుణ నమ్మిన కలుగదే
నారసింహా నింక నమ్మియుండు
నారసింహా నమ్మి నమ్మకముగ నింక
నమ్మియుంటిమయ్యా నారసింహా! 101

అశ్రుజలము రాలు ఆశీర్వదించగా
అశ్రువులును రాలు టద్భుతంబు
కండ్ల నీరు రాలు కన్నులె తిరుగగా
నమ్మియుంటిమయ్యా నారసింహా! 102

నారసింహ మహిమ నవ్వుచు చెప్పినా
కండ్లు మెరయు నింక కాంతివోలె
శాంతి కలుగు చుండు సన్నిధి జేరగా
నమ్మియుంటిమయ్య నారసింహా! 103

బట్టగట్టెనింక భక్తుడు నరసింహ
నిండునూరు యేండ్లు నిక్కముగను
ఆలుబిడ్డలుగని ఆశలు దీరగా
నమ్మియుంటిమయ్య నారసింహా! 104

పతియె ముందు పోవ సద్గతులనింక
పతియు పిదప పొందె పరము పదము
నారసింహ కరుణ నమ్మకము గల్గ
నమ్మియుంటిమయ్య నారసింహా! 105

రాఘవేంద్రమఠము రమ్యముగను యుండ
తీర్థ ప్రజల గూడి 'తిరగుతుండ'
బంధుజనుల తోటి భక్తబృందములుండ
నమ్మియుంటిమయ్య నారసింహా! 106

అరుగు దెంచ ప్రజలు ఆరాధనకు నింక
సామిసంతసించె సంబరముగ
పండితులను జదువ పౌరాణికములను
నమ్మియుంటిమయ్య నారసింహా! 107

పండితుండు జదువ ప్రహ్లాద చరితము
యొడలు ఝల్లుమనగ యింతగాకను
ప్రస్తుతింప మిగుల ప్రహ్లాద భక్తియు
నమ్మియుంటిమయ్యా నారసింహా! 108

ఇంపుగనిక జదువ హిరణ్యకశిపుని
'సంహారణము' మిగుల సముచితముగ
సాగుచుండ కథయు సావధానముగను
నమ్మియుంటిమయ్యా నారసింహా! 109

భక్తుపైని వ్రాలి భయమును గొల్పగ
ఆడె నారసింహులు అద్భుతముగ
భయము వీడ దెల్పె భక్తులకు యింక
నమ్మియుంటిమయ్యా నారసింహా! 110

చేతులింక జాచి చిద్విలానముగను
'సింహరూపు'డయ్యె చిత్రము లేక
'నారసింహు'డనగ నరునిలో గూడను
నమ్మియుంటిమయ్యా నారసింహా! 111

మంత్రజలము జల్ల మరిక శాంతియు జెందె
శాంతి హారతీయ శాంతమనగ
శాంతి కర్తై ప్రజకు సామి శాంతియు జెందె
నమ్మియుంటిమయ్యా నారసింహా! 112

శరణు నారసింహా శరణు వేడగనిన్ను
శరణ మీయరావ స్వామి నీవు
శరణ మిచ్చినంత సర్వము నీదేగా
నమ్మియుంటిమయ్యా నారసింహా! 113

శతక మొకటి రాయ సంకల్పమును జేసి
రాఘవేంద్ర కరుణ రాసితి గద
నయనములను చిందఁ 'నరసింహా' చేకొను
నమ్మియుంటిమయ్యా నారసింహా! 114

తెలిసినంత రాయ దిద్దుమ నరసింహా
తప్పు ఒప్పులున్న తప్పు గాచ
వేడెద నరసింహా వేడ్కతో నింకనూ
నమ్మియుంటినయ్యా నారసింహా! 115

చిన్న మక్కనపురి చిన్న వాడను యేను
'శాస్త్రి' యన్న పేర వెలగుచుంటి
'శివ' సదా శివులకు చిన్ని వాడను గాగ
నమ్మియుంటిమయ్యా నారసింహా! 116

ఓం శ్రీ సూర్యసిద్ధి విఘ్నేశ్వరాయనమః

ఓం శ్రీ సూర్య వినాయకాయ నమః

ఓం శ్రీ సూర్య గణపతయే నమః

ఓం శ్రీ సూర్య మహాగణపతయే నమః

# శ్రీ వేంకటేశ్వర శతకము

## రచన:- శతక కవి చి॥ల॥నా॥శాస్త్రి

శ్రీ వెంకటేశ్వరుండడుగో శ్రీ శ్రీనివాసుండడుగో
శ్రీ వకుళకుమారుండడుగో వెన్నదొంగయడుగో
శ్రీ కల్కిరూపుండడుగో కల్యాణరాముండడుగో
శ్రీ శేషశైలవాస శ్రీ కల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 1

శ్రీ వైకుంఠవాసుడడుగో కాంచుకీ ఏడుకొండల మీద
గాచు కొని యుండె ఎద తెగక భక్తులకు దర్శనము నీయ
కోరి గొల్చిన వారికి కొంగు బంగారమ్ము కోనేటిరాయుడువాడు
శ్రీ శేషశైలవాస శ్రీ కల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 2

శ్రీ గోవిందుండతండె శ్రీ గోపాలకృష్ణుండతండె
నంద నందనుండతండె నవనీత చోరుండతండె
గోవర్ధనుండతండె గోపికాలోలు డతండె
శ్రీ శేషశైలవాస శ్రీ కల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 3

శ్రీ గోవింద నామంబు గోరంత దీపంబు లోకంబున కెల్ల
గోరంత దీపంబు విశ్వమంతటికిని వెలుంగు గాదె
కొండ కోనలలోన మ్రోగు గోవిందనామంబు యింటింట వెలుగుగాదె
శ్రీ శేషశైలవాస శ్రీ కల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 4

కొండ కొండకు నడుమ కొనలందు "ఏడు" కొండల నందు
కొండల నడుమ పగుపడుచుండ "గుండ్లు" కొండరాయుని
ప్రతిరూపము గావె
గుండ్లు చూడ జూడ ఒడలు పులకరించు నుండు భక్త బృందములకు
శ్రీ శేషశైలవాస శ్రీ కల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 5

ఏడుకొండల మీది ఎంకన్న గొల్వదీరిలేదె
ఈతిబాధల దీర్చి భక్తుల గాపాడు చుండుటలేదే
భక్తితోడ ముక్తి పొందుటకు సోపానంబు ఏడుకొండలుగావే
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 6

ఏడుకొండల మీది దివ్య గోపురంబు కన్నులకు గన్పట్టు చుండుటలేదే
ఏడుకొండల వాని బంగారుకలశంబు దివ్యకాంతులీనుచుండుట లేదే
ఏడుంకొడల వాని దర్శనంబు దివ్యానుభూతి నిచ్చు చుండుటలేదే
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 7

ఏడేడు లోకంబులకు దివ్యదర్శనంబు శ్రీవారి గోపురంబు
ముక్కోటి దేవతలకు స్వర్ణరూపంబు శ్రీవారి కలశంబు
మానవకోటి సుఖశాంతులకు నిలయంబు శ్రీవారి దర్శనంబు
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండల శ్రీవెంకటే 8

శ్రీవారి కలశంబు రంగారు బంగారు కాంతు లీనుచున్నది
శ్రీవారి బంగార వాకిళ్ళ పరిమళంబులు, పాపకర్మంబుల
పారద్రోలుచునుండు
శ్రీవారి దర్శనంబు సర్వకార్యములు నేరవేర్చుచుండుట లేదే
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 9

శ్రీవారి దర్శనంబు కానేకాదు దుర్లభంబు,
మదిలోనదలుడు - హృదిలోన నగుపడుచుండుటలేదే
భగవంతునకున్ భక్తునకున్ మధ్యదూరంబు భక్తిగాదె
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 10

భక్తులబ్రోవ బుట్టితివి ఇలను పుట్టనుండి
పట్టమహిషిగా జేకొంటివి మాయమ్మ పద్మావతిని
పట్టుగానుంటివి కలియుగముద్ధరింప సప్తఋషుల బూజలందుకొను
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 11

భక్తాభీష్టదనీవు, భక్తవరదుడవునీవే, బ్రహ్మాండనాయకుడవు
భక్తవత్సలవు నీవే, భక్తసంరక్షకుడవు నీవుకాదె!
భక్తికొలది ముక్తినొసంగెడి మోక్షప్రదాయకుండవు నీవుగాదే
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 12

శ్రీకరముగ నెలకొని యుంటివి కొండ కోనలందు
సిరులు పొంగి పొరలు చుండె కొండ కోనలనీదుమహిమ
బసిడి నంతను కొండల నడుమ జేర్చు బంగారు స్వామి నీవు
శ్రీ శేషశైలవాస శ్రీ కల్కి పురుష ఏడుకొండల శ్రీవెంకటేశా 13

శ్రీవరాహస్వామిని వేడుకొనవె వేడ్కమీర కొద్దిస్థలంబు
మున్ముందు వరహాస్వామి దర్శనంబు సేయక స్వామిదర్శనంబు
నిష్ఫలంబుగాదె
పవిత్రపుష్కరిణీస్నానాంతరదర్శనంబు సత్ఫలితంబు నీదే
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండల శ్రీవెంకటే 14

అవనిలోన వెలసినావు అద్భుతంబులు పునరుద్ధరింప
సుప్రభాతంబుమొదలు సురపూజవరకు దీవించదవుభక్తులదివ్యముగను
ఏకాంతసేవతో అంతమయ్యేడినీపూజ సురలందుకొనరె చూడ
ముచ్చటగను
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 15

ఆపద మ్రొక్కుల వాడవు నీవు యాపద్బాంధవుడవు నీవు
శిష్ట రక్షకుండవు నీవే, దుష్ట శిక్షకుండవు నీవు గాదె
రక్ష రక్షయనగ శ్రీరామ రక్ష నీవె నిశ్చయముగ
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 16

ఇలలోన వెలసిన యిక్ష్వాకు వంశజుండవు నీవు గాదె
మహిని అవతరించిన, మహామహితాత్ముండవు నీవు గాదె
కొండ కోనల నడుమ నెలకొని యున్న కోదండరాముడవు నీవుగాదె
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 17

ఈశుడవునీవె పరమేశ్వరుడవునీవె శ్రీవెంకటేశ్వరుడవునీవె
బ్రహ్మరూపుండవునీవె పరబ్రహ్మస్వరూపుడవునీవుగాదె
నిక్కముగను
విశ్వమంతయునీవుగాదె యోర్మిజూడ శివకేశవులునునీవె చిత్రపలక
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 18

ఉయ్యాల లూగ రావె అలమేలు మంగగూడ ఇల వైకుంఠ మందు
యెయ్యెడ నీవు యొప్పిడిగా నుందువు శ్రీ లక్ష్మి గూడి
ఇల వైకుంఠమందు మాత్రము లక్ష్మినిగూడి యుండనె కూర్మితోడ
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 19

ఊయలసేవ సేయగరాదు వేదవిదుల్ విరామ సమయాన
ఊయలలూగుచు యలమేలుగూడి దీవించవే దీనదయాళా
యుత్కంఠముతో జపింపరే గోవింద నామము కొండల బండలు
కరుగునట్లు
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 20

ఎచ్చట వాడవయ్యా నీవు మరెచ్చట నుండి వచ్చితీవు
ఎచ్చటెచ్చట నుండియో జనుల్ దర్శింపరేనిన్ భక్తి మీర
ఎప్పటెప్పటి ముడుల్ జెల్లింపరే సుదుల్ దిరుగునట్లు
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 21

ఏడుకొండలవాడా! వెంకటరమణా! యంచుఎలుగెత్తి బిల్వ
బదులీయకుందువే భక్తులకు ప్రియముకొలది భయమును బోగొట్టి
యభయ హస్తముజూప యాదుకొనగరావే నాత్రముగను
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 22

ఐక్యతజెందకుందురే ఎవ్వారలైన నీదుయపారకృపారసంబునన్
ధన్యతజెందుచుంద్రు జనుల్ ముడుపులన్ గానుకలన్ భక్తితో
చెల్లించుకొనగ
స్వస్థతజెందకుందురే, రోగగ్రస్థులున్, శ్రీ వారిపాదరేణువు స్వీకరింప
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 23

ఒనరుగ బూజలన్ జేయుచునుంద్రు జనుల్ ఒప్పొప్పులరయకన్
ఒప్పు తప్పులనరయక భాసింప జేయవే భక్తులనీవు
ఏమరుపాటునన్ గూడ ఏమరక భక్తులహృదిన్ నివసించెదవుగదయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 24

ఓర్మితో భక్తుల నిరీక్షించి పరీక్షించెదవు నిజముగాను
పరీక్ష నెగ్గిన వారికి ఫలితంబు నీయవే తెలియకుండ
నాస్తికులనుగూడ యాస్తికులుగ చేయుశక్తి నీవెగాదె
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 25

ఔరా ఔరౌరః ఏంతటి వాడవయ్యా నీవు ఋద్ధులన్
బుద్ధులన్ నేర్పవే నీదుభక్తులకు సూక్ష్మరూపంబునన్
చిత్ర విచిత్రములన్ గొల్పెదె నీదులీలలు చిద్విలాసములుగావొకో
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 26

కలియుగాన వెలసిన కల్కిరూపుండవు నీవు గదె నిజముగాను
వెంకటాచలమున విరాజిల్లుచుంటివి వెంకటేశ్వరుడవై, వైభవంబుగను
ముక్కోటి దేవతలు సేవించు చుండ్రు నాటికిన్ నేటికిన్ మరెప్పటికిన్
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 27

ఖండ ఖండాంతరములందు నీదు పీఠంబు వెలకొల్పబడుచుండుటలేదె
దేశ దేశంబులందున్ నీకీర్తి ప్రస్తుతింప బడుచుండుటలేదే
నిజదేశవాసులున్ వత్సరమునకొకతూరి నిక్కముగ సేవించుకొనరె నిన్ను
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 28

గగనకుసుమంబు కానేగాదు నీదు దర్శనంబు నిజముగాను
జ్ఞాననేత్రముతో జూడ హృదయమందె గానుపింపదె నీదురూపంబు
గల్గిన వారికిన్ లేని వారికిన్ నీదు భావ రూపంబులొక్కటిగాదె
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 29

ఘనముగ నిన్ నాశ్రయించి వచ్చెరు భక్తులు నిశ్చల భక్తితోడ
గోవింద నామంబుతో కొండల మెట్లెక్కి గోపురంబును గాంచురే
గొప్పగాను
కొండ బండల నడుమ నిండుగానున్న నీవు వారినాశీర్వదింపరే
సత్కర్మలన్ జేయ
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 30
చరణముల దాక, జేరరే ఏడుకొండల మెట్లనెక్కి
చరణములగాంచ చలనంబుజేక శరణు వేడదరే నిన్ సత్కృపనొందగా
చరణములబట్టి శరణు వేడినవారు ఆచరణమంటునిన్ తలపక
మిన్నకుందురటయ్యా
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 31
ఛత్రపతివినీవే ఏకఛత్రాధిపతియునివే సర్వజన రక్షకుడవునీవే
జగత్సృష్టికి మూలకారణంబు నీవు గాదె నిజముగాను
నిత్యనూతనుండవునివె నిత్యకల్యాణంబు జరుగుచుండుట లేదే
ఇలవైకుంఠమందు నీకు
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 32
జగన్మోహనుడవు నీవు జగద్రక్షకుండవు నీవు యీజగత్కారణంబు
నీవు గాదె నిజముగాను
సజ్జనుల పాలిట సద్గుణాడవు నీవు దుర్జనుల పాలిట దురితమూరుడవునీవే
సకల కర్మలకున్ కారణంబునీవుగాదె నిశ్చయముగ
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 33
ఝరముపోలె ప్రవహింపదె భక్తిభావంబు పామరులనుండి
పండితుల వరకు
ఝరముపోలె నుప్పొంగదె భక్తి తత్పరత తొలిమెట్టునుండి తుది
మెట్టువరకు
ఝరఝంకారముపోలె గోవిందనామంబు ఘోషింపబడదెవేదఘోషపోలె
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 34

టంకముల గణించగలేము నీదు భాగ్య సౌభాగ్యములన్ గుణించలేము
హుండీలకు హుండీలు నిండు నీదు సంపదనెవ్వరికబ్బు ఈఇలన్
హుండీనే నిన్ను గాదలచి పొంగిపొరలు భక్తితో హుండీలు
ఎంపెరటయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవేంకటేశా 35

తానా గాదోకో నీదుకొండ శిఖరమ్ము నీదు భక్తులకు ?
తారు లేక నితారుగా నీదుచెంతకు చేఁచుండుట లేదే
హఠాత్ సంఘటనలగాంచి ముచ్చటించుకొనరటయ్యా చూడముచ్చటగను
శ్రీశేషశైలవాస శ్రీ కల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవేంకటేశా 36

డోలికల నూగ రావయ్యా ఢమరుకల ఢమఢమ ధ్వనుల నడుమ
మృదంగ తరంగ రాగముల నుయ్యాల లూగవే కనువిందు సేయ
సన్నాయి బాణీలకు శిరమునూపి ఆశీర్వదించెదవు గదయ్యా భక్తులు
సంతృప్తినొంద
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవేంకటేశా 37

ఢమఢమ డోలకుల డోలకులు మృదుమధుర తరంగముల నాకర్ణింపదే
వీనులవిందుగాను
మధుర, మధుర; మంగళ వాయిద్యస్వరముల లహరిలో నడయాడవే
నిత్య నూతన వరదవై
రాగాను రావముల భాసిల్లు భక్తులు హృదయాంతరాళములలో
బవళింపవేనీవు
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవేంకటేశా 38

తేరిపారజూడ ఏవ్వరు గర్భగుడియందు గన్నులార
నిన్ను జూడ జేరు కొందురు కొండల నడుమనుండి జనులు మైళ్ళనుండి
నీదు నిజవాసంబు నీదు భక్తుల హృదయసీమయె గాదె నిజముగాను
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవేంకటేశా 39

ధిమిత, తద్ధిమిత తాళముల హరికథలు జెప్పరే నద్భుతంబుగను
మేళతాళంబులతో మంగళవాయిద్యంబుల ప్రయోగింపరేకన్నులవిందుగాను
గాయనీగాయకులు గానంబుసేయరే నీదుచరితంబు కమనీయంబుగాను
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 40

దిక్కులేని వారికి దేవుడే దిక్కటంచు మ్రొక్కుచుందురునిన్
ముడుపులన్ గట్టి
మ్రొక్కుబడుల్ నెఱవేర ముడుపులన్ జెల్లింతరే భక్తితోడ
తడ్డికాసుల వాడవై విలసిల్లుచుంటివి వైభవంబుగనేడు కలియుగాన
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 41

ధరిత్రిన్ వెలసితివయ్యానీవు ధర్మసంస్థాపనార్థంబు కలియుగాన
తిరుపతి విశ్వమంతయు తెలియబడితివి నీదుమహిమ
విశ్వమంతయు వేచియుండదె నీదువాకిళ్ళముందు వేదఘోషలనడుమ
నిన్నుజూడ
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 42

నరసింహుండవునీవె నరనారాయణుండవునీవే నందనందనుడవునీవుగాదె
హరియునీవె హరిహరుడవునీవె శ్రీహరియు నీవుగాదె
మూలరాముడవునీవె శ్రీరాముడవునీవె యదునందనుండవునీవె
శ్రీవెంకటాచలపతియునీవుగాదె
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 43

ప్రమాణంబులన్ జేయుచునుంద్రు భక్తులు నీదు చెంత చింతలుదీర
ప్రణామంబులన్ జేయుచునుంద్రు ముక్తి కోఱకు భక్తితోడ
ప్రదక్షిణంబుల్ సల్పుచుంద్రు బుధుల్ ప్రణమిల్లి ప్రణమిల్లి యందముల్ దొంగ
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 44

ఫలంబులు గాయుచునుండు ఏడుకొండలపై నుండు జ్ఞానవృక్షంబునుండి
ఫలితంబుల కెదురుచూచుచున్నాదు ఏడుకొండల క్రింద నుండి జనులు
ఫలితమాపింపక " జ్ఞాననంపన్నునిన్ " గొలువ ' ఫలంబు '
కాలకుండునే తెలియంగ
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 45

బ్రతుకు దెరువునీవ్వ సూచించెదవు బహుమార్గములు తెలియకుంద
కొండంతయండదా నీవుండెదవు కోర్కెలనెల్లవేర్పు భక్తులగుండెలలోన
భక్తులందరు వదలపతుందురే నిన్ను దినదినంబు భక్తితోడ
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 46

మరపురాదు రాదు నీదు మధుర దివ్యదర్శనంబు
మరల మరల రావలెనని కోర్కె గల్గుచుండు మదిలోన నందరకును
మరచిన వారల రప్పించు కొనకుందువటయ్య మర్మముగను
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 47

భయమే లేదు లేదు భక్తజనంబులకు యభయమండ
యండ దండలు నీవుండువటయ్యా భక్తుల నాదుకొనగ నిజముగాను
కొండకోనల నడుమ నీవుందువటయ్యాతోడు తలచినంత
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 48

యుగపురుషుడవునీవు కలియుగ రూపుడవునీవె కల్కిస్వరూపంబునీవు
గాదె
కలియుగాన వెలసితివి పాపుల పాపకర్మముల దొంగజేయ
శ్రీ వెంకటాచలమునపైనసంచు చుంటివి శ్రీ వెంకటనాధుడిపై విశ్వమలర
శ్రీ శేషశైలవాస శ్రీ కల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీ వెంకటేశా 49

రామావతారమ్ముదాల్చితివి రావణ కుంభ కర్ణుల నశింపజేయ
త్రేతాయుగాన
కృష్ణావతారమ్ము ధరించితివి కంసుని దునుమాడ ద్వాపరయుగమునన్
కల్కిరూపమునబుద్ధులు నేర్ప నుంటివి కలిరాక్షసులకు
కలియుగాన నేడు
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 51

లక్ష్మినిగూడి యుందువట యట పాలకడలిపైస్థిరముగాను
వదలియుంటివి పద్మావతిని యిట విధివశమున నేడు
కలియుగప్రభావంబు కొండ రాయునికిన్ గల్గదే గార్హజాంతబునన్
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 52

వెంకటేశ్వర దవునీవని దలచి యిలవైకుంఠమునకు దరలరె ప్రజలు
నీదువైకుంఠవాకిళ్ళలో గాచుకొని యుండరే కడుఓర్మితోడ
భక్తిప్రపత్తులతో వచ్చేడి భక్తుల దీక్షింప న్యాయ మటయ్యానీకు
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 53

శక్తి కొలది బూజించెదమయ్యా భయభక్తులతోడ నిన్ను
భక్తితోనిను తలచుకొందుమయ్యా తప్పకుండ వనుదినంబు
రక్తికట్టింపరే హరికథాగానామృతముతో ననుదినంబు నిన్ను
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 54

షరత్తులతో కొందరున్ షరతులులేక కొందరున్
మ్రొక్కుచునుంద్రు గార్యార్థులై మిక్కుటముగను
కార్యముల్ నెఱవేర కరముల్ మోడ్చి గోవిందలు బెట్టరటయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 55

సమర్పణ జేయుచునుంద్రు భక్తుల సంతసంబున గానుకలన్
బంగరు వాకిలి వెనుక సింగారముతో కులికేవు నీవు
సంతోషంబున నీ దరే ప్రజలు సంభ్రమంబున నిను గన్నులగాంచగ
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవేంకటేశా 55

హరియని పొగడు చునుంద్రు నిన్ను యాత్మవిశ్వాసముతోడ
హరిహరపదవని చెప్పుకొనుచు నుంద్రు జనులు బోధ్యంబు లేక
హరివో హరపదవో తెలుపుమయ్యా మాకు దేటతెల్లముగను
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవేంకటేశా 56

అరుగుదెంచరే ప్రజలు దూర తీరంబులనుండి నీయాదరణకొరకు
నడచివత్తురు జనుల్ ఏక భావంబు గల్గి భక్తి భావంబుతోడ నిన్ను జూడ
మనమున నిమ్మదలచి మదిన్నిన్నిల్పి మహిని నీమహిమల్ దెల్ప
రటయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవేంకటేశా 57

తనకొనుచుండెడివాడవట దావాజీగూడి యుద్ధృతంబుగనాడు
నామకొన కుందురే నేడుగూడ భక్తులనాదమరచి
నీయాటలోన గెల్వ భక్తికన్న శక్తి లేదని దెల్పవటయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవేంకటేశా 58

ఇచ్చకము లాడుచునుండెదవు గద ఐచ్చికముగ నీవుభక్తులతోడ
కలలోన కనులారగానుపించెడి వాడవు ఇలలోన నీవుగాదె నిజముగాను
అలల అలలు గాగనుబ రెపరెపలాడ మాయమగుచునుండెడి
మాయదారినీవు గాదె
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవేంకటేశా 59

“ఈవల” నుంటినేను యీ ఇల ఈతిబాధల నోర్చుకొనంగలేక
“ఆవల” జేరు మార్గమదేదియో వివరించుమయ్యా విశదంబుగాను
ఈ“వల” నుండి కరుణించి రక్షించెడిభారము నీదేనయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 60

ఉనికి తెలుసు కొనక యుంటి నీదు నిలకడనే నెఱుగకుంటి
ఉన్నచోటు దెలియకుంటి ఊరూరా వెదకుచుంటి తెలియలేక
ఏటనుందువో ఏటుబోదువో తెలుసుకొన జ్ఞానంబు గల్గించుమయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 61

ఊగుచుంటివినీవు ఏడుకొండలమీద ఏకాంతవేళ బంగారు ఊయలందు
ఊగుచుంటిమి మేము తీరని యీతిబాధలతో యీయుర్వియందు
ఊపులనాపు నీచూపుల మాయందు ప్రసరించుమయ్యా కరుణతోడ
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 62

ఋషులు నిన్ను బూజించుచున్నారు విశ్చలమనసుతోడ
సప్తఋషులు నిన్ను సేవించుచున్నారు సర్వవేళలందు
సర్వతీర్థంబులనుండి ‘వారిం’ గొని ‘వారు’ నభిషేకింపరటయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 63

ఋతుధ్వజులు పూజింపరే నిన్ను వేదఘోషతోడ షడృతువులందు
ఋత్వికులు నిన్ను సేవింపరే యగ్ని సాక్షిగా హవిస్సులందు
ఋషులు ధ్యాన చింతయందుండరే నీదుచెంతచేరు వరకు
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 64

ఎటనెటనో వెదుకుచుంటిని నిన్ను నేను వెడతెగకుండగ
ఏచటను గూడ నినుగానక వేసారియుంటినయ్యా నేను
ఎట్టకేలకు కనుగొంటినయ్యా నీదు యునికి భక్తితోడ
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 65

ఏడాట లాడించుట లేదె నీవుభక్తులను ఏడుకొండలమీద
ఏడుకొండల మీద మ్రొక్కుబడుల్ దీర్చరేమొక్కుటుపుతో ఏరువాకకు
ముందు గానే
ఏడేడులోకములకు ఏకైక నాధుండవు నీవు గాదె నిశ్చయముగ
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 66

ఐదుబది జేసి నీదు ముంగిట సాష్టాంగపడుచు మండ్రు నిర్మలముగను
ఐలబిలుడి ఋణము దీర్చ బట్టుకొనవె యైశ్వర్యమును
ఐనన్ వచ్చు సంపదల్ జాలునటయ్యా ఐలబిలుడి ఋణముదీర్చ
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 67

ఒకరి కొకరిని తోడాన గూర్చిచెంతకు జేర్చుకొనుచుందువు చల్లగాను
ఒకరి కొకరు చేదోడుగా నుండి జీవిత నౌకను సాగింపదీవించవే
చల్లగాను
ఒడిదుడుకులులేని బ్రతుకు బాటకు బాసట నీవు గాదె నిజము గాను
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 68

ఓ నీగట్టులందు ఓహాతి సాహారములుగా నడుచుచుండ్రు బహు
నమ్మకముతోడ
నమ్మిగొలిచెడి వారల బరీక్షించెదవు గదయ్యా ప్రకృతి విస్మయమంద
చేదోడు వాదోడుగా నుండి సేవ దీర్చెదవు గదయ్యా చేరదీసి
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 69

బొదల దాల్చిరటయ్య యెంతటి వారలైన నీదు యాజ్ఞల నౌరయనంగ
బొనటంచు యాజ్ఞల దాటింపారే శత్రులచ్చెరువు జెంద
యద్భుతంబులు సృష్టించు నీవు బొనని సెలవీయవయ్య మాకు
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 70

కదలితుండ గనులజేర్చెదవు కొండ మీద నీవు ఖండితముగను
కదలు చుంటివో లేదో తెలియుటకు ఈకన్నులు జాలకున్నవిమాకు
కదలినన్ కదలకున్నన్ కనికరించెడి కమలాక్షుడవు నీవెగదయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 71

ఖ్యాతమైతివి దేశ దేశాంతరంబులందు ఖండితంబుగను
విజానాలనిండు చుండుటలేదే నీదుహుండీల యందు యద్భుతముగను
ఖాయపరచు కొనరటయ్య నిన్ స్మరింప ధరణి వెలసిన దేవ దేవుడవని
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 72

గరుత్మండు గాచుకొని యుండ డె నీకొరకు కలియుగాంతంబు వరకు
యయ్యాదిశేషుడు బదితలలు పైకెతి ఎదురు జూడడె నీదు రాకకొరకు
పాలకడలిపై శేషతల్పమున వేచియుండదే యాదిలక్ష్మి
నీపాదములొత్తగ
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 73

చందనంబు బూయుచుంద్రునీకు చల్లదనంబు కొరకు
చందనంబునుబూయరే నీదురూపంబులకు గూడ నిక్కముగ
చక్కగాను
చందనాది పరిమళంబుల బరిమళించుచు నుండు నీదుచెంత
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 74

ఘనముగ నిను సేవించు చుంద్రు ఘనుల ఇహంగొప్పగాను
నిరుపేదలు నీదు నామస్మరణ సేయుచుంద్రు నిర్మల మనసు తోడ
సేవల గైకొన్న నీవు చిద్విలాసములు జూపించుట లేదే
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 75

ఛత్రముబట్టి నూరేగుచుందువు యుత్సవ బ్రహోత్సవాములందు
శంఖ చక్రములతో నాశీర్వదింపవే నాల్గు దిక్కులందు జనుల
దిక్కులు పిక్కటిల్ల గోవింద నామంబు మ్రోగదే కొండలు
ప్రతిధ్వనింప
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 76

జనయిత నీవే జనయిత్రియు నీవే సర్వ జన రక్షకుండవు నీవె
జగముల నేలెడి జగన్నాటక సూత్రధారియు నీవే విక్రమగను
శంఖ చక్రధారియైన జగన్నాధుడవు నీవనినమ్మి యుంటి నేను
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 77

ఝరముల తీర్థంబు జల జల మని జారు చు నుండు పవిత్ర
పుష్కరణి యందు
గోవింద గోవింద యనుచు మునుగుచుంద్రు గుడుగుడుమంచు పావ
పరి హారంబు నకున్
పవిత్ర పుష్కరణీ జలంబు భక్తుల పాలిటి దివ్యౌషధంబు గాదె.
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 78

టెంకాయలు బగులుచు ను డు నీదు ముంగిట తెల్లవార్లు
భక్తుల శేఉదనంబు తెల్లమగుచునుండు నీదు ముంగిట నిజముగాను
సత్యమౌ నీదు సన్నిధి భక్తుల పాలిట పెన్నిధి గాదె
శ్రీశేషశైలవాస శ్రీ కల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 79

తాపులు దప్పియుంటి నేనిచట తీవిగ నుంటివి నీవు కొండ మీద
కొండదేవుడైన కోదండరాముడవు నీవ నేగొల్చుచుంటి శక్తిమీర
తావుల్ దప్ప నీయక గడువిప్పించెదవు గదయ్య గమ్మత్తులు జేయ
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 80

డాపల భాగమందు ధరించితివి గదయ్య శంఖమును
సింహనాదము సేయ
దక్షిణ భాగనుందుంచెదవు చక్రమున్ శిష్టరక్షణ జేయ
శంఖు చక్రములన్ గల్గిననీవు నామాల సామివైతివి గదయ్య
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 81

ఢంకా బజాయించి జెప్పుకొనరె నిత్య సత్యములైన నీదు మహిమలన్
ఢక్కా ముక్కలు తినుచు నీదు దర్శనంబు జేసుకొనరె నిర్మల
మనసుతోడ
ఢమ ఢమ ధ్వనులు మ్రోగుచుండ ప్రతిధ్వనింప దే నీదునామాలకొండ
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 82

తొలిదొల్త నినుజూడ దెలిసి కొంటినయ్య నీవు నన్నాదుకొడ వని
మలి సారి నిను గాంచి మురిసి పోతినయ్యా నీదు మహిమ జూచి
నెన్ని మార్లు నిను దర్శించిన గాని నెమ్మదింపగదేల నాదుమనము
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 83

దినకరుని కిరణముల్ సోక ధగధగ మెరయు చుందు రథసప్తమినాడు
నీదు యాభరణంబులు ఈశాన్య దిశ యందు గడు విందుగాను
చంద్రప్రభపైనున్న యాభరణములు జిగేల్ మనిపించవె
వెన్నెలలు గురియు నాడు
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 84

ధన రాసులతో నీదు కోశాగారములు నిండుచుండె ధరిత్రినేడు
వేదఘోషలు విపించుచుండె విశ్వమంతయు నేడు వింతగాను
వేదశాస్త్రములున్ విలసిల్లుచుండె విశ్వవిద్యాలయంబులందు నీదుకరుణ
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 85

నేతవు నీవే యధినేతవు నీవే విశ్వనేతవు నీవే నివ్వెరపడ జనులు
నాలు పోగులు మేమైన నేతగాడవు నీవు గాదె నిజము గాను
నడుము నడుమ ముందు పంగుల ముడులవిప్పి నేలుమయ్య మమ్ము
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 86

ప్రభాత నమస్కృతుల్ జేకొనుమయ్యా సుప్రభాతంబు నీకు
ప్రవాహంబుల్ సంద్రుడనిజేయు వగిది నిజభక్తుల్ నిను జేరకుందురే
ప్రతియొక్కరిన్ జన్మరాహిత్యంబు నకు పావన మానవ జన్మ
కారణంబుగాదె
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 87

ఫలించకుండునటయ్యా ప్రదక్షిణములన్ భక్తితో సలుప కార్యములున్
ఫలితంబు గావించ కుందురే భక్తి ప్రపత్తులన్ నినుప్రస్తుతింప
ఫలిత మాశింపక నిను సేవింప బహువిధముల నాశీర్వదింపవటయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 88

బుద్బుద ప్రాయమైన మానవ జన్మయందు యాశలతో పరితపించరే
జనులు
ఆశానిరాశల నడుమ సల్లల్లాడుచునుందురే నధిగమించ లేక
క్షణకాలము మనసారనిన్దల్ప తక్షణమే కార్యముల్ నెరవేరవటయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 89.

భక్తాభీష్టుడవీవె భక్తవత్సలుడవీవె భగవత్స్వరూపుడవు నీవు గాదె
భక్తుల గోర్కెల నెరవేర్చ బహు విధంబుల ప్రస్తుతింప
బడుచుంటివి గాదె
భక్తుల ముక్తికి సోపానంబు నీదుమొదటి సోపానంబుగాదె నిజముగాను
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 90

మనమున నిన్దలచి కూడిన్ నిన్పిల్చి మనసార నిన్దలువ
మనస్కరించి నమస్కరించి హృదయాంతరాళంబు నుండినిన్నిల్వ
పరుగు పరుగున రావటయ్యానీవు నీదు భక్తుల యాదుకొనగ
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 91

యజుర్వేదాది శాఖలున్ చెప్పబడుచుండు నీదుచెంత నిశ్చితముగాను
యజ్ఞయాగాది క్రతువులు నిర్వహింప బడుచుండు నిర్మలమునన్
నిత్యాగ్నిహోమముల్ జరుప యాయురారోగ్యముల్ ప్రసాదింపవటయ్యా
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 92

రంగవల్లులు కీర్తింప బడుచుండు నీదు ముంగిళ్ళ యందు నిశ్చల
భక్తితోడ
రంగు రంగుల విద్యుత్కాంతులు విరాజిల్లుచునుండు నీదు
గోపురములందు కడు నిండుగాను
రంగ రంగ వైభవంబుగ నిత్యకల్యాణము పచ్చతోరణమై
విలసిల్లదే నీదు కొండ
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 93

లలిత లలిత మధుర శ్రీకరంబు శ్రీవారి పాదరేణువు గాదె
మధుర మధుర దివ్యానుభూతి గల్గించునది శ్రీవారి పంచాభిషేకంబుగాదె
యిలలోన సర్వపాపముల నివారణకుకారణంబు శ్రీవారితీర్థజలంబుగాదె
శ్రీ శేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 94

వజ్రకిరీటంబు ధరించితివి గదయ్యా విశ్వ కల్యాణంబు కొరకునేడు
వటపత్రశాయి పైన యీపు కారణాంతరంబున వకుళకుమరుదవు గాదె
కలియుగాన
భక్తబావాజీతో చదరంగమాడవే భక్తుల శక్తియుక్తులన్ దెలుప
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 95

శరణు శరణు శ్రీవెంకటేశా శరణు శరణు
శరణమయ్యా నీదు పవిత్ర పాదారవిందములకు శరణు శరణు
శరణు జొచ్చిన మమ్ము సతతము గాపాడ రావటయ్యా నీవు
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 96

షరాబైన గానీ గరీబైన గానీ సాహసింపరే నీదు దర్శనంబు సేయ
షట్కర్మలన్ జేయు పండితప్రకాండులున్ వంతసంబున నీదు సేవల్
జేయ
షికాయనకొచ్చు పకీరులల్ నిను దర్శింప నిర్భ్రాంత పడరటయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 97

సంకటముల దొలగించు స్వామివి నీవని సేవింపరే నిను భక్తిన్
సంతతము నిన్ యి య్యాలన్ సేవింప భాగ్యమబ్బునే ఏల్లవారికిన్
సందడీ యుండు నీదుమంగిళ్ళ దినరాత్రముల్ భక్త బృందములతో
నిండియుండ వటయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 98

హాతీరాం బావాజీతో యాడవే పాచికలు యంతులేక
ఆశా నిరాశల నడుమ భక్తుల యాదరింపవే నాత్రముగను
యబ్బురంబుగ స్వీమహిమల జెప్ప కొనరటయ్యా ధరిత్రిని నిర్భరముగ
శ్రీశేషశైలవాస శ్రీ కల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 99

క్షీరాబ్ధి నుండి కదలి రావె కలియుగాన భక్తసంరక్షణ కొఱకు
క్షీరసాగరము వదలి రావె యశోద యాకాంక్ష మేరకు
పాలసంద్రము నుండి పరుగున తరలి రావె శ్రీవెంకటాచలమునకు
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 100

క్షణ క్షణమున్ నిన్ మదిన్ దల్చరే పాపప్రక్షాళనంబు సేయ
క్షాళనంబు గావించు కొనరె పాపంబుల క్షేమంబు కొరకు
క్షేత్రజ్ఞుండైన నీవు నీదుక్షేత్రంబు జేర క్షేమకరుడవై
కాపాడరావటయ్యా
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 101

తివ్వు తివ్వున వ్రాలిరటయ్యా జనుల్ తిప్పపడగ నీదువాకిళ్ళ ముందు
తెప్పపాటు దర్శన మాత్రాన తిప్పపడరె భక్తులు నీదు మహిమ
అంపిల్లు మండరే నీదు ప్రతిభ తాతి గుండెల కరగ జేయ కలియుగాన
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 102

తివ్వు తివ్వున జేరుచుండవె తెమ్మలు నీదు పాదముల నంకరింప
రెప్పపాటున నీదు దివ్యమోహన రూపమున్ గానకుందురే గన్నులార
అంతిల్లు మండవే నీదువాకిళ్ళ ముంగిళ్ళ చూడ ముచ్చట గమ
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 103

శ్రీకరుండవై విలసిల్లుచుంటివి శ్రీవేంకటాచలమున సిరులు పొంగగ
శ్రీవేంకటేశ్వరుడవై విరాజిల్లు చుంటివి శ్రీవేంకటాచలమున
కలియుగాన
శ్రీ శ్రీనివాసుడవై వెలుగొందుచుంటివి గాదె సదానిత్యనూతన వరుడవై
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 104

శ్రీకరంబై వెలుగొందు చుండె శ్రీవేంకటాచలము నేడు నీదుమహిమ
శ్రీవారి కరుణా కిరణములు ప్రసరింపవే భక్తుల హృదయసీమయందు
శ్రీహరి కరుణా కటాక్షణంబులు ప్రసరింపవె వైకుంఠము నుండి
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 105

శ్రీఖండమున్ బూయరే స్వామికి విశ్రాంతి సమయమందు శాంతినొంద
శ్రీచూర్ణమున్ దిద్దరే స్వామికి "శ్రీశ్రీనివాసా"యంచు నగుమోముతోడ
శ్రీమంతుడై విరాజిల్లదే స్వామి భక్తుల సేవలందుకొనుచు
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 106

శ్రీశేషశైలము పైవసించు శ్రీశేషాచలపతివి నీవు గాదె
శ్రీగరుడాచలముపై నివసించు గరుడాధిపతియు నీవుగాదె
శ్రీవెంకటాద్రి వాసుడవైన శ్రీవేంకటేశ్వరుడవు నీవుగాదె
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 107

శ్రీనారాయణాద్రిని నిలయంబుగాజేసుకొన్న నర నారాయణుండవు
నీవు గాదె
శ్రీవృషభాద్రి వృషాద్రులయందు వాసమున్న వాసుదేవుడవు నీవుగాదె
శ్రీవేంకటాచలమున విలసిల్లుచుండు శ్రీవేంకటాచలపతివి నీవు గాదె
శ్రీశేషశైలవాస శ్రీకల్కిపురుష ఏడుకొండలవాడ శ్రీవెంకటేశా 108

చిలనా శాస్త్రి యను చిన్న వాడనుయేను
పండిత జ్ఞానంబు లేని పామరుడను
విన్నవించు కొంటినయ్యా నాదు యనుభవంబు భక్తితోడ
చేకొనుమయ్యా కృతినివింక చేరదీసి శ్రీవేంకటేశా "

ఓం శ్రీ సూర్యసిద్ధి విఘ్నేశ్వరాయనమః
ఓం శ్రీ సూర్య వినాయకాయ నమః
ఓం శ్రీ సూర్య గణపతయే నమః
ఓం శ్రీ సూర్య మహాగణపతయే నమః

# అలమేలు మంగ శతకము

## రచనః— శతక కవి చి॥అ॥నా॥శాస్త్రి

శ్రీపతి సతి యైన సిరి భూమి దేవికి
చేతులెత్తి గొలువ సిరియు గలుగు
సిరులు గలుగు కతన సిరి లచ్చియును, గాదే!
తలపగ నలవేల దివిని దీరు! 1

అటులనేల జూడ యశము గల్గదె
నిటను వేంకటపతి నికను గనగ
కర్మ దొలగి పోవు కాల గమనమున
తలపగ నల వేల దనివి దీరు 2

ఆకన్దరణులకు నాశయు కల్గగ
సంతు కొరకు మిగుల సంతసమున
యజ్ఞమికను జేయు యిష్టము గాదొకో
తలపగ నలవేల దనివి దీరు! 3

యజ్ఞ భూమియందు యాజ్ఞికు లరుదెంచ
వేద ఘోష యింక వినబడ నిక
ధరణి పతియు యజ్ఞ ధరణిని దున్నుచుండ
తలపగ నలవేల దనివి దీరు! 4

కొంత దవ్వు దున్న క్రొంద్రయు నిలువదే!
ఏమి వింత యనుచు యెంచి జూడ
తవ్వి చూడ నటను తగులగ నొకపెట్టె!
తలపగ నలవేల దనివి దీరు! 5

పెట్టె తెరచి జూడ పెద్దలందరు నిక
పాప నింక గనరే పండు వోలె!
ధరణి యంతయు మురియ ధరణి పతిని గూడి
తలపగ నలవేల దనివి దీరు! 6

'పద్మవతి' యనియును పాపకు బేరిడ
బూల వాన కురిసె పుడమి యందు
పుడమి ప్రజలు పులకింప మిగులుగ
తలపగ నలవేల దనివి దీరు! 7

ధరణి మీద నుంది ధన్యత జెందదే
తనదు జన్మ గూడ ధన్య మయ్యె
ననుచు తలచి తరచి నాత్మ సంతృప్తిలో
తలపగ నలవేల దనివి దీరు! 8

జనకునకును 'సీత' జాడ తెలిసినట్లు
ధరణిపతికి 'పద్మ' ధరణి యందు
పట్టె దొరకెనంచు నానంద మొందగ
తలపగ నలవేల దనివి దీరు! 9

లక్ష్మి వృద్ధి వొచ్చె లక్షణముగ ననుచు
మునులు పండితులును ముచ్చటింప
'ధరణి' ధరణిపతులి ధన్యులు గారొకో
తలపగ నలవేల దనివి దీరు! 10

పాప దొరుక మంచి ఫలితమోయనునట్లు
ధరణి జన్మ నిచ్చె తనయునకును
మురిసి పోదే నింక ముద్దులాడుచు నిక
తలపగ నలవేల దనివి దీరు! 11

పద్మ, వసుధనులును పారిణతనుబొంద
పెరుగ పెరుగ పద్మ పెద్దదయ్యె రగ
వనములో నుండ వెంకన్న అతిథియయ్యె
తలపగ నలవేల దనివి దీరు! 12

వేంకటేశు డటకు వేగిరముగ రాగ
హస్తిని దరుముచును నాశ్రమము గను
గజము జేరె యటకు గతియును దప్పియు
తలపగ నలవేల దనివి దీరు! 13

చెలుని జూసినంత చెంగున మరలడె
పద్మ పైన ప్రేమ పెంచు కొనియు
వేంకటపతి తిరిగి వెడలె వేదన తోడ
తలపగ నలవేల దనివి దీరు! 14

వేట మిషను వెడలె వేంకటనాథుడు
కొండ దిగడె నిజను కోర్కె దీర
మాయ మనదె దంతి మార్గము దెలుపగ
తలపగ నలవే దనివి దీరు! 15

వకుళరూపు యడుగ వగపు కతనమును
వేంకటేశు దెల్పె విరహము నను
పెండ్లి సేయ గోరె పద్మవతి నికను
తలపగ నలవేల దనివి దీరు! 16

పరితపించనేల పద్మావతిని గూర్చి
శ్రీనివాస దెల్పు చింత దీర్చు
యాదుచు వకుళయడుగ మాటలనె దెల్పగ
తలపగ నలవే దనివి దీరు! 17

త్రేతయుగము నుండి తప సిహాసి యొకడు
తపసి వాక్కు వావ దొరలె శిశువు
వేద ఘోష పల్ల వేదవతియు గాదె
తలపగ నలవేల దనివి దీరు! 18

తపసి యాగ తోడ తపమున కేగదె
వేదవతియు మిగుల వేడ్కతోడ
శ్రీహరినె పెండ్లి సేసు కొన దలచి
తలపగ నలవేల దనివి దీరు! 19

తపము చేత వేద తరియింప మిగులుగ
'రావణుండు' జూసి 'రాణి' వగుమ
యనుచు ముదము తోడ అరుసడె రొప్పొంచు
తలపగ నలవేల దనివి దీరు! 20

వేదవతియు గూడ వేద వాక్యము జెప్ప
వెడగ చెవిని బెట్టె పెంకి ఘటము
ఎవరి కర్మల కెవరికు కాకర్త్రలు
తలపగ నల వేల ద్వివిని దీగు! 21

వేద బిల్వ యగ్ని వేగ రాగ యటకు
రాక రావణుండు తనువు బాసె
శాప మిచ్చినంత చింతలో మరలగ
తలపగ నలవేల దనివి దీరు 22

రాముడవతరించె రావణుని దునుమ
దశరథ తనయుడుగ ధరణి వెలసె
వాసముండె గాదె వనముల యందున
తలపగ నలవేల దనివి దీరు! 23

సీత లక్ష్మణులతో సంతస ముండడె
కాననముల లోన కటినముగను
శూర్పణఖయు జూడ సుకరము వలె నుండ
తలపగ నలవేల దనివి దీరు! 24

రావణుండు దెలిసె రాముని సతి సీత
యనియు చెరనుబట్ట యభిలషించి
బిక్షు వేషమునను బిక్కుడై వేగమె
తలపగ నలవేల దనివి దీరు! 25

అగ్ని దేవు దెల్పె యా వేదవతి కిని
రావణునికి బంప అంకి వేయ
సీత బదులు గడుప చింతయు దీరగ
తలవగ నలవేల దనివి దీరు! 26

అగ్ని దేవు డంత యాతని బిల్వగ
రావణుండు 'మరల'! రావణేశ!
సీత యిదిగో నిచట! సిద్ధముగ నికను
తలపగ నలవేల దనివి దీరు' 27

"నిజము సీత" యీతెం నిక్కముగా నిక
సురలు దాచి యుంచె సుదతి నిచట
లోకమందు మాయ లోతుగ దెలియర
తలపగ నలవేల దనివి దీరు! 28

రాముఁ డవత రించె రఘు వంశ మందున
రావణు నిక జంప రణము నందు
రామ రాజ్యమేల శక్తిగ నింకను
తలపగ నలవేల దనివి దీరు! 29

త్యాగ బుద్ధి చేత తరియింపవేనిక
పరమ పావనుండు పరరిశింత
వేదనేల నమ్మ వేదవతియు నీకు
తలపగ నలవేల దనివి దీరు! 30

కోపమొచ్చు ననియు కోరి తెచ్చితినయ్య
మానపోవె యీావు మొట్ట మొదలె
"నిజము సీత" యిదిగొ నమ్మ మనగ యగ్ని
తలపగ నలవేల దనివి దీరు! 31

అగ్ని దేవుడియ యందు గొనడె వేద
వతిని 'నిజము సీత' వచ్చినంత
'స్వాహా' దేవి కిచ్చె జాగ్రత్త పడపగ
తలపగ నలవేల దనివి దీరు! 32

వనము నందు రాము వాసము చేయడె
లక్ష్మణుని గలసియు లంపటముగ
వానరములు తోడ వనగూడి యుండగ
తలపగ నలవేల దనివి దీరు! 33

తోక మూక తోడ తోలుతను సాగించె
రణము సాగుచుండె రణము 'శగల'
రాము తుదకు దునిమె రావణాధముల
తలపగ నలవేల దనివి దీరు! 34

రాము విభీషణునకు రాజ్యము నిచ్చియు
పట్టమంచు గట్టె పట్టుదలతో
వేదవతిని తేగ వేగమె 'విభీషణు'
తలపగ నలవేల దనివి దీరు! 35

చింత జెందె లఖను చితిని పేర్చగ నిక
రాము నాజ్ఞ సైన రణము పిదప
మాయ సీత వచ్చె మర్మము లేకను
తలపగ నలవే. దనివి దీరు! 36

వేదవతియు దునింకె వేగమె చితియందు
'రాము' యాన చేత రమణి యింక
దుగ్ని జేర్చె పైకి యా సీత నిర్వ్యర
తలపగ నలవేల దనివి దీరు! 37

పైకి వచ్చినంత పలికె 'నిజము సీత'
'త్యాగశీలి వేద తప్పక గొనుము!
సమ్మతింతు రామ! సంబరమున నేను
తలపగ నలవే దనివి దీరు! 38

వినగ రాము సీత విన్నపము మిగుల
నిర్ణయంబు దెలిపె నిర్మలముగ
యేక పత్ని వ్రతుడు యేను యీ యుగమున
తలపగ నలవేల దనివి దీరు! 39

'వెంకటేశు' నిగను వెలసి యుండెద యేను
"వేద" పద్మవతిగ పెల్లి విరియు
తల్లి "వకుళ" జేయు తప్పక పెండ్లియు
తలపగ నలవేల దనివి దీరు! 40

పూర్వ కథను దెలుప పొందుగ వకుళకు
సంత సించె వకుళ సంద్ర మంత
మాయ దారి!! నీకు మనువు జేయుట యెంత
తలపగ నలవేల దనివి దీరు! 41

వేంకటేశు డివిగ వెలశాచె బుట్టను
మాతగాను యుండ మరల గోరి
కోరికలను దీర్చి కొరత లేకను జేసె!
తలపగ నలవేల దనివి దీరు! 42

పద్మవతిని మిగుల పలుకరించె విధిని
చెలులు గొట్టె రాళ్ళ చేత! దరుమ
యెట్లు మరుతు నమ్మ యేనింక పద్మవతిని!
తలపగ నలవేల దనివి దీరు! 43

నరయ బెరుగు చుండె నారాయణ వనము
నందు, పూర్వ కృతము నన్ను గలసె
'ధరణి' యాకసు లకు తనయగాని తనయ
తలపగ నలవే దనివి దీరు! 44

'వకుళ' నవ్వ మోము పెట్టి చివంపదే
నిటుల వేంకటేశుని గని యెదుట
కపట వేషధారి కలియుగ రూపుడ
తలపగ నలవే దనివి దీరు! 45

పాలకడలి వీడి పాము పుట్టను జేరి
వేంకటాచలమును వెలయ జేరె!
వేంకటేశ! యంచు వేడెద దరిజూపు
తలపగ నలవేల దనివి దీరు! 46

దారి దెలుపు దేవ! తప్పక యింకనూ,
పోయి వచ్చినంత పొందు గుదురు
నీకు బెండ్లిసేయ నిశ్చయించితి నయ్యా
తలపగ నలవేల దనివి దీరు! 47

'కపిల' మునిని మొదట గనినంత మాత్రాన
దారి దెలియు నమ్మ! తప్పకుండ
నడక దూరమమ్మ! "నారాయణ వనము"
తలపగ నలవేల దనివి దీరు! 48

వకుళ బయలు దేరె వనమాలి నురుపున
కపిలేశ్వరునిఁ గనిన యంత
తోడు దొరికె నంచు తృప్తిని జెందగ
తలపగ నలవేల దనివి దీరు 49

పాచికలను నొక్కపట్టు దండంబును
నొక్క చేతబట్టి నోరు యూర
పిలచె 'సోది' యంచు బెద్దగ పురమున
తలపగ నలవేల దనివి దీరు। 50

మూర్ఛ జెందె వకుళ! ముందుగ మిగులుగ
శ్రీనివాస నిలువ చిత్రముగను
హృదయ సీమ యందు హృద్యమంబుగ వేగ
తలపగ నలవేల దనివి దీరు! 51

ధరణి చింత జెందె దారి తెన్నుయు లేక
వైద్యు లంత జూసి వెనుక తిరుగ
గాలి ధూళి యంచు గొందరు జెప్పగ
తలపగ నలవేల దనివి దీరు! 52

'సోది' యన్న మాట సోకగ చెవులకు
పిలచి నంత యామె బిర బిరమని
చేర, మణుల తోడ చేటను నింపగ
తలపగ నలవేల దివిని దీరు! 53

"సోద్ది, సోడి" యంచు సోడియె జెప్పెద
వినుడు, నిజము మాట విశదము గను
కలత జెంద నేల గన్నులు జెదరగ
తలపగ నలవేల దనివి దీరు! 54

గాలి గాదు, ధూళి గాదు, శూన్యము గాదు
వ్యాకులత యేల వ్యాధి గాదు
మనసు యందు యున్న మానసికపు బాధ
తలపగ నలవేల దనివి దీరు! 55

పద్మ కోరి యున్న పడుచు వాడతడేగ
బ్రహ్మ యాది సురలు పంపెరతని
నీలమేఘుడతడు నిండు రూపు యతడె
తలపగ నలవేల దనివి దీరు! 56

వకుళ మాల వేసె వనరుగ వేషము,
బ్రహ్మదేవు నింక పావడి గను
జేసి, చంక గొనియు జేరగ చల్లగ
తలపగ నలవేల దనివి దీరు! 57

వకుళ, ధరణి గలసి వచియించె వివరము
ప మ పురుషునకును పద్మవతికి
పెండ్లి సేయ నెంచి పెద్దగా వచ్చితి
తలపగ నలవేల దనివి దీరు! 58

సూర్య వంశమునకు సూత్ర ధారియతడె
చంద్రవంశుడైన చారు దతడె
యాస్తి యడుగనింక యతడేగ యఖిలము
తలపగ నలవేల దనివి దీరు 59

నిత్యలోచకిరక తిరుగుచు ధరణియు,
కుల గురువ్వు సంక కటుకు పంప
నృపతి యెదుట ప్రాలె నుడుగు తేడాను వేగ
తలపగ నలవేల దనివి దీరు! 60

చేయి చూసి నంత చెప్పిన ఫలమును
ఎఱుక వాని దెల్పు ఎఱుక యొకటె
సమ్మ లేక యుండని నాకు దారి దెలుపు!
తలపగ నలవేల దనివి దీరు! 61

నారదుండు దెలిపె నతి రహస్యంబును
పద్మవతికి యింక పట్టుగాను
లోకమాత నమ్మ లోకుల నమ్మకు
తలపగ నలవేల దనివి దీరు! 62

బ్రాహ్మణునిగ వచ్చి పద్మకు దెల్పగ
'లక్ష్మి' గద సివు లక్షణముగ
పాలకడలి బాదు పరిణయ మాడడె
తలపగ నలవేల దనివిదీరు! 63

రాజ గురువు దెల్పె రాముడే యతడని
విన్ని కృష్ణుడతడె సర్వ మతడె
యెంచి చూడ వరుడె యెరుగ గా శ్రీహరే
తలపగ నలవేల దనివి దీరు! 64

శుక మునీశ్వరుండు చూడగ వివరము
మంచి చెడులు దెలిపె మాట తోడ
శుక ముని నిక బిలువ జాగేల ధరణీశ!
తలపగ నలవేల దనివి దీరు! 65

'తొండమాను' బోయి తోడ్కొని రాగానే
శుకుడు దెలిపె నిటుల సూటిగాను
సురలు యంత రాగ జూడరే వాసుని
తలవగ నలవేల దనివి దీరు! 66

పూర్వ జన్మ కృతము పొందదె తద్మయు
యమ్మహా పురుషుడే యల్లుడనడె
బెండ్లి జరుపు మనగ పొందుగ నింకను
తలపగ నలవేల దనివి దీరు! 67

శుకుని చేత పంపె శుభ లేఖ నింపుగ
శ్రీనివాసునకును చింతదీర
వకుళ గూడ శుకుడు వెడలడె తోడుగ
తలపగ నలవేల దనివి దీరు! 68

శకుని రాక జూసి శ్రీనివాసుడు పొంగె
ధర్మము ధరించు 'కాలా' యవత
రించితి నని యబ్బురముగను దెల్పగ
తలపగ నలవేల దనివి దీరు! 69

వేంకటేశ! యనుజ వేష మేసితి వేల
కాగల పని యేమి గలదు నీకు
నావలనను యుంచు నవ్వుచు గోరగ
తలపగ నలవేల దనివి దీరు! 60

కార్యము ఘనమయ్యె కలత దొలగి పోవ
కనులు చెదరె నింక కొరత దీర
యతిథిగ నిట నుండి యాతిథ్యము గొనగ
తలపగ నలవేల దనివి దీరు! 71

శ్రీనివాసు బిలువ సురలందరు కేత
యాది శేషు దెల్పె యరుగ దెంచె
విష్ణు లోకులంత విజయంబు మీరగ
తలపగ నలవేల దనివి దీరు! 72

కొండ రాయు డప్పుగ గొననిక బదునారు
లక్ష రాము ముద్రల లక్షణముగ
ఐన బలుడీయగ యా స్వామి పెండ్లికి
తలపగ నలవేల దనివి దీరు! 73

బ్రహ్మ శివులు సాక్షి భూతములుగ నుండ
నెలకు రామముద్ర నొక్కటిగను
వందకు సరి జూసి వడ్డిగ నీయగ
తలపగ నలవేల దనివి దీరు! 74

శివుడు ఒప్పుకొనియె సర్వుల బిలువంగ
యగ్ని నిలువ బడెడె యగ్ని చేయ
సుబ్రహ్మణ్య డొప్పె శుభలేక లంపగ
తలపగ నలవేల దనివి దీరు! 75

పరిమళముల జల్లె పవన రూపనుడను
ధర్మరాజు యొప్పె ధర్మమునకు
మన్మథు మరియొప్పె మార్చియాకొక్కుల
తలపగ నలవేల దనివి దీరు! 76

ఏది లక్ష్మి యుంచు యెటనను గానక
ఎటుల జరుగుయుంచు 'వెంకటేశు'
తల్లడిల్లె నింక తేచుచు 'లక్ష్మిని'
తలపగ నలవేల దనివిదీరు! 77

బ్రహ్మ పలికె నిటుల బహు నిబ్బరంబుగ
సూర్య నంపుమయ్య సూటిగాను
యొడలు బాగు లేమి యొకసారి బిలువగ
తలపగ నలవేల దనివి దీరు! 78

మాయ వలన సూర్య! మచ్చయు లేకుండ
యుంచు నడుమ నింక యాదిదేవు
రవియు సాగె వేగ రయమున బిలువగ
తలపగ నలవేల దనివి దీరు! 79

వార్త వినిన వెంట వగచుచు తరలదె
సూర్య దేవు వెంట చూడకుండ
యేమి బాధ దేవ! యెట్లి కంచు ననుచు
తలపగ నలవేల దనివి దీరు! 80

మాయ వీడినంత మాలచ్మికి దెలిసె
విషయ మెరిగి నంత 'పదవతికి'
'సామి' తోడ పెండ్లి సాగునని దెలుప
తలపగ నలవేల దనివి దీరు! 81

నాద మెచ్చు ననుచు వేదన పడుచుండ
పెండ్లి మాట వినగ పరవశించె
బాగు మేల ననుచు 'జయము'ను దెలుపగ
తలపగ నలవేల దనివి దీరు! 82

బయలు దేరుడంచు బలుక తిరుమలేశు
మంగళాదులన్ని ముందు గాను
జరిపి విందు గుడిచి, చన నుడువగ బ్రహ్మ
తలపగ నలవేల దనివి దీరు! 83

ఆదిదేవునాజ్ఞ యగ్ని దేవు డమర్చె
వంటకంబు లన్ని వింతగాను
మరిక చేయ విడలె మంగళ స్నానంబు
తలపగ నలవేల దనివి దీరు 84

నారసింహు వకును నైవేద్యమును బెట్ట
యాది దేవుడటుల యానతీయ
బ్రహ్మ దేవు బెట్టె భక్తితో స్వామికి
తలపగ నలవేల దనివి దీరు! 85

విందు గుడిచి నంత విశ్రమించి వెడలరె
సూర్య కిరణములు సోకగానె
'శుకు'ని యాశ్రమమును జూడరె సంధ్యకు
తలపగ నలవేల దనివి దీరు! 86

శుక మునియును గోరె స్వర ద్రూపుని గాంచి
విందు గుడిచి తనుల విందు సేయ
'వకుళ' యాజ్ఞ మేర నొప్పు కొనడె సామి
తలపగ నలవేల దనివి దీరు! 87

వేంకటేశు తినగ వేగిరముగ నిక
తినిన యట్లు మెయ్యొ తిన్నగాను,
యతిథు లంత మెచ్చి యబ్బురపడగను .
తలపగ నలవేల దనివిదీరు! 88

విశ్రమించి యచట వేడ్క మీరంగను
తెల్ల వారి నంత తెమిలి యింక
నడువరె నిక జేర నారాయణ వనమును
తలపగ నలవేల దనివి దీరు! 89

శ్రీనివాసు పెండ్లి చేసుకొను యనుసు
వార్త వినగ శుకుడు దెలుప వదశ మింక
పొంగ! నగర మెల్ల పొందుగ నుంచడె
తలపగ నలవేల దనివి దీరు! 90

ముత్తెములను దెచ్చి ముచ్చట దీరగ
పందిరముల వైచె బహుళముగను
పొదిగె రత్నములను పొందుగ నచ్చట
తలపగ నలవేల దనివి దీరు! 91

రథ, గజ, తురగముల రచ్చయు లేకను
జేసె, నాట్య మంద జేసె సొంపు
గాను, మేళ తాళ గానముల కళల
తలపగ నలవేల దనివిదీరు! 92

వంట గాండ్రు వచ్చె వరుస దిక్కుల నుండి
వంట వస్తు నిండె వనరు గాను
వేద విదులు రారె 'వేడుక' జరుపగ
తలపగ నలవేల దనివి దీరు! 93

'తొండమాను' డింక తోడుగ యుండగ
జూసె 'వసుధనుండు' చుక్కలంత
లెక్క పక్కలన్ని లెక్క లేకను యింక
తలపగ నలవేల దనివి దీరు! 94

కూతు వస్త్రములను కూరిమి నేయించె
యాభరణములన్ని యందజేసె
తానె; కొంత లేక తానె జూడడొ రాజు
తలపగ నలవేల దనివి దీరు! 95

ముందుగాను పద్మ ముదముగ స్నానము
జేసినంత, పూజ సేసె, కులపు
దేవతకును ముందు, దేదీప్యముగ నింక
తలపగ నలవేల దనివి దీరు! 96

పురిని బెండ్లి వారు పొందుగ జేరగా
'పద్మవతి'యు ముందు పట్టపేన్గు
పైన కూర్చొనుగను పతిని ఎదురు బోరె
తలపగ నలవేల దనివి దీరు! 97

పద్మవతియు వెంక(ట) పతియు నింపుగ
మార్చుకొనరె పూల మరులు గొనగ
వేద ఘోష తోడ వేదిక జేరగ
తలపగ నలవేల దనివి దీరు! 98

సప్తఋషులు వచ్చి చదువంగ వేదముల్
బ్రహ్మ, వశులు యుండ అవాళతముగను
మూడు ముళ్ళు వేసె ముచ్చట దీరగా
తలపగ నలవేల దనివి దీరు! 99

వేడుకలును జరిగె శ్వశ్రూ మామార బదియు
రెండు నాళ్ళు బవాళ రీతులనిక
యాకసుండు ఏడె యందర కీనాము
తలపగ నలవేల దనివి దీరు! 100

శ్రీనివాసుడండ చిగురొత్తి వద్మతో
శ్రీనివాసునకును చింత దీరె
దేవతలును మెచ్చ దేవదేవుని దలచి
తలపగ నలవేల దనివి దీరు! 101

తిరుమలేశు దలుప, తిరుమలకును బోవ
గధ, గజ, తురగముల రథము నంపె
పాడి, పశుల గూడ బంప యాకసుడను
తలపగ నలవేల దనివి దీరు! 102

కూతు తోడ నంపె కూర్మిని నంపద
తల్లి ధరణి దేవి తల్లడిల్ల
సోదరుండు వంగ తోతని గనక
తలపగ నలవేల దనివి దీరు! 103

తొండమూకు గూడ తూలుచు పడగను
పెట్టి పిడప నింక పేర్మి తోడ
కూతు యుండ మిగుల కూశ్చుమన నిలిచి
తలపగ నలవేల దనివి దీరు! 104

కూతు నంపె నింక కూరిమి తోడను
పొట్టి చిరిటి కింక మొగుగు దిద్ది
పత్ని తోడ మిగుల పరవశ మొందగ
తలపగ నలవేల దనివి దీరు! 105

శ్రీనివాసుడుండె శ్రీ నగస్త్యాశ్రమ
మందు ముందుగాను! మంగల ములకు
జనియె పద్మ గూడి చక చక నింకను
తలపగ నలవేల దనివి దీరు! 106

పంచమి దరిశనము బహు గొప్పగా దొరకె
పంచమి దరిశనము బసుపు కుంకు
మాకు లోటు లేక మరిక సాగ యుండ
తలపగ నలవేల దనివిదీరు! 107

పంచమి దినమునను బసుపు కుంకుమలకు
మంగపురము నందు మరిక దెచ్చి
పూజ మాయు మవదె పౌరవు పూట మలిక
తలపగ నలవేల దనివి దీరు! 108

మంగపురము నందు మహిమలు నగుచుట్టు
కన్నులార గాంచ కార్తిక శుద్ధ
పంచమీ తిథ్నిక పవిత్రము గ తలచి
తలపగ నలవేల దనివి దీరు 109

రాసియుంచెరి తమ్మ రమణున్ని కృప తోడ
చేకొనుము కృతిని చేర దీసి
మగవనమ్మ్రిన్నన్ను మరియింక నెపుడును
తలపగ నలవేల దనివి దీరు! 110

చిన్న మక్కన పురి చిన్న వాడను యేను
కాను, శిష్యు నను గు కన్న వాడు
లక్ష్మినారాయణాగ్ర్యముగ లిఖపగ
తలపగ నలవేల దనివి దీరు! 111

మంగ చరిత యింక మరి చదువగ నింక
మంగ యాశీసులును మనకు కలుగు
మంగ మహిమ దెలియ మరి రాదె పున్నెము
తలపగ నలవేల దనివి దీరు! 112

ఓం శ్రీ సిద్ధి విఘ్నేశ్వరాయనమః

# శంకర శతకము

## రచన:— శతక కవి చి॥ల॥నా॥శాస్త్రి

శ్రీ శంకరుడవు నీవయె
శుభకరుడవు నీవు గాదె చోద్యము లేకన్
శరణము నీయవే మాకును
శంకర శంకర యనగను శరణము నీవే 1

అనుదినమును నిను తలుపగ
యవనిని దిగులేల మాకు నాశయుదీరన్
ఖనియును నీవెగ గాచగ
శంకర శంకర యనగను శరణము నీవే 2

సంతసమున నుందువు గద
సహస్రమును జదువ ముదముగ సంవత్సరమున్
యొక పరియైనను నిండుగ
శంకర శంకర యనగను శరణము నీవే 3

అటు జూడగ నీవుందువు
ఇటు గాంచగ నీవులేవె యిలనేలుచయున్
కాటిని గూడను యేలవే
శంకర శంకర యనగను శరణము నీవే 4

ఆయువు నీయవే మాకును
ఆయుర్దాయము గలుగగ యధినేతవివే
మృకండుని బ్రోవవె కరుణము
శంకర శంకర యనగను శరణము నీవే। 5

ఇలనిట జ్యోతిర్లింగము
లుగ వెలయవె వేరు రూపుల మిగుల వింతన్
నిలువవె నదీ నదములను
శంకర శంకర యనగను శరణము నీవే। 6

ఈశుడ నీవే పరమే
శుడ నీవును గాదె కోరిసేవల జేయన్
కోర్కెల దీర్పవె కృపతో
శంకర శంకర యనగను శరణము నీవే। 7

ఉలి నిలిపెడి శిల శివమె
యూరికి యుపకారి యీవే యిట భువియందున్
ఎటు జూసిన నీవుందువె
శంకర శంకర యనగను శరణము నీవే। 8

తాండవ నృత్యము జేయవె
మనమును నెమ్మది పరువగ మాలోకమునన్
పార్వతి తోడుగ నుండగ
శంకర శంకర యనగను శరణము నీవే। 9

ఓంకార నీవుందువు
లింగపు రూపును గలిగియు లోకావమునన్
లోకావము దెలియ తరమె
శంకర శంకర యనగను శరణము నీవే। 10

ఇటు నీళయె యటు నీవయె
ఎటునెటు జూసినను గాని ఎందును నీవే
కలలో గూడను నీవయె
శంకర శంకర యనగను శరణము నీవే। 11

ఋషులందరు నిను జేరగ
తపములు సేయరే దరిజేర తనివియు దీరన్
తృప్తిపడ వరము నీయవె
శంకర శంకర యనగను శరణము నీవే। 12

ఎచ్చోటను నీవుందువు
నీయానతి లేక చీమ నడుగిడ గలదె
సర్వాంతర్యా మగుటను
శంకర శంకర యనగను శరణము నీవే। 13

ఏచ్చోటను నీవున్నను
యచ్చోటనె మునులు ఋషులు యద్భుత సేవల్
జేయరే కాశల నైనను
శంకర శంకర యనగను శరణము నీవే॥ 14

ఐనను కానీయ వయా
యందరి కొరకు మతియుండ యుండగ నీవున్
కొరతెక్కడుండుగా నిక
శంకర శంకర యనగను శరణము నీవే॥ 15

ఒడుపుగ లింగము బట్టగ
మార్కండేయు నకుమ నికమురిపెము తోడన్
నీయవె చిరాయు వింకను
శంకర శంకర యనగను శరణము నీవే॥ 16

ఓంకారాదుల మూలము
నీవయే ఓంకారములకు నుద్భవుడవుగా
ఓంకార మీవుగాదె
శంకర శంకర యనగను శరణము నీవే॥ 17

ఔదల దాల్చవె గంగను
యర్ధశరీరము యుమకును యింపుగ యీయన్
సవతులు సఖ్యత నుండరే
శంకర శంకర యనగను శరణము నీవే॥ 18

'కాడు'యె వాసము నీకును
కనికరమయ నీహృదయము కాటిని యున్నన్
కరుణను వేడగ బ్రోవవె
శంకర శంకర యనగను శరణము నీవే॥ 19

ఖడ్గము లేకను యున్నను
త్రిశూలము ధరింపవె యిక త్రిజగము లేలన్
పార్వతి తోడుగ యుండగ
శంకర శంకర యనగను శరణము నీవే॥ 20

గంగను విడువవె భూలో
కమునకును పవిత్రులవగ నిక కఠినాత్ములయున్
పాపము బోవగ గొలువరే
శంకర శంకర యనగను శరణము నీవే॥ 21

ఘల్లు, ఘల్లు శబ్దములతో
తాండవ నృత్యము సలుపవె తన్మయత్వముతోన్
లోకములన్నియు వణకగ
శంకర శంకర యనగను శరణము నీవే॥ 22

చిత్తము తోడను గొలువగ
మనమున నిండుగ ముదమున మనలుచు నుందున్
వెండిగిరి నుండి కరుగవె
శంకర శంకర యనగను శరణము నీవే! 23

ఛండాలు డుగను మారవె
చెప్పగ బోధలను యాదిశంకరుల కికన్
యాత్మకు నేమియు లేదని
శంకర శంకర యనగను శరణము నీవే! 24

జరజర ప్రాకుచు నుందురు
కోటయ కొండను మనసున కోరిక దీరన్
శివరాత్రి నాడు తలవగ
శంకర శంకర యనగను శరణము నీవే! 25

ఖురముల వారును నభిషే
కింపగ జరజర మమునను క్రిందను పడగాన్
నీరును పవిత్రము గాదా
శంకర శంకర యనగను శరణము నీవే! 26

తెంకణ బిగులవె ముంగిట
శివ శివ యంచును బలుకగ చిత్తము తోడన్
దరహాసము తోనుండవె
శంకర శంకర యనగను శరణము నీవే! 27

తాళా లుండవె గుడిలో
యుద్ధముగను నిన్ను గాంచ యెదలించు చుయున్
సత్యము దెలియక నింకన్
శంకర శంకర యనగను శరణము నీవే! 28

డంబికము లేకను యుండవె
యంబర మంతయు నిలచియు నాకసులీయన్
స బరమున నుందుముగద
శంకర శంకర యనగను శరణము నీవే! 29

ఢక్కాలు మ్రోగగ నిండుగ
గంగాధారీ యనలను గణములు సాకన్
మ్రొక్కారె యిలనిక భక్తులు
శంకర శంకర యనగను శరణము నీవే! 30

తటముల నుండవె యీవును
పటముల బెట్టియు నలుపగ బూజల నింకన్
తడబాటేలర శంకర
శంకర శంకర యనగను శరణము నీవే! 31

దండము బెట్టియు నింకను
దండకముల నింకజదువ దండనయేలా
దండల తోడను గొలుచుచు
శంకర శంకర యనదను శగణము నీవే! 32

ధంధణ, ధంధణ, ధంధణ
తాండవ నృత్యము సలుపగ ధ్యానముతోడన్
ధ్వాంతము తొలగగ మనముల
శంకర శంకర యనగను శరణము నీవే! 33

నటరాజువు నీవే గద
నటనలు మేలర నట్రాజ నరులతో నికున్
నర నరముల శివనామమె
శంకర శంకర యనగను శరణమునీవే! 34

పరమేశుడవైన పరమ
శివుడవు నీవే గదయ్య శివ రూపమువన్
శివ శివ యనగను బలుకవె
శంకర శంకర యనగను శరణము నీవే! 35

ఫణిరాజు వు నీవే గద
పాపము మన్నించ మము పవిత్రుల జేపే
పశ్చాత్తాపము నొందుచు
శంకర శంకర యనగను శరణము నీవే! 36

బుద్బుద ప్రాయము జీవము
దుర్భరమును గాదె మాకు దారియు దప్పన్
నిబ్బరముగ చేదుకొనవె
శంకర శంకర యనగను శరణము నీవే! 37

భిక్షుకుడ వైన నేమయ
శిక్షకుడవు నీవు గాదె చరితార్థులవన్
సంరక్షణ నీవయెనిక
శంకర శంకర యనగను శరణము నీవే! 38

ముక్కంటిని గొల్వ రేలయ
ముదమున జనులను జడువక మసలగ యుండన్
మతిపేలర శివుని తలుప
శంకర శంకర యనగను శరణము నీవే! 39

యాచకుడ వైన నేమయ
నీచుల గాపాడు యాచన పరుడ గావే
పూజల జేయుచు నింకను
శంకర శంకర యనగను శరణము నీవే! 40

రాముడు నిలిపిన రామే
శ్వరుడవు నీవయె నిజముగ శ్రీరామునియున్
తలపున తలచు పరమశివ
శంకర శంకర యనగను శరణము నీవే! 41

లంకేశుని జంపగ నిక
యంశము నంపవె మసలగ మదిలో లీలన్
సంశయము గలుగ సతికిని
శంకర శంకర యనగను శరణము నీవే! 42

వందనము నీకు శంకర
యభివందన మికను జేయ యాశలు దీఱున్
చందనముల నిక జల్లుచు
శంకర శంకర యనగను శరణము నీవే! 43

శంకర, శంకర, శంకర
శంభో శంకర యనగను శరణము నీవే
శివ శివ శంకర యనుచును
శంకర శంకర యనగను శరణము నీవే! 44

షడ్భావ వికారములకు
గారణ మీవును యవుటను కొంచము దెలియన్
కోరుకొనగ నికముక్తిని
శంకర శంకర యనగను శరణము నీవే! 45

సంకల్పము గలుగగ నిక
శంకర సేవల సమముగ జేయగనింకన్
సన్నిధి నుండదె శివుడును
శంకర శంకర యనగను శరణము నీవే! 46

హరుడవునీవేగదరా
హాలా హరమికను త్రావి హానడి లేకన్ జేవే
హద్దులు లేకను తలచుచు
శంకర శంకరయనగను శరణము నీవే 47

క్షాళన జేయవె పాపము
క్షమికచి నిక భక్తులంత పరశత నుండన్
చేయుత నీయ నీవమె
శంకర శంకర యనగను శరణము నీవే 48

అంతుల రాట్నపు జీవిత
సంగ్రామములో రుచిరము శివ నామమెగా
సేవల జేయుచు శివునకు
శంకర శంకర యనగను శరణము నీవే 49

అండవు నీవయె మాకును
మెండగ దండలను చేర్చి ముందుగ వేయనీ
చెంతాడ రావ పాపము
శంకర శంకర యనగను శరణము నీవే! 50

ఆకాశంబున నుండియు
యాగంగ భువికిని రాగ యాపవె శిరమున్
పావనము జేయ భక్తుల
శంకర శంకర యనగను శరణము నీవే. 51

ఇంచుక కొంచెము మైనను
సేవించగ శంకము నిక సంకోచములా
చెచ్చెర జేరగ శివునిక
శంకర శంకర యనగను శరణము నీవే. 52

ఊదలు బయికగ నీకుచు
ఊసరుడనీవు వు గాదె యితములదీర్చన్
నెదుటుండవెబిలుపగ నిక
శంకర శంకర యనగను శరణము నీవే! 53

ఉపచారములను జేయగ
యుత్పాతములును గలుగునే యుర్విని వింతన్
యుపచారములను నైపవె
శంకర శంకర యనగను శరణము నీవే॥ 54

ఊతము నీవే జగతికి
పీతము నీవే గద మాకు యెదురగ నింతన్
పాపపు కూపము నుండియు
శంకర శంకర యనగను శరణము నీవే। 55

ఋషభధ్వజుడవు నీవయె
ఋషభము ఎదుటను నిలబడి ఋషివలె నింకన్
ఋజువుల జూపగ మాకును
శంకర శంకర యనగను శరణము నీవే। 56

ఎరురుగ నుండిన శివునియు
మనమున మరి మరి దలపగ మరి కోరవేలా
మనసున నిండుగ నిండగ
శంకర శంకర యనగను శరణము నీవే। 57

ఏటి దటిని గల యీశా
కాటిని గూడ నిక తోడు కరుణను నీవే
తృటి లోన ద్రుంచ పాపము
శంకర శంకర యనగను శరణము నీవే॥ 58

ఐదు మోముల .వేల్పుడవుగ
"యమరావతి" నగరము నను నాకాశంబున్
కంటి వినరావె గోడుల
శంకర శంకర యనగను శరణము నీవే॥ 59

ఒరిపిడి చేయగ నామము
బలపడు శక్తిరసమిక పవిత్రత తోడన్
ఒనరుగ గొలువగ శివునిక
శంకర శంకర యనగను శరణము నీవే॥ 60

'ఓంకారము' నీవేగా
ఓంకారేశ్వరుడవీవు యొనరుగ నింకన్
ఓలము నీయుము మాకును
శంకర శంకర యనగను శరణము నీవే॥ 61

ఔగాములకును గారణ
మెవరుర? ముక్కంటి గాక ముందుగ నింకన్
ఔచిత్య మికము గలుగగ
శంకర శంకర యనగను శరణము నీవే॥ 62

కాశీ యందున నిలచియు
కనికర ముంచవె మిగులగ గంగయు దాకన్.
పవిత్రగంగను దాకుచు
శంకర శంకర యనగను శరణము నీవే॥ 63

ఖండ పరశువు నీవయె
మన్నన సేయవెమలినపు మనముల నింకన్
ఖండము సేయవె పాపము
శంకర శంకర యనగను శరణము నీవే॥ 64

గరళము నింపవె కంఠము
నిండుగ లోకంబులన్ని నూతన మనగాన్
సర్పమె హారము యంచును
శంకర శంకర యనగను శరణము నీవే॥ 65

ఘోరుడవై నిలువవె నిక
ఘటికా చలమున ఘనముగ ఘోరము లాపన్
ఘోషణ చేయుచు నిండుగ
శంకర శంకర యనగను శరణము నీవే! 66

చిత్తము నిల్పియు శివునిక
పూజింపగ తనివిదీర బుష్పాక్షతలన్
శంకలు దీరవె నింకను
శంకర శంకర యనగను శరణము నీవే। 67

ఛోటిక లోనవె జూడర
శివునిక శివకంచి యందు చింతయు దీరన్
సంకటహరణుడు శివుడని
శంకర శంకర యనగను శరణము నీవే। 68

జంబూ ఫలమును తినుచును
జంబూ కేశ్వరముననిలువవె జలమున
జపముల జేయుచు పిలువగ
శంకర శంకర యనగను శరణము నీవే। 69

ఝరముల తటముల నిలచియు
జగముల నేలవే కరుణను జనకుడ వైనన్
జంభము వీడియు గొలువర
శంకర శంకర యనగను శరణము నీవే! 70

పెక్కైవు గంటలు గలగల
మ్రోగగ ఓంకార రవము మురమున బలుకన్
నటరాజగుపద చుందగ
శంకర శంకర యనగను శరణము నీవే! 71

శీవిగ నిలువవె వేషుల
వాదను తావులేగయగను వాదులు బలుకన్
భీమశివిని గాపాడవె
శంకర శంకర యనగను శరణము నీవే! 72

డమరుకల ధ్వని వినగనె
తాండవ నృత్యము సలావరె ధన్యత జెందన్
తబ్బిబ్బులవగ గణములు
శంకర శంకర యనగను శరణము నీవే! 73

ఢుండికి తండ్రివి యయ్యును
దండము లేకుండ యుండి దర్శనమీయన్
వరముల నీయ పిలచిన విశ్వేశా
శంకర శంకర యనగను శరణము నీవే! 74

తాపసి పతివై యుండవె
తనయ తనయుల బ్రోవ తథ్యముగ నిక
తాండవ మాడనే ఉమతో
శంకర శంకర యనగను శరణము నీవే! 75

దినముల వేల్పువు నీవెగ
దశదిశల యెంగవె వేగ దర్శనమీయన్
ధన్యత జెందగ భక్తులు
శంకర శంకర యనగను శరణము నీవే! 76

ధన్వం తరిపై నిలువవె
ద్రాక్షారామమున నింక దక్షత నుండన్
'దిక్కౌను' నీవే యంచు
శంకర శంకర యనగను శరణము నీవే! 77

నాగులు గళమున నుండియు
వరములు నీయవె నిజముగ వడివడి వేగన్
పంచముఖుడపై వెలయగ
శంకర శంకర యనగను శరణము నీవే! 78

పరమ శివా! యని బిలువగ
పరి పరి విధముల ప్రియమున భక్తియు గలుగన్
బాంధవు డగుటగు గావవె
శంకర శంకర యనగను శరణము నీవే! 79

పాలాక్ష తోట చేతను
దెరువగ పాలాక్ష మికను తేజముతోడన్
ఫలితము జెప్పగ తరమే
శంకర శంకర యనగను శరణము నీవే! 80

బద్నుడ నీవే గదరా
బంధము తొలగగ బంధన ములికన్
పొగడగ నీవెగ బందుగుయీవని
శంకర శంకర యనగను శరణము నీవే! 81

భర్గుడ వైనను నీవయె
భీతాహవములును బోవ బాధ్యుడ నీవే
భవభయ హరహర యీశా
శంకర శంకర యనగను శరణము నీవే! 82

మరు గొంగను సేవింపరె
మనసున మాయయు దొలగగ మార్గము దెలియున్
మరిమరి కొలువగ శివునియు
శంకర శంకర యనగను శరణము నీవే। 83

యయు వయ్యను నికసేయరె
యాచన యతుల వలె నికను యాయవారముయున్
శూలము నొక చేతనుండగ
శంకర శంకర యనగను శరణము నీవే। 84

రుద్రుడ భద్రుడ నీవయె
రుద్రభూముల నీవుయుండ రౌద్రము తోడన్
రౌద్రము తరుగదె భక్తితో
శంకర శంకర యనగను శరణము నీవే। 85

రోహితము చేతబట్టియు
లోకము లేలవె నృపతిగ లోపము లేకన్
లోటును దీర్చగ నీవయె
శంకర శంకర యనగను శరణము నీవే! 86

వృషభము నెదుటగ నుండగ
వృషాక పాయియు నిలవదె వృషముల దెల్పన్
వృజినము సేయవె దూతము
శంకర శంకర యనగను శరణము నీవే॥ 87

శంకలు దీర్చర శంకర
సంకుచితంబులను లేక సతతము తలపన్
శక్త పరవవశుడ వైనచొ
శంకర శంకర యనగను శరణము నీవే॥ 88

షండము నెఱురుగ నుండగ
ప్రసన్నుడును గాడెయిక బరమేశ్వరుడున్
'ప్రణవము' బలుకగ శక్తితో
శంకర శంకర యనగను శరణము నీవే॥ 89

సాంబ శివుడవై నిలువవె
సదాశివుడవై వెలసియు సదశివ కోనన్
సంకటముల నిక దీర్చర
శంకర శంకర యనగను శరణము నీవే॥ 90

హరుడవు నీవేగద శివ
హరింప జేయ నికనైన హరహర యనగన్
హర హర శివ శివ యనగను
శంకర శంకర యనగను శరణము నీవే॥ 91

క్షేత్రము లందున జూడగ
క్షేత్రియు నీవయె సకలము సేవము నుండన్
క్షమియించర నిక మమ్ముల
శంకర శంకర యనగను శరణము నీవే॥ 92

కైలాస కోన నీవయె
సదా—శివ కోనలను నీవయె శంకములేకన్
మిగుల తలకోన నుండవె
శంకర శంకర యనగను శరణము నీవే॥ 93

శ్రీకాళ హస్తులకు నిక
మోక్షము నీయవె జననము మరియిక లేకన్
భక్తి కిమించిన దేదిర
శంకర శంకర యనగను శరణము నీవే! 94

కన్నడి కీయవె మోక్షము
కంటిని దర్శింపగ నీకు కానుకగ నికన్
పూజింపగ నిక మాకును
శంకర శంకర యనగను శరణము నీవే! 95

లింగపు రూపుడవైనను
సింగారము జేయ నీకు చిత్తము తోడన్
బంగరు కొండవు నీవెగ
శంకర శంకర యనగను శరణము నీవే! 96

మక్కాన యందున నిలువవె
కాశీవిశ్వేశ్వరునిగ కరుణను జూపన్
కల్యాణమింక జరుపగ
శంకర శంకర యనగను శరణము నీవే! 97

వేముల వాడను విరియవే
భీమేశుడవై మిగులగ భక్తితో గొలువగ
భీమ కవి నీయవె దయను
శంకర శంకర యనగను శరణము నీవే! 98

సైకత లింగము చేరున
రామేశ్వరమున వెలియవె రాముని చేతన్
రామేశా రక్షయనుచు
శంకర శంకర యనగను శరణము నీవే! 99

నాట్యా చార్యుడివిగ ని
ల్వవె నటరాజుగ ధప ధమల సడుమనింకన్
కొలువ చిదంబరమున నిక
శంకర శంకర యనగను శరణము నీవే! 100

నీటను నుండియు "జంబుక"
నాడును కాపాడరావె నిశ్చల మనమున్
"సత్యము" గోచర మనగను
శంకర శంకర యనగను శరణమునీవే| 101

కాశీ యందున కాశీ
విశ్వేశ్వరుడవు గావె కన్నులు చెదరన్
గంగను తాకుచు వింకను
శంకర శంకర యనగను శరణము నీవే| 102

గంగాధరా త్రినేత్రా
సాంబ సదాశివ నమోస్తు శంకర నీకున్
నిర్మల మనమున దలచుచు
శంకర శంకర యనగను శరణము నీవే| 103

గరళము మ్రింగిన సామీ
గంగను జటమున నిలిపిన గంగాధారీ
గంటలు మ్రోగుచు నుండగ
శంకర శంకర యనగను శరణము నీవే| 104

శ్రీమార్కండేయునకును
యాయువు నీయవె శివ శివ యంచును వేడన్
చెంతను యుండవె సతతము
శంకర శంకర యనగను శరణము నీవే! 105

నాగులె హారము గాగా
త్రిశూలమె యాయుధంబు శిక్షింపెమునకికన్
ఘంటిక చెంతను యుండగ
శంకర శంకర యనదను శరణము నీవే! 106

"విలయము" మూలము నీవయె
"ప్రళయము" రాకకు కతనము పెద్దగ నీవే
తాండవ నృత్యము సేయగ
శంకర శంకర యనగను శరణము నీవే 107

అమర పురమందు నిక
అమరేశ్వరుడిగ నిలువ తాడి ప్రమాణంబునన్
"నెత్తుటి" ధారల జూచుచు
శంకర శంకర యనగను శరణము నీవే 108

శంకర శతకము వ్రాయగ
తలచితి "శంకరు" కరుణను తప్పుల దిద్దున్
వేడెద భక్తుల మరి మరి
శంకర శంకర యనగను శరణము నీవే 109

వ్రాసితి శతకము నొకటియు
చేకొను "శంకర" దయగని చిర్నగవులతోన్
ప్రేమతో బ్రోవగ గోరెద
శంకర శంకర యనగను శరణము నీవే 110

చి. ల. నా. శాస్త్రిని "చిన్మకెక్క-
న స్థిర వాసుడ, "శివులకు" గలిగి యుంటిన్
భారద్వాజస గోత్రుడ
శంకర శంకరయనగను శరణము నీవే 111

# పాండురంగ శతకము

## రచన:— శతక కవి చి॥అ॥నా॥శాస్త్రి

శ్రీకరముగ వెలసె సిరుల నొసంగగ
పండరి పుర మందు పరవశించి
రంగ రంగ యనగ రమణీయము గాదె
పండరి పుర వాస పాండురంగ! 1

రఖుమ దేవి నిలిచె రంగని గూడను
దేవదేవు డతడె దివ్యరూపు
పాండురంగ యనగ పలికించి జూడడె
పండరి పురవాస పాండురంగ 2

చిక్కు "పక్కు" కింక సేవలు చేయవె
భక్తురాలి బాధ తీర ద్రోల
భక్త దాసు డవేగ భక్తితో గొలువంగ
పండరి పురవాస పాండురంగ! 3

"చంద్రభాగ" తటిని పక్కగ నిలువవె
పాండురంగడివిగ పద్మ నాభ,
"పుండరీకు" డంచు పొద్దుపున బిలువగ
పండరి పురవాస పాండురంగ! 4

"చంద్రభాగ" పార చక్కగ చుట్టి చుట్టి,
"చంద్రవంక" పోలె చక్కగాను,
చిత్ర మగు నె నదియు, చిద్విలాసముగాక
పండరి పురవాస పాండురంగ! 5

పండరి పురమందు ప్రముఖున వెలసిన
"పండరీశు" డవె "పాండురంగ"!
రంగ రంగ యనగ రంగము జేయవె
పండరి పురవాస పాండురంగ! 6

రంగ రంగ యనగ రంగడే నీవేగ
రంగ నామ మింక రక్తి గట్ట
పొంగు చుండె భక్తి పుట్టల కొలదిని
పండరి పురవాస పాండురంగ! 7

పుండరీకు భక్తి పుడమిని దెలియగ
తల్లి దండ్రి సేవ దాను జేయ
వేచి యుండ లేదే వెలుపలి "వాకిట"!
పండరి పురవాస పాండురంగ! 8

తల్లి దండ్రి కింక తగినంత సేవలు
సేయ గల్గ నిలను సాటి యేమి?
"పుండరీకు" గూర్చి పూర్తిగ దెలియగ
పండరి పుర వాస పాండురంగ! 9

భక్తి శక్తి యింత భరియింప తరమేగ
దేవదేవుడింక దరలి వచ్చె
పుండరీకుడింక పుణ్యమూర్తియు గాగ
పండరి పురవాస పాండురంగ! 10

తల్లి దండ్రులింక దైవ భక్తిని యుండ
పుత్రరత్న మింక పోకిరయ్యె
సంపదింక జూసి సుఖముల మరగగ
పండరి పురవాస పాండురంగ! 11

అక్క జెప్ప వినక యాలి జెప్ప, వినక
తల్లి, దండ్రి మాట దప్పు పట్టి
పెద్దలంత జెప్ప పెడ చెవి నుంచడె
పండరి పురవాస పాండురంగ! 12

సొంతయింటి లోన చోద్యము లేకను
దొంగ తనము చేసి దోచుకొనియు
"దేవదాసి" తోడ దోబూచు లాడగ
పండరి పురవాస పాండురంగ! 13

తల్లి దండ్రి మాట తలచక నింకనూ
యాలిమాట కింక యడ్డు దగిలె
"దేవదాసి" "పలుకు" దీపమై వెలగంగ
పండరి పురవాస పాండురంగ! 14

ఇంటిలోని నగల యింత మూటగ గట్టి
ముసుగు తోడ నింక మోసగించి
అష్టదార బట్ట "యుస్త్రియొ" కట్టగ
పండరి పురవాస పాండురంగ! 15

తనయు కొరకు నింక తల్లియు గూడను
నోరు మెదప కుండ నూరకుండె
"తల్లి పరాక" యింక దగమేర జెప్పగ
పండరి పురవాన పాండురంగ! 16

తల్లి బట్టు కొనగ తనయుని చేతిని
యుంగరంబు యింక నూడి రాగ
గుర్తు పట్టి, తల్లి గుట్టును దాచదె
పండరి పురవాన పాండురంగ! 17

తల్లి బాధ నింక తనయుడు దెలియక
హద్దు మీరి పోయె యవధి దాటి
"పొందు" లోనె నింక పొందగ "నందము"
పండరి పురవాస పాండురంగ! 18

దొరికినంత యింక దొంగతనమును జేసి
దేవదాసి కిచ్చె దొంగ సొమ్ము
"మనము" యంత నింక మాయయు, చిద్విలాసము గాక
పండరి పురవాన పాండురంగ! 19

కులుకు చుండె మిగుల కులటల తోడనూ
మసలు చుండె నింక మాయ గవ్వ
మరులు గొలుపు చుండ మాయ లోకము నందు
పండరి పురవాస పాండురంగ! 20

కనుల మైక మింక గదల నీయక యుండ,
పోరల మైక మింక పొంగి పొరల
తరలె కులట బసకు తత్తరముగ నింక
పండరి పురవాస పాండురంగ! 21

కులట యింట నింక కులుకుచు నుండెడి
యాలి నింక స్త్రైన నంటకుండ
తల్లి, దండ్రి మాట తలబడ్డపై యుండ
పండరిపురవాస పాండురంగ! 22
క్రోధ తాపములతో కురవగ కన్నీరు
"శాప" కరిగె నింక కన్నవారు
పుట్టి నింటి కేగె పుణ్యవతి సతియు
పండరి పురవాస పాండురంగ! 23

ఇంటి లోనె యుంచె యింపుగ కులటను,
ప్రేమ పొంగ నింక పెన్నిధనుచు
మాయ యెట్లు తొలగు మైకమునందుండ
పండరి పురవాస పాండురంగ! 24

తల్లి, దండ్రు లింక తల్లడిల్లుచు నుండ
కొడుకు నింక "యోగ" కులుకు చుండ
చూచు వారి కెల్ల "చోద్యము గాదొకో"
పండరి పురవాస పాండురంగ! 25

పగలు విడడె నింక పరిచయము వెంటనూ
యాస పడడె నింక పొద్దు మీరి
'పొద్దు గుసుర్లు' గూడ ముచ్చట నుండడె
పండరి పురవాస పాండురంగ! 26

దోపిడీలు జేసి దొంగ సొమ్మును దెచ్చి
కులట కిడె నింక కుతియు దీర
భటులు పట్టి కొనగ బంధితు డవ్వడె
పండరి పుర వాస పాండురంగ! 27

దొంగతనము జేయు దోషమించుకను నెంచి
ధర్మరీతి నిచ్చె తగిన దీర్పు
తాళ్ళు దీసి వేయ కఠినము గానిక
పండరి పురవాస పాండురంగ! 28

చిన్న నాడె గొట్టి చేతుల మీదను
తలకు మించు శిక్ష 'తప్పు' కన్న
పెద్దయైన పిదప పెరుగు పాదు తలపు
పండరి పురవాస పాండురంగ! 29

కోరి కోరి యింక కులటను జేరగ
కాళ్ళు పోయె నింక కర్మ కొలది
కాళ్ళు పోయి నంత 'కరవదె' కులటయు
పండరి పురవాస పాండురంగ! 30

కులట తోడ యింక కూరిమి యింతేగ
దరిద్రు డనక తప్పు దారి లేదు
కాళ్ళు లేని వాని గాంచునే కులటయు
పండరి పురవాస పాండురంగ! 31

కాళ్ళు లేక యింక కదులుట యెట్లురా
దోగుకుంటు బోడె దోవ బట్టి
పాప కర్మ కికను ఫలమును యిదిరోంగ
పండరి పురవాస పాండురంగ! 32

కాళ్ళు పోయినంత కనువిప్పు కలుగగ
కారడవుల జేరే గతియు లేక
యూర నుండ నింక వోగును గాగను
పండరి పురవాస పాండురంగ! 33

కులట జూడ గలదె కూరిమి తోడను
తల్లి, దండ్రు లేరి దగ్గఱింక
నిగమశర్మ మనము నిర్మల మవ్వదే
పండరి పురవాస పాండురంగ! 34

కర్మ కొలది కదలి కానల జేరడె
“అమ్మ, అమ్మ” యంచు యరచి యరచి
తల్లి, దండ్రు లింక “తలపుకు” రాగను
పండరి పురవాస పాండురంగ! 35

“అమ్మ అమ్మ” యంచు యాతృత జెందడె
“కాన” యంత దిరిగె కళ్ళు తిరుగ
కంద మూలములను 'కరిచె' గతియు లేక
పండరి పురవాస పాండురంగ! 36

పుండరీకు డింక పుడమిని ప్రాకుచు
తల్లి నింక దలచి తల్లడిల్లె
తండ్రి మదిని మెరయ దవ్వను దెలియడె
పండరి పురవాస పాండురంగ! 37

కడుపు నిండె నింక 'కన్న' వారి బిలువ
తల్లి, తండ్రి తోడ తనువు నిండె
మనసు నిండె నింక మందహాసము తోడ
పండరి పురవాస పాండురంగ! 38

కాళ్ళు లేకనె యిక కాడు యంత దిరిగె
రక్త ధార గట్టె రాచు కొనియు
కడుపు లోని బాధ కక్కుచు నింకనూ
పండరి పుర వాస పాండురంగ! 39

మనసు లోని బాధ మరియెవరికి జెప్పు
అడవి లోన నింక ఆర్తి దీర
చెట్టు - చేమ లేక చెప్పగా నింకనూ
పండరి పురవాస పాండురంగ! 40

దైవ భక్తి గలిగె దారియు లేకనూ
మనసు లోని బాధ మానదు మయ్యొ
దైవ భక్తి పెరిగె ధన్యత జెందగ
పడంరి పురవాన పాండురంగ! 41

దైవ మింక మిగుల తలపునకు రాగ
ధ్యాస కలుగ నింక తల్లియందు
ఫలము కలుగు గాదె బాధలు తీరగ
పండరి పురవాస పాండురంగ! 42

భక్తి తోడ మిగుల ప్రార్థన చేయుగ
భక్తి తోడ ప్రేమ పారగాను
భక్తి ప్రేమ కన్న బహుమానము యేదిరా
పండరిపురవాస పాండురంగ! 43

కాడు యందు గాంచె కమ్మని ముగ్గుల
చెమరె కనులు యింక చెప్ప లేక
ముగ్గులెట్లు వచ్చె ముంగిలి యందున
పండరి పురవాన పాండురంగ! 44

తిరిగి తిరిగి తిరిగి తేరి పారగ జూడ
యడవి యందు జూచె నబ్బురముగ
పర్ణశాల యొకటి పరవశము ను జెంద
పండరి పురవాస పాండురంగ! 45

రంగ వల్లుల గని రంజిల్ల మనమును
ముగ్గురమ్మ లింక ముగ్గు లేయ
ముద్దు గుమ్మల గని మురిసి పోవగ నింక
పండరి పురవాస పాండురంగ! 46

ఎవ్వరెవరో నింక యెరుగంగ కోరియు
కతన మేమి యింక గాన లేక
కదిలె ముందు కింక కడు దీనముగ నింక
పండరిపురవాస పాండురంగ! 47

మధుర పరిమళంబు మందార వీచిక
యడవిలోన జూడ నద్భుతంబు
చూడ, జూడనింక చోద్యంబు లెన్నిరో
పండరి పురవాస పాండురంగ! 48

తీరునున్న ముగ్గు తేరిపారగ జూసి
ధైర్యము గొని యింక దాపు కేగె
తనివిదీర జూచి తన్మయత్వము జెందె
పండరి పురవాస పాండురంగ! 49

ముద్దు గుమ్మలగని ముచ్చట పడగను
పాడు బుద్ధి మనల పైకి వచ్చె
పట్టుకొనగ లేక ప్రాకు లాడె వేగ
పండరి పురవాస పాండురంగ! 50

తాకినంత యింక తరుణుల ముప్పర
మారాకు మవదె రూప, మహిమ చేత
అంతమైన రూపు నదృశ్యంబును గాగ
పండరి పురవాస పాండురంగ! 51

మంచి రూపు బోయి ముసి రూపమును బొంద
ముద్దుగారి పోయె మోహ మంత
కాళ్ళు లేక గూడ కడుపంత కామమా
పండరి పురవాస పాండు ంగ! 52

కనగ వారినింక గంగ యమున సర
స్వతులె నంచు తెలిసియు భావ మింతయు
వారి, శక్తి చేత వలదంచు వేడెదె
పండరి పుర వాస పాండురంగ! 53

తల్లి, దండ్రి నింక దలపక యున్నచో
కర్త మేది పోదు కాటి యందు
కండ భావరంబు కలనైన పోవునే
పండరి పురవాస పాండురంగ! 54

తల్లి, దండ్రి నింక తలచుచు మిగులంగ
యడవి యింత దిరిగె యాశ చేత
దోగుకుంటు పోవ దోషంబు పోవదే
పండరి పురవాస పాండురంగ! 55

తిరిగి, తిరిగి, తిరిగి తిండి తిప్పయు లేక
తులసి సొలసె మిగుల యాదమరచి
పూర్వ జన్మ కృతము పోవునే ఎట్లయిన
పండరి పురవాస పాండురంగ! 56

నిదుర లేచి నంత నెమ్మదిగ దిరిగె
మరల, మరల మరువ లేక
తల్లి, తండ్రి నింక తలచి, తలచి యింక
పండరి పురవాస పాండురంగ! 57

జాలి దలుప నింక జనులును లేరుగా
'దైవ' మొకటి దప్ప దారి లేదు
'దేవుడు' గలడంచు దెలియు ఘనము గాదె
పండరి పురవాస పాండురంగ! 58

కాన యింత దిరిగె కార్యము లేకను
దైవ ముండె నంచు తలచి తలచి
తపము జేసినట్లు తపియించె దేవుని
పండరి పురవాస పాండురంగ! 59

కాళ్ళు నొప్పి బుట్ట కన్నీరు గారగ
దేహమున్న డస్సె తిరిగి తిరిగి
నోరు నొవ్వ నింక నోరార బిలువంగ
పండరి పురవాస పాండురంగ! 60

అమ్మ, అమ్మ' యంచు ఆవురావురు మంచు
'కన్నులింక దిరిగి కండ్లు మూయ
పూర్వజన్మ కృతము 'పూలవాన' కురియ
పండరి పురవాస పాండురంగ! 61

పూలవాన గురియ పులకించి బోవగ
పర్ణశాల యొకటి ప్రక్కనుండ
దోగుచుంటు బోడ 'తోంచక' నేమియు
పండరి పురవాస పాండురంగ! 62

లోని కేగినంత లోగుట్టు తెలియదె
బయట నుండి జూడ భంగపాటె!
లోన నున్న నాని లోతుగ గాంచర
పడంరి పురవాస పాండురంగ! 63

తోలు గప్పి యున్న తూటు దేహ మిదిర!
బయట మాయ గాంచ బ్రతుకు జెల్లు?
యాత్మ నికను బట్ట యంతును దెలియదె
పండరి పురవాస పాండురంగ! 64

దేగుచుంటు బోడె దేహీ, దేహీ యనుచు
దాహమడిగె నింక దారి లేక
బయట నెవరి గనక బాలుడే లోనికి
పండరి పురవాస పాండురంగ! 65

లోన జూసినంత లోగుట్టు దెలియదె
తల్లి, దండ్రుల గన తల్లడిల్లె
కౌగిలించు కొనడె కన్నీరు గారగ
పండరి పురవాస పాండురంగ! 66

మాత, పితల దాక మరి గాగ కాళ్ళను
తల్లి దండ్రి శక్తి తనకు దెలిసె
పాద మంటి మరిక ప్రదక్షిణ సేయుడె
పండరి పురవాస పాండురంగ! 67

పాప మంత పోయె పులకరములు గను
తలి, దండ్రి సేవ దాను జేయు
కర్మ పక్వ మయ్యె కారణాంతంబుగ
పండరి పురవాస పాండురంగ! 68

తల్లి, దండ్రి కికను తగుసేవ జేయుగ
తల్లి, దండ్రి యొద్ద తాను యుండ
తల్లి దండ్రి కింక తక్క వేమిర నింక
పండరిపురవాస పాండురంగ! 69

తల్లి దండ్రుల విడి 'తా' నుండ గలడకో
తల్లి దండ్రి శక్తి తాను దెలియ!
తల్లి దండ్రి కింక దగ్గ యుండడె
పండరి పురవాస పాండురంగ! 70

తల్లి దండ్రి యాస దానిక దీర్చడె
తల్లి దండ్రి దివ్వె తాను బొందె
తల్లి దండ్రి ఋణము తానె మరిక దీర్చ
పండరి పుర వాస పాండురంగ! 71

తల్లి దండ్రి సేవ తప్పక చేయుచు
యతిని దేవతలను యాదరించె
తల్లి దండ్రి సేవ తధ్యమనియు చాటి
పండరి పుర వాస పాండురంగ! 72

తల్లి దండ్రి చేత ధన్యత చెందగ
పుండరీకు భక్తి పున్నె మవగ
"శ్రీహరి" పిలుపుయును చెవినింక సోకున?!
పండరి పురవాస పాండురంగ! 73

హరియు వచ్చి యింక యావాకిటను నిల్చి
"పుండరీక" యనుచు పొదిమి పిలువ
విఫలమయ్యె పిలుపు 'విపరీత' మికగాక
పండరి పురవాస పాండురంగ! 74

అలసి, సొలసి, నిలిచె యుచ్ఛ్రత నొందగ
'అగ' మంచు దెలిసె నంత దాక
'తల్లి దండ్రి' చెంత తానుంటి ననుచునూ
పండరి పురవాస పాండురంగ! 75

'ఇటుక' రాయి నిచ్చె 'యింతగ' నిలువ గ
'నడుము' చేతులుంచె నడువ లేక
'ఇకలు' డయ్యె నింక ఇటుకను నిలువగ
పండరి పురవాస పాండురంగ! 76

పగమె యంచు చాటె 'సంసార సంద్రము'
'నడుము' లోతె యంచు నవ్వి పలుక
దాట మంచు దెలిసె దారియు దెలియంగ
పండరి పురవాస పాండురంగ! 77

నేనయు 'హరి' నంచు నెమ్మదిని బిలువ
'కాచు' కొనగ జెప్పె 'కష్ట' మనక
'కన్నవారు' యింక కలత నిదురనుండ
పండరిపురవాస పాండురంగ! 78

భక్త దాసుడింక భక్తికి లొంగెడె
'యిటుక' మీదె యుండె యింపుగాను
వేచి యుండ లేదె వేద మూర్తియు గూడ
పండరి పురవాస పాండురంగ! 79

రుక్మిణింక వచ్చె రూపును మార్చియు
వెదకి, వెదకి యింక వేగిరముగ
ప్రక్క నింక నిలిచె పతి చెమట తుడవ
పండరి పుర వాస పాండురంగ! 80

తల్లి దండ్రి సేవ తదుపరి నింకనా
భక్త పుండరీకు బయటి కొచ్చె
హరిని జూసి యింక యడుగడె 'మన్నింపు'
పండరి పుర వాస పాండురంగ! 81

భక్తి యనగ నీదె భళిభళి యంచును
"మోక్ష" మిచ్చెదనని ముందుగాన
తల్లి దండ్రి కికను తా దెల్పి మరలెదన
పండరి పురవాస పాండురంగ! 82

చెప్పి రావదేల? చెప్పియే రావయ్య
చెప్పకుండ యెట్లు చేటుగాదె
తథ్యముగను జెప్పి ధన్యత చెందవె!
పండరి పురవాస పాండురంగ! 83

లోని కెళ్ళి జూడ లోనను గానక
తల్లడిల్లె మిగుల తనయుడింక
"శేష" చార్య దెలువ లోలోన కుములుచు
పండరి పురవాస పాండురంగ! 84

“వైకుంఠ” దిగుతేల లేచిరా యిక నీవు
“స్వర్గ” మింక వాసు చనగ లేదె
“మిగులు” నీకె యిక మురియుచు రావేల!
పండరి పురవాస పాండురంగ! 85

కలియుగమున నీవు కలకాల నిల్లగ
‘రూపు’ నందియుండు బుజావు పరుప
భక్తి శక్తి దెలిపి భక్తుల బ్రోచుచు
పండరిపురవాస పాండురంగ! 86

నీదు పేర యింక నిజపుర మొకటియు
వెలసియుండు నింక వేగిరముగ
భక్తులెల్ల మిగుల బహువరముల నొంద
పండరి పురవాస పాండురంగ! 87

“పండరి” పేరందు యుండ “పాండురంగడి” వేగ
“ఇటుక” మీద యుండ “యిఠలు” డవేగ
“రంగ, రంగ” యనగ రంజించు విభుడవే
పండరి పురవాస పాండురంగ! 88

పాదములను రెంటి పట్టియు గట్టిగ
నమ్మి యుండు వారి నమ్మకముగ
సాగరమును గూడ సరిదాటి జూపుచుయుండ
పండరి పురవాస పాండురంగ! 89

మూడు వరము లింక ముచ్చట గోరగ
ముద్దు గిచ్చె మరియు మురహారి యింక
యంత లీనమవడె యా'హరి' యందున
పండరి పురవాస పాండురంగ! 90

కొలుచు వారి కింక కొంగున బంగరే
పాండురంగ యనుచు పలవరింప
పలుకుచు డు సామి పంతము లేకను
పండరి పురవాస పాండురంగ! 91

బచ్చుకృష్ణ రావు భక్తితో గొలువంగ
భార్య గూడి యుండ బలు విధముల
పర్వులెత్తి రావె 'పవిత్ర తిరుపతికి'
పండరి పురవాస పాండురంగ! 92

తిరుపతి పురి జేర తిన్నగ నింకనూ
'యాతని' పనులకికను యధికుడవగ
'రంగ, రంగ' యనుచు రంగని గొలువడె
పండరిపురవాస పాండురంగ! 93

చిన్ననాటి నుండి చిరుభక్తి తోడనూ
'పాండురంగ' నికను బలు విధముల
గొలిచె, గురిగ నింక 'గుడి' నిక నిర్మింప
పండరి పురవాస పాండురంగ! 94

తల్లి దండ్రులింక దగు భక్తి నుండగ
కృష్ణ రావు గొలిచె గొప్పగాను
తిరుపతి పురి యందు తెంపుగ సతియుండ
పండరి పురవాస పాండురంగ! 95

పండరి పుర జనరె పట్టుగా నింకనూ
వర్ష వర్ష మునకు వగుసగాను
రెండు మూళ్లు మరియు రెప్ప పాటున నింక
పండరిపురవాస పాండురంగ! 96

ముదుసలి తనమందు ముచ్చట దీరగ
తిరుపతి పురి యందు తిన్నగాను
కట్టనెంచె గుడిని కనగ రంగ నచట
పండరి పురవాస పాండురంగ! 97

పటము తోడ నింక భజనలు చేయుచు
వీధులన్ని తిరిగి విరివిగాను
భార్యతోడ నింక బహు భక్తి చేతను
పండరి పురవాస పాండురంగ! 98

ధనము దొరుక నింక తగినంతగా నిక
స్థలము కొనడె నచట చాలినంత
గుడియు నలరె నచట గొప్పగా నికను
పండరి పురవాస పాండురంగ! 99

గుడిని గట్టి మిగుల గొప్పగ నింకనూ
విగ్రహముల కొరకును వెదకులాడె
తీరికింక లేక తెమల లేకను యింక
పండరి పురవాస పాండురంగ! 100

తెలిసి వచ్చెనింక తెమలక యుండగా
'పాండు, రఖుమ' ప్రతిమ పండరినిక
ఒక్క వంశజులెగ ఓర్పుతో పీయగా
పండరి పురవాస పాండురంగ! 101

కలవరింత గలిగె గనిపట్టు ప్రతిమల
కృష్ణరావు కింక కళల యందు
'జయపురపు' రాజు సేయింప నెంచగ
పండరి పురవాస పాండురంగ! 102

జయపురపు రాజు జయ రావునందున
గుడియు గట్ట నెంచె గురుతుగాను
ప్రతిమ జేయ దెల్పె పండరి శిల్పికి
పండరి పురవాస పాండురంగ! 103

పండరిపురి యందు ప్రతిమలు జేయగ
తత్సమయమునకు తథ్యముగను
నిలుప దలచె రాజు నిజముగను 'ప్రతిష్ట'
పండరి పుర వాస పాండురంగ! 104

'పాండురంగ' దెల్పె ప్రతిమల గొనిదెచ్చి
'పురిని' నిల్పు మయ్య 'పుణ్యమంత'
'నేను' లేని తోడు నిజముగ నీకను
పండరి పుర వాస పాండురంగ! 105

కలయు గుర్తు రాగా కన్నులు దెరువంగ
'పాండురంగ' యంచు 'పదుల' వార్లు
తలచి, తలచి యింక తన హృదయమును జెంద
పండరి పురవాస పాండురంగ! 106

దంపతు లిరువురిక దాపుకు జేరియు (పండరి)
'పాండురంగని' గని పరవశించి
ప్రొత్త దనము గొల్ప కోరిక దెల్పరే!
పండరి పురవాస పాండురంగ! 107

శిల్పి యొద్దకేగి జెప్పగ 'స్థపతికి'
'తిరుపతిపురి' నుండి తిర్ఢులేగ
'పాండురంగ' వెలిపె ప్రతిమల నాకీయ
పండరి పురవాస పాండురంగ! 108

ప్రతిమల గొని దెచ్చి పట్టుగ పురికిని
మేళ తాళములును మున్నుయింట
పురపు వీధులన్ని పూలతో నిండగ
పండరి పురవాస పాండురంగ! 109

'తిరుపతిపురి' యంత తిరునాళ్ళు జేయరే
'పండరి భజనలును' ప్రబలమవగ

పీడులన్ని మిగుల వింత శాంతులెగయు
పండరి పురవాస పాండురంగ! 110

'వ్యయ' నామవర్ష వైశాఖ బహుళమి
సప్తమి తిథి యందు సంభ్రమముగ
పాండు, రఖుడు లింగ ప్రతిష్ఠింప బడగ
పండరి పురవాస పాండురంగ! 111

బచ్చు దంపతులను పవిత్రులు గారొకో
పుండరీకు డీయ పుణ్యమింత
పుర ప్రజలను గూడ పుణ్యము పొందరే
పండరి పురవాస పాండురంగ! 112

'చిన్న మక్కెన' పురి చిన్నవాడను నేను
వ్రాసియుంటి నయ్య వరుస శతక
చేకొను మిక రంగ చిన్నగవున నింక
పండరి పురవాస పాండురంగ! 113

గుంటూరు మండలమున గుట్టుగా యుండెడి
గా మశివుల ననుగు కన్నవాడు
లక్ష్మీనారాయణుని లక్షణముగ బిల్వ
పండరి పురవాస పాండురంగ! 114

పాండురంగ శతక పఠనము జేయున
పాండురంగ డిచ్చు బహుళ సిరులు
రంగ రంగ యంచు రంగని కొలువగ
పండరి పురవాస పాండురంగ! 115

ఓం శ్రీ సిద్ధి విఘ్నేశ్వరాయనమః

# వేణుగోపాల శతకము

## రచన:- శతక కవి చి||ల||నా||శాస్త్రి

శ్రీకరముగ నిలువ చిరుదీపము వలె
సిరులు పొంగి పొరలె చిర్నగవున
చెంత జేరినంత చింతలు దీఱఁగ
వేణుగోప బాల వేగరార 1

అడవిగడ్డ దాట యల్లన నగుపడు
హంస (ల) దీవి యొకటి అనవాలు
వేణు గోప వెలసె వేడ్కతో నచటను
వేణుగోప బాల వేగరార 2

ఆకసంబు నుండి హంసల దీవిని
చూసినంత వింత చోద్యమలర
నిలచె నచట నింక నిప్వైరపడగము
వేణుగోప బాల వేగరార 3

కాకి హంస అయ్యె కలి యుగ మందున
సంగమంబునందు కానమాడ
కల్కి జనుల కింత కనువిప్పు కలుగగ
వేణుగోప బాల వేగరార 4

"గొల్లపూడి" వారు "కుప్ప" వారిని గూడి
కలసి చేయ షైరు కృష్ణ యందు
చేర సంగమంబు సంతసమున నింక
వేణుగోప బాల వేగరార ౫

గాలి వాన వీచ గొప్పగ మరికను
నావ తల్లడిల్లె నడువ లేక
తల్లడిల్లెవారు దిక్కుయుక్తిలేకను
వేణుగోప బాల వేగరార ౬

దిక్కు మొగము లేయ భయ భక్తులనిక
చేతు లెత్తి మ్రొక్కు చెంత జేర్చి
కనులు దెరువ నావ కదలక యుండదె
వేణుగోప బాల వేగరార 7

అల్లె నిలచి యుండె నంటియు దీపము
గోడనింక వాన గాలి కింక
నదురు బెదురు లేక నావయు నిలువగ
వేణుగోప బాల వేగరార 8

దీప గోడ నెక్కి తెంపుగ జూడగ
గాన బడియె నొక్క గ్రామ మొకట్టి
శిఖర మొకటి గనరె సూటిగ నచటను
వేణుగోప బాల వేగరార 9

చేతులెత్తి మ్రొక్కి శిఖరమునకును
వాన, గాలి తగ్గె వరుస గాను
తెప్పరిల్లనింక తొందరపడగను
వేణుగోప బాల వేగరార 10

చీకటి పడినంత చేయునది యు లేక
గమరి మునిరె తలపు కలత లింక
కనులు మూసిన త కదలదె నావయు
వేణుగోప బాల వేగరార! 11

కనులు దెరచి జూడ గన్పడె రేవుయు
నమ్మకముండె నిజములిన్ని
నావ నిలుప తరమె నిజముగ యచటను
వేణుగోప బాల వేగరార: 12

ఒడ్డునుండి జూడ యొకచోట నగుపడె
శిఖర మొకటి నింక చింత దీఱ
కనులు చెమరె మిగుల కలతయు దీరగ
వేణుగోప బాల వేగరార! 13

శిఖర దిశను గాంచి సూటిగ జేరగ
మట్టితోడ నింక మునిగి యుండ
మట్టినంత దీసె మర్మము లేకను
వేణుగోప బాల వేగరార! 14

పనులు జరిగె మిగుల పంతము తోడను
పట్టుబట్టి సేయ పనులు జరుగు
భక్తి గలిగి యుండ పనులు జరుగన
వేణుగోప బాల వేగరార! 15

మట్టినంత దీయ మరి గానుపించడె
మరుగునున్న యట్టి ముద్దు కృష్ణ
కృష్ణ కృష్ణ యనుచు కొలువగ నింకను
వేణుగోప బాల వేగరార! 16

చిన్ని కృష్ణ నిలచె చిరుహాసమునను
మాయ కృష్ణ నిలచె మర్మము గను
కృష్ణ మాయ దెలియ కాదువిక లేదుగ
వేణుగోప బాల వేగరార 17

కదలి నున్న వాడు కదలియు రాడొకో
పైన నున్న వాడు బరుగు నొచ్చె
చెంత నున్న వాడు చేర నిలువ డొకో
వేణుగోప బాల వేగరార 18

భక్తి కలిగినంత బలము యదేనుర
భక్తి కలుగ కలుగ బలముహెచ్చు
భక్తి లేక యున్న ఫలమెట్లుండురా
వేణుగోప బాల వేగరార 19

మాయలోక మిదిర మాసన చోరక
మాయనున్న వారి మలుపుద్రిప్పు
మాయలేక యున్న మర్మము లేమర
వేణుగోప బాల వేగరార 20

మురికినంత దీయ ముచ్చట దీరగ
ముద్దుకృష్ణు డుండె ముచ్చటింప
వెన్నదొంగ యనచు వెట్టిగ యరువగ
వేణుగోప బాల వేగరార 21

దొంగదొరికె నంచు దొరలంతనికను
వెన్నయింత దెచ్చి విన్నవింత
విన్నపాలు వినగ వేళయ నింకను
వేణుగోప బాల వేగరార 22

గోపురంబుగట్టి గోడలు గూలపె
యిపుడుగాని మరల నెపుడు గాని
కూలిపోవ కతన జెప్పగ నింకను
వేణుగోప బాల వేగరార 23

పాలపొంగు వోలె పొంగగ సంభ్రమము
కూడ జనులు యంత గుడిని జేర
ప్రాణదానమిచ్చి పాలన జేయగ
వేణుగోప బాల వేగరార 24

ఒక్కరోజు లోన యొనరుగ గట్టగ
గుడిని యచట నింక గొప్పలోను
దేవదూత లంత తధ్యము రారొకో
వేణుగోవ బాల వేగరార 25

కృష్ణవేణి కూడ కలువగ అబ్ధిని
సంద్ర సంగమంబు చోద్యమగును
తానమాడి నంత తరి యింతు రింకను
వేణుగోప బాల వేగరార 26

కోటిసురలు నిన్ను కొలువంగ వచ్చిరి
మాటలాడవేర మువ్వగోప
గోపబాలనీకు కోప మదేలరా
వేణుగోప బాల వేగరార 27

వేణునూది నంత వెర్రిగా రారొకో
వేలకొద్ది జనులు యూపుతోడ
ఆలమంద లవిగో "యంబ" యనినిలచె
వేణుగోప బాల వేగరార 28

చుట్టి చుట్టి కృష్ణ చుట్టియు తిరుగగ
చిన్నికృష్ణ నడుమ చిందులాడ
కళ్ళు తిరిగి నంత కిల కిల నవ్వడే
వేణుగోప బాల వేగరార 29

భక్తి కలుగ నింక బంధితు డతడేగ
భక్తి లేక యున్న ఫలము లేదు
భక్తి చేత నింక బందిని సేయగ
వేణుగోప బాల వేగరార 30

మూడుకోట్ల సురులు ముద్దుగ గట్టిగ
యొక్కదినము నందు యోర్మితోడ
గుడిని పూర్తి చేయరె గొప్పగా సురులము
వేణుగోప బాల వేగరార 31

మనిషి చూసినంత మాయము గాదొకో
గోపురంబు నింక గూలిపోయె
గోపురంబు లేక గుడియుంట చిత్రమే
వేణుగోప బాల వేగరార 32

ఎన్నిమార్లు గట్ట నదియును గూలదె
కతన మేది యెయ్య కృష్ణ యింక
మదిని కలత దీర్చ మరి మా భాగ్యమె
వేణుగోప బాల వేగరార 33

అదుగో చిన్నికృష్ణ యంచును జూడగ
చూసినటుల యుండి జూడకుండ
జాలి జూపు చుండు చెంతక చేరగ
వేణుగోప బాల వేగరార 34

అంతరంబు దెలియ యతఃకరణమేగ
ఆత్మ సాక్షిగాదె యందరకును
నిర్మల మనము నిక నిండుగ కొలువగ
వేణుగోప బాల వేగరార 35

అంతఃకరణ నిలుప యన్నిటి వదలియు
యంతరంబు దెలియ నంతకంత
యంతరంబు దెలియ నదియును జాలదె
వేణుగోప బాల వేగరార 36

వాసుదేవుడొచ్చె వరముల నీయగ
కోరుకొనుమ నింక కొండయంత
కొండ యంత గోర కొంచమే నదియును
వేణుగోప బాల వేగరార 37

కృష్ణకృష్ణ యంచు గోముగ బిలవగ
కర్మదొలగుచుండు కాశినైన
కర్మదొలిగినంత కరువును లేదురా
వేణుగోప బాల వేగరార 38

గోటితోడ నీవు కొండను నెత్తగ
గొల్లలంత జేరి క్రింద నుండ
సురలరాజు యింక సిగ్గుపడగ నింక
వేణుగోప బాల వేగరార 39

కోరికోరి వచ్చెకోరిక దీరగ
కూరు చుంటి నేమి కొంచెకృష్ణ
కోరకుండ నింక కోరిక దీర్చగ
వేణుగోప బాల వేగరార 40

బాటసారులింక బాధలు జెప్పగ
పాదమంటి నిన్ను ప్రస్తుతింప
ఫలమునీయకుండ పవళించ దగునెరా
వేణుగోప బాల వేగరార 41

వేద ఘోషలన్ని వినిపించ నికను
వేద మంత్రములను వినగ నింక
వేచియుండనేల వేదమూర్తియుగాగ
వేణుగోప బాల వేగరార 42

గొల్లలంత జేరి గొప్పగ గొలువగ
కోర్కెదీర్ప నికను కోరిరావె
కోరివచ్చి నంత కొరతయె లేదుగ
వేణుగోప బాల వేగరార 43

భక్తులంత జేరి బహు ముచ్చటగను
భజనజేయ మిగుల భక్తితోడ
పరవశించి యింక పవళింపగ నిక
వేణుగోప బాల వేగరార 44

పాలకడలి మీద పవళించు ప్రభువవే
మర్రియాకు మీద మసలువాడ
ఏగుదెంచ వేర యికనైన భువికి
వేణుగోప బాల వేగరార 45

దివిని వెలసి యున్న దివ్య పురుషుడేగ
భువికి వచ్చి నిలచె భువన రూపు
భారమంత మోయ ప్రభువును గాదొకో
వేణుగోప బాల వేగరార 46

అతిశయంబు గాదు యందరకి దెలుప
అంతరాత్మ యేర అసలు సాక్షి
యాత్మ తోడ గొలువ యమితా నందమె
వేణుగోపబాల వేగరార 47

బుధులు యెంత జేరె బూజలు సేయగ
విధులు నిర్వహించె విదితము గను
వారి వారి బనుల వేగమే జేయగ
వేణుగోపబాల వేగరార 48

దేవదేవుడొచ్చె దివినుండి భువికి
వేడుకొనగ నింక వేగరావె
వేడుకలు జరుపగ వేడ్కతోడ నింకను
వేణుగోపబాల వేగరార 49

వెర్రిగొల్లయేర వెన్నల దొంగయు
వేద వేద్యు డతడె వేదమతడె
విశ్వరూపు యతడె విశ్వము నేలగ
వేణుగోపబాల వేగరార 50

సాగరుండు మ్రొక్కె సాగిల బడియును
కృష్ణవేణి యింక గుడిని చుట్టి
మూడుకోట్ల సురలు ముచ్చటతొ గొలువగ
వేణుగోపబాల వేగరార 51

దైవమనగ నెవ్వ దైవత మెయ్యది
సాయమిచ్చువాడె సమయమునకు
తోటివారికింక తోడుగ నుండడె
వేణుగోపబాల వేగరార 52

ఆలమంద జూడ యాలకించు నతడు
గోగణముల ద్రోచు గొప్పవాడె
గోల గోల నిక గొల్లలు బిల్వగ
వేణుగోపబాల వేగరార 53

అయ్యవారలొచ్చె యర్చన సేయగ
యాలకించవేర యాదమరచి
స్వీకరించవేల చిర్నవుతోడను
వేణుగోపబాల వేగరార 54

పేదసాదలంత భయభక్తుల నిక
వేగవచ్చిరయ్య వేడ్క జూడ
వేలకొద్ది జనులు వినగను మహిమలు
వేణుగోపబాల వేగరార 55

చిన్నయడుగులేసి చిరుగజ్జెలతోడనూ
యందరిళ్ళకెళ్ళి యాదమరచి
ఊరివారి వెన్న యుట్టెక్కి తినగను
వేణుగోపబాల వేగరార 56

కోడలి పెదిమలకు కొద్దిగ రాయగ
మూతినున్న వెన్న ముందు జూసి
దుత్తకోడ యత్త దుముకగ పైకిని
వేణుగోపబాల వేగరార 57

మన్ను మ్రింగె నంచు మరి బలరాముడు
తల్లితోడ జెప్ప తొందర పడి
నోరు జూపమనగ నోటిని జూపగ
వేణుగోపబాల వేగరార 59

నోరు జూసి తల్లి నోరు మెదపకను
అచ్చెరువును జెందె యనుభవమున
లోన నున్న యన్ని లోకముల గనగ
వేణుగోప బాల వేగరార 59

మాయ పీడింనత మర్మము మరువగ
పాలు త్రాగగోర పట్టుబట్టి
కొంగు చాటు నుండి కొద్దిగ త్రాగగ
వేణుగోప బాల వేగరార 60

హంస దీవి నింక యడుగులు వేయగ
కాకి హంస యయ్యె కరుణవలన
కోరువారికింక కొంగున బంగరె
వేణుగోప బాల వేగరార 61

చేతనున్న వేణు చిన్నగ నూదగ
పశులంత జేరి ప్రక్కనుండ
ఆడిపాడి యుండ యది బృందావనమె
వేణుగోప బాల వేగరార 62

కృష్ణయష్టమొచ్చె కూడుకుని యింకను
కృష్ణుడొచ్చి నిలచె కోరినంత
కృష్ణయడుగులగని కోరుకొనరెయిక
వేణుగోప బాల వేగరార 63

ఒక్క చేత వెన్న నొకచే వేణువు
పట్టుకొనియు నింక పరుగులిడగ
పట్టువడునె కృష్ణ పంతము కొలదియు
వేణుగోప బాల వేగరార 64

ఒక్క యింటనుండు యొడుపుగ నింకను
యందరిళ్ళనుండు యందముగను
యూయలందు జూసి యూరుకొనరె నింక
వేణుగోపబాల వేగరార 65

మూతి ముడుచువారు ముచ్చట్ల వారును
చెప్పలేక యికను చెప్పువారు
కొంటెకృష్ణ గోల కారణమేమిర
వేణుగోపబాల వేగరార 66

గోరుముద్ద తినగ గోప్యమేమిర
వెన్నముద్దలోని వేదమేమి
పెరుగులోన యున్న ప్రతిభయు నేమిర
వేణుగోపబాల వేగరార 67

ఊరు యూరు నందు యుట్లను ఎగరవె
యుర్వియందు యింక యుచితరీతి
యుట్లు బట్టి జనులు యువ్విళ్ళు ఊరగ
వేణుగోపబాల వేగరార 68

ఉట్లపండుగింక వచ్చెగ ననుచును
యుట్లు బట్టనింక యూపుతోడ
వరుసగింక విలువ వంతుల వారిగ
వేణుగోపబాల వేగరార 69

వేణుగాన లోల వేడుక జూడరా
గానలోల కృష్ణ కదలిరార
చిన్ని కృష్ణ రార చేయూత నీయగ
వేణుగోపబాల వేగరార 70

వేయి యిచ్చినంత చింతలు దీరవే
పెదవి కదిపినంత ప్రేమ యుబుకు
మనసు యందు దలుప మరి రాకుండునే
వేణుగోపబాల వేగరార 71

ఆలమంద లవిగో యల్లరి సేయకు
గోప బాలురదిగో గోల యేల
వెన్నముద్ద లివిగో వెనుకగ నేలరా
వేణుగోపబాల వేగరార 72

ఇటునిటు నెటు జూడ యింపుగ గానమే
గానము విననింక గంతులేయు
గంత విప్పినంత గతమును దెలియదె
వేణుగోపబాల వేగరార 73

రక్ష రక్ష యనగ రక్షయు నీవయె
దేవ దేవ దేవ దేవ దేవ
కరుణ జూపరార కలియుగ మందున
వేణుగోపబాల వేగరార 74

కొమ్మ కొమ్మ నడుమ కోటి వెలుగులను
కనగ కనగ నింక కండ్లు చెమరు
కానలేక యున్న కన్నులు యేలరా
వేణుగోపబాల వేగరార 75

అందమైన గుడివి నందము నుండవే
సుందరుండు గాదె జూడనింక
ముందు ముందు జూడ ముద్దుగ నుండగ
వేణుగోపబాల వేగరార 76

కాళియ మద మణచిన ఘనుడ నీవెగ
ఆనమంద గాచు యాది దేవ
కలవరించితి గద కలగని నట్లుగ
వేణుగోపబాల వేగరార 77

చిన్నపి కృష్ణ పనులు చెప్పగ నలవియే
చిన్నికృష్ణ నింక చేరగలమె
బాలకృష్ణ జేర బహుదారు లవిగో
వేణుగోపబాల వేగరార 78

కడువలోని వెన్న కుడువగ నింకను
కుండలోని పాలు కాచుచుండ
ఉట్టినునూ పెరుగు యందగ నింకను
వేణుగోపబాల వేగరార 79

యెల్ల నల్ల నరగు యతివల యొద్దకు
మెల్ల మెల్ల నరుగ మర్మముగను
చల్ల చల్ల నరుగ చల్లని మనమున
వేణుగోపబాల వేగరార 80

యతులు గోరనింక నతులుగ నుండగ
పతియు నీవు గాదె పద్మనాభ
గొల్ల పడతులింక క్రీడలు సలుపగ
వేణుగోపబాల వేగరార 81

వలువలన్ని విప్పి యొడ్డునబెట్టియు
క్రీడలాడ నింక కొలను యందు
కొంటె బుద్ధి తోడ కోకల దాచగ
వేణుగోపబాల వేగరార 82

గోపబాలురంత గోవులగాయగ
గిరిని గీసినంత గీతదాట
గలదె దాటనింక గతులను దప్పవె
వేణుగోపబాల వేగరార 83

కృష్ణలీల దెలియ నింతకు ముందునే
కృష్ణమాయ దెలియ కలతయేల
కృష్ణ కృష్ణ యనగ కర్మము దొలగదె
వేణుగోపబాల వేగరార 84

తియ్యనయ్య పలుకు తేనెల సోనరె
నల్లనయ్య పిలుపు నందమేగ
చల్లనయ్య మాట చద్దిమూట గాగ
వేణుగోపబాల వేగరార 85

వేణులోలు మాట వేదంబుగాదొకో
వేణుగానమింక వినగరాదే
వేదసార మేర వేణువునూదగ
వేణుగోపబాల వేగరార 86

వేంకటేశుడుండె యొకవైపునింకను
నారసింహుడదుగొ నిక్కముగను
మరొకవైపు న్నదె మందహాసముతో
వేణుగోపబాల వేగరార 87

వేణుమాధవతడె వేదరూపుడతడె
వేణునాద మతడె వేదనుతుడె
వేదియతడెయైన వేల్పుయునతడేగ
వేణుగోపబాల వేగరార 88

పూలవానగురిసె పున్నమిరోజుల
వేదముల జదువరె వేదులంత
విద్దెలన్ని జూడ వేడుకలమరగ
వేణుగోప బాల వేగరార! 89

సంతునిచ్చుగాదె సత్యముబల్కగ
సిరులనిచ్చు నుండు చింతదీఱ
మేలుచేయుచుండు మరిమరి దలువగ
వేణుగోప బాల వేగరార! 90

వేణుదేవు గొల్వ వేకువనొత్తురు
వేణుదేవు జూడ వేగదెలియ
వేణుదేవు వినగ వినిపింపమొఱలను
వేణుగోప బాల వేగరార! 91

వేణుమాధవున్న వెఱపగ నేలరా
వేణుదేవుడున్న వెరపు యేల
వేణుగోపుడున్న వెతలును యుండునే
వేణుగోప బాల వేగరార! 92

వేణుగానమదిగో వినవింక రారాకో
వేణునాదమదిగో వినరె యింక
వేణుబోధవినగ వేగిరపడరేల
వేణుగోప బాల వేగరార! 93

వేణుమ్రోత వినరె విరివిగ నింకను
మాఘ మాసమందు ముచ్చటగను
పున్నమి దినమందు పున్నెము పొందగ
వేణుగోపబాల వేగరార 94

పేయి ర్మలుడుగు వేణునాదమినగ
జన్మతేత యుండు జగతియందు
ముక్తి కల్గుచుండు మూడుజగతుల దు
వేణుగోప బాల వేగరార! 95

కోరివచ్చిరయ్యా గోపాల బాలుడ
కోర్కెదీర్చరార గోపదేవ
కోరువారికింక కొంగున బంగరె
వేణుగోప బాల వేగరార! 96

రాజ్యలక్ష్మి యదిగో రమ్యముగ బిలిచె
రాజ్యలక్ష్మి వేచె రమణు కొరకు
రాజ్యలక్ష్మి బిలుప రావేల యిటకును
వేణుగోప బాల వేగరార! 97

మాఘమాసమొచ్చె పండుగ నింకను
పెద్దలంత జేరి పెండ్లిసేయ
నిశ్చయించిరయ్య నిర్మల మనమున
వేణుగోప బాల వేగరార! 98

మాఘ చతుర్దశియు మంచిదినమనియు
వేదవిద్యులంత వేగిర పడ
పెద్దలంత జేరి పెండ్లి బనులసేయు
వేణుగోపబాల వేగరార 99

పెండ్లిపిలుపురాగ భక్తులు జేరరే
సాగరుండు వీచె చల్లగాలి
వేంకాద్రిరారె వేడు జూడగ
వేణుగోప బాల వేగరార! 100

సాగరుండు పొంగె చక్క నింకను
కృష్ణవేణి మురిసె కొండయంత
ఘోషవాకలంత ఘొల్లను మదంగ
వేణుగోప బాల వేగరార! 101

హంస (అ) దీవి మిగుల యచ్చెరువందగ
దివ్విసీమ యింక తేజరిల్ల
ఆంధ్రదేశమంత యానందమొందగ
వేణుగోప బాల వేగరార! 102

దేవగణములన్ని దివ్యముమండవె
దేవదూతలంత దరిని జేరె
యష్టదిక్కులింక యానందమొందగ
వేణుగోపబాల వేగరార 103

గోగణములు రేపె గోధూళియింకను
గోపబాలురంత ఘొల్లుమనగ
గోరుముద్దలెట్ట కోపమేలర నింక
వేణుగోపబాల వేగరార 104

తులసి పూజసేసి తుల్సిమాతకు నింక
పూలమాలవేయ పొంగిపోవ
వేణునాథు న్వచె వధువుకొరకు నింక
వేణుగోపబాల వేగరార 105

కుంకుమార్చనలును గొప్పగ జరుగగ
రాజ్యలక్ష్మి న్వచె రమణుకొరకు
రమణు దొరికినంత రాజ్యము లేలర
వేణుగోవబాల వేగరార 106

వేణుగోప దేవ వేయమూడుముడులు
పరవశించె రాజు ప్రస్ఫుటముగను
కనులవిందుగాదె కన్నవారికికను
వేణుగోపబాల వేగరార 107

మేళతాళములను మారుమ్రోగగ నింక
దేవదుందుభులను దివ్యముగను
వేసెమూడుముళ్ళు వేణుగోపాలుడు
వేణుగోపబాల వేగరార 108

పెండ్లికూతు జూచి పరవశ్శుద్రొక్కరే
పెండ్లికొడుకు జూసి పరవసింప
పెండ్లికొచ్చువారె పెద్దలుగారొకో
వేణుగోపబాల వేగరార 109

వేలనోళ్ళపొగిడె వేణుగోపాలుని
పొగిడె రాజునిగని పొంగి పోవ
దంపతులనుగాంచి దండము లెట్టగ
వేణుగోపబాల వేగరార 110

దండమెట్ట నింక దయాజూపుచు నుండ
చేతులెత్తి మ్రొక్క చేరదీయు
తలుప తలుప నింక తరియింప జేయగ
వేణుగోపబాల వేగరార 111

చిన్నపుక్కెనపురి చిన్నవాడను యేసు
వ్రాసియుంటి నయ్య వేణుగోప
చేకోన కృతిగ నిక చేయెత్తి మ్రొక్కగ
వేణుగోపబాల వేగరార 112

వేణుగోపయాన వ్రాయగనెంచితి
చిన్న చరిత మొకటి తిన్నగాను
తప్పులున్న దిద్దదయచేత గోరెద
వేణుగోపబాల వేగరార 113

లక్ష్మియంచు బిల్వ లక్షణముగ దల్లి
నారాయణ యని యెను నాదుగురువు
శ్రీప్రియంచు బిలువ నంతసమేమురా
వేణుగోపబాల వేగరార 114

చదువువారి కింక సద్గతులునుగల్గు
విన్నవారికింక వేదనేల
కన్నవారికిక కలతలుదీరవె
వేణుగోపబాలం వేగరార 115

ఓం శ్రీ సిద్ధి విఘ్నేశ్వరాయనమః

# అయ్యప్ప శతకము

## రచనః— శతకకవి చి॥ల॥నా॥శాస్త్రి

శ్రీ హరిహర సుతుడవు నీవెగ
కువలయమున శబరిగిరిని కోర్కెలదీర్చన్
కరుణతో నిలువవె యచటను
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 1

అయ్యల కయ్యయు నీవెగ
ఆదర్శమునను యతివలను యలరింపంగాన్
వెలకొని యుండవె కోనల
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 2

ఆడుకొనంగను రావయ
మము శబరిగిరీశ నీవె మమ్మలరింపన్
శరణులు వేదమె వేగమె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 3

పులిపాలను మరి దెమ్మన
పులులను నిపలువె పురమున పురప్రజ జడియన్
తబ్బిబ్బులవదె దల్లియు
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 4

ఇటు నుండి యెనే విలువగ
ఎట నుండియొ బలకవె హరి వేగముతోడన్
సవరింపవె దీనుల హరి
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 5

ఈశ్వర శక్తియు నీవయె
శ్రీహరిశక్తియు గలిగియు శబరిగిరులలోన్
విలసిల్లవె తేజమునను
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 6

ఉత్కంఠమునను గొలవరె
కోర్కెల దీర్చవె కరుణను కొండలనడుమన్
ఉత్పాదములను దొలగగ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 7

ఊగాడుచు నుంటిమి యిల
దోగాడుచు నిక గిరులను దోబూచియన్నన్
ప్రాకృతము బ్రోవప్రాకరె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 8

ఋషులుందురందురు గిరుల
ఋషి యైన నీవెగ నిజముగ ఋషివరప్రముఖా
ఋషివలె నుండరె భక్తులు
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 9

ఎటుచూసిన నీరు-ఎఱు
ఎటునటు జూసిన వినబడు నెల్లరకును నీ
నామామృత గానంబును
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 10

ఏమూలల నీవుందువో
ఏకానలనైన నిన్ను ఎరుగను వశమే
ఏకోనల గనుపింతువో
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 11

ఐదుగురుగ గూడి వత్తురు
యానందముగ నినుజూడ యయ్యప్పయులై
యబ్బబ్బ యనరె గాంచగ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 12

ఒక్కరె గురువుగ నుందురు
ఒక్కొక్క గుంపును నడుపగ ఓరిమితోడన్
గురువులకు గురువు నీవయె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 13

ఓం శ్రీ స్వామి యశరణన
శరణము నిచ్చియు "యభయము" సన్నిధినిచ్చున్
స్వామిని శరణులు కోరరె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 14

ఔరా బాలకుడవుగను
బుట్టవె బ్రహ్మాండమును పాలనచేయన్
మార్చవె మనజుల మనముల
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 15

కానల కోనల నుండెడి
కూనవు నీవెగ నిజముగ కానలతేడా
మాకూనలా గాపాడవె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 16

కర్పూర హారతు లీ
యగ కమల పొరలుతొలగవె యెరుకయు లేకన్
కరుణింపవె నిక భక్తుల
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 17

ఖండ పరశువును బండల నుంచ
పంబళరాజును విధాత ప్రేరణ చేతన్
పెంచదె ప్రేమను నిన్నును
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 18

గతియును నీవయె మాకును
జగతిని బ్రతుకగ విహితము జేయుము నింకన్
తలపోయమె ననుదినమును
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 19

ఘనముగ గొలువరె బొగడుచు
కృతార్థులవరె యపార కృపయు గల్గన్
కోనల సాగరె నింకను
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 20

చరణముల దాకినంతనె
శరణము నీయడె మనకును శబరి మలయుడున్
జాగేలనా నిక గోరగ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 21

భవి శ్వేతను శోభింపవె
చలియును లేకను నడుపరె జనములు బొగడన్
చల్లగ దీవెన నీయుము
శ్రీ హరిహగ సుతుడ శరణు శబరినివాసా 22

యురమును గదలదె సాఫిగ
"వంబ"యని బయగుచు శబరిపర్వతమందున్
పావనుల జేయవె సాముల
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 23

జరజర పారదె పంబయు
జలకము లాడియును చనరె చరణముల వ్రాలన్
శరణుల విసగనె పొంగడె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 24

పెంకలు బగులుచు నుండును
దినరాత్రములనియులేక దిక్కులు మ్రోగన్
బదునెట్టాంబడి యందున
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 25

తాపుల్ దప్పియు యుండమె
జీవిని యుండవె గిరులను దప్పియు నీవున్
యాకలి దప్పుల దీర్చవె

శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 26
డబ్బులు లేకను సాములు
యిబ్బందులు పడుచునుండ యింపుగ ఈవే
అయ్యప్ప అనగ నీవయె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 27

ఢుండికి సోదరుడవేగా
షణ్ముఖునకు సోదరుడవె సత్యము వినియన్
విలసిల్లవె శబరిగిరుల
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 28

తథ్యమటూ నీయునికియు
తథ్యమయా నీదురూపు కాలియు యిలలోన్
తథ్యముగ యుండు యభయము
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 29

ధిమిత తక ధిమి త తతతో
ధిమిత తకధిమిత యనుచును తాళముశేయన్
తధిగిణతోం తోం యందువు
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 30

దరిజేర్చుము నీభక్తుల
దరియును నీవెగ సరియగు త్రోవన్ జూపన్
జీవుల రక్షణ జేయర
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 31

ధనమేలర నికమాకును
తపఃధనమె కలుగ తపముల తప్పకజేయన్
తపియించరె తపమూలకై
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 32

నందము కల్గుచు నుందును
ఆనందముతో మరికను యయ్యప్పవగన్
సుందరమూర్తిని కొలువరె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 33

పొంగుచు నుండను భక్తియు
పొందికనుండరె గిరులనోడెక్కెజనఅతోడన్
పొందరె కృపచే కరుణను
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 34

ఫలమున కాశింపక నిక
బెక్కుడు భక్తిని మదినిక పెంపొందింపన్
గాయదె ఫలమిక గిరుఁన్
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 35

బాంధవుడవు నిక నీవయె
బంధుగులము మేమె నీకు పలువిధములు గాన్
బంధన గారణ మీవయె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 36

భగవాన్ శరణం భగవతి
శరణం యంచును బిలబిల శరణుల జెప్పన్
భగవాన్ నగుపడు చుండడె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 37

మణిమాలను ధరియించియు
మణికంఠుడవై వెలియవె మలయము లందున్
మరిమాకు నిలవేల్పుగా
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 38

యాచకులమయ్యా మేమును
యాచింతమె నినుకరుణను యాదాస్తులకున్
యానము సేయుచు కాసల
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 39

రూపము గాదొకొ శక్తియు
నీరూపమె నిలచి యుండు. నిర్మల స్వప్నమున్
రూపము గాంచిన జాలుగ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 40

లక్ష్యము నీవేగ మాకును
లక్ష్యమవగ నీదుచూపు లవలేశమునన్
లబ్ధిని పొందరె భక్తులు
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 41

వందనము గొనుమ దేవర
మాకందరకును యభయము మన్నన నీవే
మంగళహారతి గైకొను
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 42

శరణు శరణు స్వామి శరణు
శరణము గోరమె గిరీశ సన్నిధిచేరన్
శరణము నీయవె ప్రేమను
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 43

షణ్ముఖుని సోదరుడవే
షోడశ కళలంగలిగిన శబరిగిరీశా
సతతము చింతన జేయుమె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 44

సంకుల సమరమున నుంటిని
సాయముసేయగ విరానసాగిక రా రా
సంశయమేలర నింకను
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 45

హఠమేలనయ్యా నీకును
హితమొదలిరా వదేల ప్రియమున నుండన్
యెండగనుండవె మాకును
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 46

క్షమింపుము మాపాతము
క్షణ క్షణము దలువమె దేవ శోభయు దీయన్
స్తోత్రము జేరగ వేగమె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 47

అయ్యప్ప యనగ చాలును
యయ్యా యయ్యా యను పరుగిడు నాత్రము తోడన్
అనిశము దలుపరె మదిలో
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 48

అడుకొనగ రావయ నిక
ఆలనపాలనము జేయర మరికలేకన్
ఆపద్బాంధవుడ వైనచో
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 49

ఇరుముడి తోడను వత్తురు
యింపుగ నిరుముడి యీయ యుద్వేగమునన్
నంబరమున నీవుండనె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 50

మనసేనుర కారణమును
మనసును నిలుపర మనమున ముదముగ నింతన్
మనసును మలచర రీతిగ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 51

ఆరాధింపగ భక్తితో
అమితంబుగా నిక యనన్య యారాటమునన్
నాశ్రయ మీయదె ప్రేమను
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 52

ఈశ్వర తనయుడ వీవెగ
హరిహర సుతుడుగ వెలయవె హాసముతోడన్
ధనువు శరములతో నుండవె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 53

మదగజమును వాహనముగ
గల్గియు కెంపుల వలువలు గట్టవె కార్మిన్
భూతము లణగగ ద్రొక్కవె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 54

అందము గలిగిన సుందర
కొలువమె పూర్ణా పుష్కళ కుడియెడ ముండన్
శాస్త్రావ య్యను నిలువగ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 55

ఉదుతా భక్తిని గొలువమె
ఊరూర నీకను వెలియవె ఊతమువీయన్
ఉజ్జ్వల శక్తియు నీవయె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 56

పందళరాజువు నీవెగ
పదిరెండువత్సరములు బ్రతికియునింతన్
మాదేవుడవై విరియవె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 57

తల్లిని మోదార్పగ నిత
తాపసిగమారి గిరులను తపమును చేయన్
కోవెల గట్టగ కోరవె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 58

దిక్పాలురు ఎనిమిది సం
దియు, నాలుగు వేదములును సేవకులై నన్
పదునెట్టాంబడి లోనివి
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 59

శాస్త్రములు రెండును జ్ఞా
నాజ్ఞానములును నవిద్య నిక విద్యగూడన్
పదునెట్టాంబడి పడుతేగ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 60

పదునెట్టాంబడి నెక్కగ
పులకింతురె ఒడలు మిగుల పరవశమొందన్
మనిషిని దేవుని జేయువె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 61

గళమున మాలను నల్లని
వలువలు ధరించి నహంతను విడువంగానె
మొదలిదె "మంగళ" రూపము
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 62

జీవములన్నియు నొకటిగ
దలచియు బ్రహ్మత్వమొంది తపమును జేయన్
కానల ఇరుముడి తోడను
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 63

ఉత్పలసాక్ష్యము దేవర
మాపాపములను సహింప మన్నింపదుగన్
ప్రసన్నసేయవె షణ్ముఖ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 64

పావన పంబయు యతిగో
స్నానముచేయగ చెడుగులు నమయింపగాన్
జ్యోతిగ దర్శనమిడవె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 65

కార్తికంబున మాలను
వేసియు మండల వ్రతమును వేడ్కను జేయన్
అయప్పగుబడు చుండడె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 66

కులమత భేదము లేకను
జాతియు భాషల ప్రసక్తి సూచన నైనన్
లేకనె కొల్వబడవె నిక
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 67

"వావరుసామిని" ముందుగ
కొలిచియు ప్రసాదములను గొనగను నింకన్
వావరుతోడను విలువదె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 68

రక్కసి మహిషియు తపమున
బ్రహ్మను మెప్పించి వరము పొందిన యంతన్
యింద్రాదుల హింసింపదె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 69

రక్కసి మహిషిని దునుమగ
అయ్యప్ప వెలసె హరిహరులకు యుభయంతున్
పాదముల దరిసె మహిషిని
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 70

శాపమువీడిన మహిషియు
లీలావతిగ నిక మారిలక్ష్యముతోడన్
చేకొనగోరదే సతిగను
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 71

దత్తాత్రేయగ నుండగ
సన్నిధినుండదె సపర్య జేయగ సతిగా
కామించ శాపమీయవె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 72

మహిషిగ మారగ దెల్పగ
మారు శాపము నీయదె మరి మనిషిగ బుట్టన్
నీ శాపవిమోచన సేయగ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 73

లీలావతి యును దెల్పగ
అయ్యప్పకు గలిగెపూర్వ యంహితమున్
సంకటమునుండె స్వామియు
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 74

మఖర (పు) సంక్రాంతి దినము
స " శరంకుత్తాళ్ " నడుమమ నాశరమున్నన్
యావత్సరంబు గాదనె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 75

బ్రహ్మచరియ మాచరణము
జేసెద ననుచును ప్రతినను జేయుటచేతన్
పెండ్లిని తప్పింప జూడవె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 76

సంక్రాంతి పుణ్యదినమున
కాంతమలై నుండి జ్యోతిగ నగుపడంగాన్
మాళిగైపురత్తమ్మవె గద
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 47

ఏసంవత్సరమున శరము
ఆ శరంకుత్తాళ్ న యందు లేకనుయున్నన్
చేకొని యెదనని దెల్పవె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 48

మాళిగైపురత్తమ్మయు నిక
తపమును జేయఁగ గజమును తరలియురాదే
లాభము లేదని పరలెగ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 49

మణిమాల యుంట జేతను
మణికంఠుడనియు పిలువరెౕమనమున నిలువన్
నేర్వరె శాస్త్రము లన్నియు
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 50

దేవతలను రక్షింపగ
దేవేంద్రుడు కట్టినిదె దేవాలయమున్
కాంతామలై శిఖరమునను
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 51

పీఠము నెత్తుగ నుండగ
పదునెనిమిది దేవతలును పడుకొని యుండన్
జ్ఞానపు పీఠము నెక్కవె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 52

మణికంఠా యను మొఱవిని
పులులనుగూడియు బిరబిర పురమును జేరన్
జ్ఞానము గలుగదె రాజుకు
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 83

పాపము మన్నించ యడుగ
రాజును రాజాజునికను రాజుగజేయన్
కోరవె మిక్కిలి ప్రీతిని
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 84

మరణించు నంతవరకును
దర్శనమిచ్చియు మరికను తదుపరి గూడన్
జన్మయులేకను గోరదె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 85

సురరాజు కట్టినట్లును
పదునెనిమిది మెట్లతోప పరవశమందన్
నిర్మింప గోరవె గుడియు
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 86

గణపతి షణ్ముఖ సోదరు
లకు ముందుగ సన్నిధానము ఏర్పరుపంగన్
మాళిగైపురత్తమ్మనుంచితివె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 87

వావరు కడుత్త కడురవ
సాములకు పడుల దిగువను సన్నిధులమరన్
కుంభాభిషేకము జరిగె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 88

కుంభాభిషేక తరుణము
న పరశురాముడు ముదముగను ప్రతిష్ఠింపన్
సురరాజును కోడుండడె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 89

తపమున నుండు సమయమున
దర్శనమును గోరువారు తప్పక గొనరే
బ్రహ్మచరియ వ్రతంబును
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 90

పులిపాల కొరకు సామియు
యిరుముడి తోడను యడవికి యేగిన విధమున్
యటులనె భక్తుల గోరదె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 91

మున్ముడి నుంచరె ముద్రకెం
కాయలు పూజాపరిమళ కర్పూరంబుల్
జందుగు వేసిన కాన్కలు
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 92

గణపతికి సూరకెంకాయ
యు పురత్తద్మృతు పసుపును యింకొక కాయన్
రెవికల గుడ్డను యుంచరె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 93

మరియొక టెంకాయను వే
సి ''శరంకుత్తి వ'' ఐగులగ సింక్షణ జేయున్
విడిమొగ మున్ముడి యనరే
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 94

పిన్నుడి యెందున యుంచరె
సాత్విక యాహారము నిక సమయోచితమున్
రెండుపూట యిరుముడవదె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 95

మకరపు సంక్రాంతి దినము
తిరువాభరణములను దెచ్చితప్పక యలరిం
పగ గోరవె రాజాపును
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 96

శరమును వదలగ నిలచిన
చోటను యాలయము గట్టచెప్పినయంతన్
యంతర్ధన మాయవె నిక
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 97

శరమును ఐదుగ మారగ
యైదు స్థలముల బడగను యాలయముల నికన్
నిర్మించె పాండ్యరాజును
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 98

తిరువాభరణముల శిరమున
దెచ్చియు సామిని యలంకృతునిగను జేయన్
మోక్షము నీయవె రాజుకు
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 99

ఎరిమేలిని బోయగ నిక
శాస్త్రా పుష్కలుల నాధు పూజింపబడదే
ఆర్యన్ కావున మరియును
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 100

బాలకు కళత్రు పులలో
అచ్చన్ కోవెలను వృద్ధునకు నిక శబరిన్
సన్యాసిని పూజింపరె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 101

తిరువాభరణముల పెట్టెల
కానలదాటగ భద్రముగ గొని తెచ్చుటలోన్
సాయము నీయది గాదటు
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 102

తిరువాభరణముల పెట్టెను
జూడగ తనువు పులకించు చుండదెనింతన్
తాకగ నిక ధన్యులవరె
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 103

ఆభరణాలంకృతునిగ
యయ్యాలకన్యాయు నగుబడు ఆనందముతోన్
ఆశీర్వదించ రాడే
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 104

ఈశ్వర నిద్యా శక్తియు
విష్ణు క్రియాశక్తి గలిసి వెలసె నికవిలన్
జ్ఞాన శకితి యగు సామిగ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 105

ఆశయు నీవమె మాకును
ఆశాపాశములు లేక యద్దరి జేర్చన్
ఆనందాశ్రువు రాలగ
శ్రీ హరిహార సుతుడ శరణు శబరినివాసా 106

మాలను ధరించి నంతను
మాయమవవె మాయ మోహములు నికలేకన్
మాయవచె దుర్గుణములు
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 107

శరణము గోరిన వారిని
సన్నిధి జేర్పునతడె నిక శంకయులేకన్
సర్వమతడె సన్నిధి జేరగ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 108

శరణు శరణు శరణ మయా
శరణము నీయుము శుభములు గలుగగ నెపుడున్
శరణములు జెప్పమె నింకను
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 109

కాంతిమలై నుండి వచ్చెడి
జ్యోతిని జూడగ కనులను చెదరవె నింకన్
ఆనందాశ్రువు రాలగ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 110

వ్రాసితి శతకము నొకటియు
చేకాను దేవర కరుణను చిర్నగవులతోన్
ప్రేమను బ్రోవగ గోరెద
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 111

చి॥ల॥సౌ॥ శాస్త్రిని చిన్మకె
స స్థిర వాసుడ శివులకు గలిగ్గియుంటిన్
భారద్వాజస గోత్రుడ
శ్రీ హరిహర సుతుడ శరణు శబరినివాసా 112

ఓం శ్రీ సిద్ధి విఘ్నేశ్వరాయనమః

# ఆంజనేయ శతకము

## రచనః— శతక కవి చి॥ల॥నా॥శాస్త్రి

శ్రీ పవన సుతుడును చినమక్కనను నిల్వ
చిన్నిగట్టుమీద చింత దీర్చ
"ఆంజనేయు" సేవ అమృతభాండమె కాగ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ 1

శివసదాశివుడు చిత్తమెట్టియు వింక
స్వామి నింక గొలువ సాటిలేక
స్వర్గమికను జేరె సాధించి భక్తితో
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ 2

భ్రమిదలింక వెలుగ ప్రముఖమై యుండగ
భక్తి భావమింక ప్రస్ఫురింప
బాధ వేగమందు బాధలే తొలంగగ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 3

అంజని సుతుడతడె ఆంజనేయుడతడె
వాయునందుడింక వరసుతుడేగ
కోరి నమ్మి గొల్వ కోరిక నీడేర్చు
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 4

చెర్వునిండ నీరు చేరగ నిండుగా
గట్టు తెగగ నింక పట్టు సడలి
గుంట నున్న యూరు గునగున మునుగునా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 5

పెద్దలంత గూడి పెద్దమాటలు దెల్ప
భక్తి లేక యింక ఫలము యేది
ప్రేమ తోడ బల్కి సిన్నమాటలు గూడ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 6

నీట మునుగనింక నీతె చక్కనగునా
సాము జేసి యింక సాయపడగ
మదిని సామినింక మరచునా ఎప్పుడైన
చిన మక్కెన పురి చిన్న హనుమ! 7

విప్రులు మిగులగూడి విప్ర వీగగ నింక
ఫలము ఏమి యింక భక్తి లేక
మంత్రి క్రింద గూడి మాయమాటలు ఏల
చిన్న మక్కెనపురి చిన్న హనుమ! 8

అసురలంత జచ్చె అగక్షణమునె నింక
సూక్ష్మ బుద్ధి యుంచు సూగలు పొగడ
పొగడినంక మిగుల పొంగగ మిగులుగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 9

ఊరుకొక్క గుడియు నుమ్మడి నుండగా
అత్త పోరులాగ వనిత పోరె
ఊరు సామ్మ్రతినగ నురుకురికియు
చిన్న మక్కెనపురి చిన్న హనుమ! 10

ఉసురుయుండు వరకె నూపిరాడుచు నుండు
ఉసురు పోయినంత నూపిరేది?!
ఊపిరున్న వరకె ఉడుత భక్తిని జూత
చిన్న మక్కెనపురి చిన్న హనుమ! 11

పానకము, పడపప్పు వట్టుగ నుంచియు
దివ్వెనెట్టి మిగుల దీపముంచి
భక్తితోడ నింక పాదము లంటగ
చిన్న మక్కెన పురి చిన్న హనుమ! 12

చిట్ట చీకటందు చిరు దీపమతడేగ
నిండుకొల్వు నందు నేర్పరతడే
లంక నింక దాట లవలేశమును నింక
చిన్న మక్కెనపురి చిన్న హనుమ! 13

ఉదయమింక లేచి ఉను..ను నిల్పగా
వేడుకొనుము నతని వేడ్కతోడ
ఉదయ రాగ మింక నూపిరి పోయగా
చిన్న మక్కెనపురి చిన్న హనుమ! 14

కొదువ ఏది మనకు కొండంత అండగా
ఆంజనేయుడుండ నాపద లేదు
ఆదుకొనగ నతడె ఆదరింప నతడె
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 15

అంజలి ఘటించి ఆంజనేయుని మ్రొక్క
ఆశీసులిక నిచ్చు అప్పుడతడె
మనసు నకదు దల్ప మరి పాయములు రాగ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 16

భక్తి కుండు పట్టు భక్తికి నేదిరా!
ముక్తి సాధన మిక భక్తి యేగ
భక్తి లేక యున్న పరమ పూజ్యములుగాగ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 17

ఆశ దీరు చుండు ఆశను జంపగా
కొసరి కొసరి తినగ కొసరు ఏది?
కొసరి నంత దీరునా కొండంత ఆశయు
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 18

ఊసురుయున్నపుడె నుపకార మిక సేయు
పేరు నిచ్చి పోడె పెద్దగాను
ఉసురు పోయినంత ఊరేగ ఫలమేమి?
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 19

తనకు పొదుపు యింక తనవారికి మదుపు
ఊరికింత మదుపు 'ఉర్వి' మలుపు
ఊర్లు శాంతియుండ ఉర్వి శాంతియు జెందు
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 20

కోట్లపడగలెత్తి కోరినా దొరకునా
శాంతి, సుఖము లింక శాంతి జెంద
జీవకోటికింక చేయరా సేవయు
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ 21

సేవయందు మిగుల చిత్తము బెట్టగ
కాటి చీకటింక కదలి పోవు
చిమ్మ చీకటందు చిరుదీపమును కాగ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 22

ప్రేమ,భక్తి కింక భేదము లేదుగా
ప్రేమ తోడనింక పిలువగాను
పలుక వేర సామి పలుమారు పిలువగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 23

ఆంజనేయుడనుగొ హనుమంతుడనుగొ
మారుతి తనయుండు మహిమ జూపు
వాయునందనుడట వనరుగ భావింప
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 24

రామభక్తుడతడె రణమున బావింప
రామ రాజ్యమేల రాముడేగ
రామరక్ష మిగుల రంజిల్లుచును యుండ
చిన్ని మక్కెనపురి చిన్ని హనుమ! 25

ముత్తయిదువలకును ముచ్చట దీరగా
విధవలకును గూడ వింతగొలుప
పిల్లలకును నింక బెద్దగా నుండగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 26

పాగునీటికొరకు సాగిలబడి నింక
నీరుపాగుచుండ నిర్మలముగ
నీరుపారుచుండ నిలబడి పండగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 27

అరువు బుద్ధియింక తరుగ చేయునుగాదె
పాడుబుద్ధి మాని బ్రతుకుమింక
అరువు, అరువు యంచు అపురాత్రురు మననేల
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 28

ఉదయ కిరణములను ఉజ్వల శక్తితో
తగులనింక మిగుల తన్మయంబె
పాదమంటునింక పాతకములు బోవ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 29

భక్తులంత మిగుల భక్తితో గొలువంగ
భక్తి భావమింక ప్రబలమవగ
ఆంజనేయుభక్తి ఆదర్శమును గాగ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 30

గాలివాన రాగ గడగడలాడగ
వెళ్ళిచూడ లోన వేడిగల్గ
దీని కతన మింక తెలియంగవశమా నే!
చిన్న మక్కెనపురి చిన్న హనుమ! 31

గుడిని చుట్టు చుంద్రదు కూడికూడి మిగుల
గుడిని చుట్టినంత గుత్తు దెలియు
గురుతు దెలిసినంత కోర్కెలె దీరగా
చిన్న మక్కెనపురి చిన్న హనుమ! 32

ఆకుపూజ సేయు ఆశ దీరుచునుండు
కోరి గొల్చినంత కొరత దీరు
కోరు 'హనుమ' నింక కొద్దిగ నేమైన
చిన్న మక్కెన పురి చిన్న హనుమ! 33

పసుపు, కుంకుమలతో పచ్చగ పూసియు
గడపదాటనింక గండు లేదు
చేతినందివచ్చి చేయూత నీయగా
చిన్న మక్కెనపురి చిన్న హనుమ! 34

గుడిని జుట్టునింక గుంపులతోడనూ
భజన చేయుచేయు భక్తితోడ
తోడు నీడ నతడె తోడుగనుండగ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 35

గలగలమని చెరువు కళకళలాడగా
బిలబిలమని నీకు పిల్లలెగుర
భక్తిభావమింక పెరుగగ మిన్నగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 36

గుడియెగురుతుండగ గురిగను జూడగా
ధ్వజస్తంభమింక దాటగాను
సకలజనులకును సంధియు గూర్చగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 37

స్వామిసేవ జేయు సాన్నిధ్యమందున
మదిని మెరయు సామి మర్మముగను
మర్మమింక దెలియు మరియేమి లోటురా
చిన మక్కెన పురి చిన్ని హనుమ! 38

ఉగ్రరూపమింక ఉగ్రముగ నుండగా
సాధురూపమింక చల్లగుండ
చేతులెత్తి మ్రొక్క శిపుడగుబడుచుండ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 39

అదుగో, అల్లదుగో ఆంజనేయుడదుగో
అడుగుమింక నతని ఆదరించి
అడగకుండ నింక 'అమ్మయు' నిచ్చునా
చిన్న మక్కెన్పురి చిన్ని హనుమ! 40

సంజీవినిక తేగ సాధనతోనిక
స్వార్థరహిత భక్తి స్వామిభక్తి
'రామదాసు' భక్తి 'రామశక్తి'నే దాటు
చిన్న మక్కెన్పురి చిన్ని హనుమ! 41

పొగడ,పొగడ మిగుల పుష్కలముగ నిక
దాటలేదే లంక తక్షణమిక
సీతజాడ దెలియ చిత్రమెట్లుయగునో
చిన్న మక్కెన్పురి చిన్ని హనుమ! 42

చెలువునీటికెళ్ళి చేయెత్తి మ్రొక్కగా
చిన్నిదండ పెంకటి చెమ్మగిల్ల
చిన్నకొంబు స్రరు చెదరగ నింకనూ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 43

చెవులుపట్టియింక చిన్ని గుంజిలు దీయ
రామ-రామ-యనగ రామ జపము
చెవులబట్టి వినగ చేయూతనీయగా
చిన్న మక్కెన్పురి చిన్ని హనుమ! 44

ఒక్కసారి బిలువ వశగ నుండనూ
రెండుమార్లు బిలువ రెప్పలాడ
మూడుమార్లు బిలువ ముచ్చట దీరగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 45

అంజని సుతు దల్ప ఆర్భాటమేలరా
అంజలించి మిగుల హారతీయ
చాలునదియె యింక సార్థకతను జూప
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 46

నూనెదీపముంచ నోములే పండగ
నేతిదీపముంచ నిమురు వేయు
దీపమందె నింక దేవునిగాంచగ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 47

భూతప్రేతములను భూస్థాపితము గాగ
మోసకారులంత మోసపోవ
మంచిచెడులనడుమ మరి భేదము దెలియ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 48

నమ్మియుంటిమయ్య నల్గురిక దెల్పి
మహిమలెన్నొ నింక మరిక చెప్పి
ఆదుకొనగరాడె ఆంజనేయుడనగ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 49

రామచరిత జెప్ప రయమ్మున వచ్చుగా
సీతపలుకు వినగ చిలిపినవ్వ
రామమాట నింక రతనాల బాటవ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 50

సంస్కరించుచుండ సాష్టాంగపడగనూ
చేతులెత్తి మ్రొక్క చేరుకొనును
చూచువారలకును చోద్యంబుగాగను
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ 51

ఆర్తనాదమవగ ఆదుకొనుచు నుండు
కేలుమొడ్చి నింక కేకవేయ
అభయహస్తమిచ్చి అండదయి నుండగ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 52

రామబంటు యింక రఘుసేవకుడు గాదె
నమ్మి కొలిచె నింక నమ్మకముగ
నమ్మి కొలువ, 'పిలచి' నడిపించు నావనూ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 53

'పుట్టు' నుండి మిగుల పురుషుడేగ
వజ్రశరీరమవదె వజ్రము చేత
వరము లంది యికను వరపుత్రుడవగనూ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 54

మ్రొక్కు మ్రొక్కినంత మ్రొక్కు దీర్చుచునుండ
దిక్కు ఏదియనగ దిశను జూప
రక్ష రక్షయనగ రక్షించ మిగులగా
చిన్న మక్కెనపురి చిన్న హనుమ! 55

చిన్నతనము నందె చిలిపి చేష్టల జేసి
పెద్దయపుడు జేయు పెద్దపనుల
పిన్న పెద్దలకిల పెద్దగ నుండగా
చిన్న మక్కెనపురి చిన్న హనుమ! 56

రాము కొరకు బుట్టి రామబంటుడు గాగ
రామ నామ మింక రసము గాగ
రామ మహిమ దెలియ రమ్మని బిలువగా
చిన్న మక్కెనపురి చిన్న హనుమ! 57

ఈశ్వరాంశ గాగ ఈశ్వరుడు యతడె
బాహుబలుడుగాగ బహుళశక్తి
బ్రహ్మచారిగాగ బ్రహ్మమూర్తి యతడె
చిన్న మక్కెన పురి చిన్న హనుమ! 58

ముకుళిత కరములను మోకాటమునకు గుర్తు
ముకుళి హస్త మింక ముక్తి సీమ
ముకుళి హస్తములతో ముందుగ మ్రొక్కగ
చిన్న మక్కెన్నపురి చిన్న హనుమ! 59

పంచరంగులనిక పట్టుగ నేసియు
పట్టుపంచె గట్టి పదము పాడి
పట్టు విడువ కింక పట్టుగ ప్రార్థింప
చిన్ని మక్కెనపురి చిన్ని హనుమ! 60

తమలపాకు తోడ తప్పక సర్చింప
తరుణమిదియె నయ్యా తప్పకుండ
ఆకుపూజ చేయ ఆశల దీర్చగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 61

సేవ చేయుచేయు చింత దీరుచు నుండ
మనసునింక నిలుప మహిమ జూపు
ఆత్మశక్తి కన్నా అధికము పదయా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 62

రఘు, సుగ్రీవులకును రాణించి సేవయు
హనుమ జేయ మిగుల అబ్బురంబె!
నరుల, వానరులకు నడుమ సంధిని గూర్చు
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 63

లంక నింక దాటి లంకేశునింగాంచె
సీత జాడ దెలిసె చిటికెలోన
ఆనవాలు దెచ్చి ఆత్మ రూపునకీయ
చిన్న మక్కెనప్పు రి చిన్ని హనుమ! 64

రామ శరముల నుండి రక్తమె కారగా
హనుమ గుండె చెదర అంతులేక
సీత కథను వినగ చింతిల మిగులుగా
చిన్న మక్కనపురి చిన్ని హనుమ! 65

సంధి చేయగోరి సాగగ ముందుకు
రావణుండు గోర రణము నింక
ఎవరి కర్త కింక వారె కర్తలు గాగ
చిన్న మక్కనపురి చిన్న హనుమ! 66

రామ చరితమింక రమ్యముగ జదువ
హనుమ వ్రాలుచుండు నచ్చటింక
హనుమ నింక జూడ అనుసరణీయమే
చిన్నమక్కనపురి చిన్న హనుమ! 67

“హనుమ చాలిస” నిక ఆడ మరచి జద్వ
‘హనుమ’ ఆడుచుండు అంతులేక
హారతీయ నింక అనుభూతియును కాగ
చిన్న మక్కన పురి చిన్న హనుమ! 68

శత్రువు లేక జేయు సపరివార సేవచే
వంతు కలుగ నింక వంశయుంబె
సర్వసేవ యింక సామసేవయె గాగ
చిన్న మక్కనపురి చిన్న హనుమ! 69

తోక మూక తోక తుదకు వారధి గట్టి
స్వామి భక్తి జాట సాత్వికముగ
వారధి నిక దాటి వశపర్చుకొన లంక
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 70

వాలమునిక నెత్తు వంటి చేతిని భీమ
రెండు చేతలనిక రెండు రెట్ల
హనుమ నింక వేడ ఆలింగనము సేయ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 71

తులసి దాము వేడ తుదకిక హనుమనూ
చూపుగోరవాని సూక్ష్మముగను
జూప 'రాము' నింక సూక్ష్మత దెల్పియు
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 72

సీత లేచి తరిని చెరియొక కాలును
హనుమ, లఖమలకును అందజేసి
సేవజేయుగోర శ్రీరామ చంద్రుడూ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 73

శివుడు కోతినింక శ్రీరామునకు సీతకు
పెద్దయగు వరకును పెంచి పెంచి
'సుగ్రీవు' నొద్ద చేయుచుండ గోర 'సేవ'
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 74

సీతనింక వెదుక చిట్టడవుల దూరి
చిత్రకూట మింక జేర వేగ
హనుమ గలియ వారి అమృతంబునుగాగ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 75

అంబుధీ నిక దాట అడ్డుపడగ 'సురస'
నోటినుండి బోవ నోరు విప్ప
'సింహిక' నిక జంప సింహనాదము జేసి
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 76

లంక నింక జేరే 'లంకిణి' నొప్పించి
సీత జాడ దెలియ చిటికెలోన
లంక నింక గాల్చి లంఘించి మిగులుగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 77

ఉసురు బాయనింక ఉరిపోను కొన తల్ప
రామ కథను జెప్ప రమ్యముగను
హనుమ' అనవాలు అమ్మకునీయగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 78

సీత మనము నందు చిరుదివ్వె వెలుగగా
అహితుడు' అమరుడయిన అమ్మ యింక
సీత పాదము కడ చిందులాడ మిగుల
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 79

పండ్లు తినగ నింక ఫలములల కోయగా
రాక్షసాధమములు రక్కసింక
వృక్షములను విరచి వ్రుసుకొలె తీయగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 80

మంత్రుల పుత్రులనిక మట్టును బెట్టగా
'జంబుమాలిని' నిక చంపగాను
పంచసేనపతుల పంపగ "ప్రైకిని"
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 81

అక్షయ పుత్రు నింక అర్పణమును జేయ
ఇంద్రజిత్తు యింక యిరుకునపడ
బ్రహ్మ అస్త్రిమునకు బద్ధుడు కాగనూ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 82

హితము జెప్ప హనుమ యికిలించి దశకంఠు
ఎదురు బదులు బల్కి హీన పరచి
తోక కింక నిప్పు తొందరగను బెట్ట
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 83

ఇంటి కొక్క రవ్వ యింపుగ నంటించి
లంక యంత కాల్చె లావు చేత
విభీషణుడి గృహము విడిచియు నింకనూ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 84

గుర్తు తెన్నో జెప్పి గురిగను హనుమకూ
'చూడమణిని' యిచ్చె చోద్యముల న
ఆ. వాళ్ళు ఎన్నో అంతులేకను డెల్ప
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! ౭౫

సీత దర్శనంబు చింతయు దీర్చగా
పాదమంట నిక పరవశించె
మాటలాడినంత మనసె వికసితమవ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! ౭6

ఆనవాలు జూప ఆలింగనము చేసి
హత్తుకొనగ రాము అక్కు నింక
"హనుమ"! యింక నీవు ఆత్మీయుడనగనూ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! ౭7

వారిధి నిక గట్టె వానర దండుతో
కొండ గుట్ట లేయ గొప్పగాను
సంద్రమింక దాట సాహసించి యికను
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! ౭౮

వాయువేగ శాలి వనరాశి ధీశాలి
అగ్నియంత కలుగ అమిత శక్తి
రావణాధములను రణమున జంపగ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! ౭౯

బ్రహ్మదత్తమైన బాణము విసరగా
మూర్ఛ చెంద లఖను ముచ్చెమటల
హనుమ గ్రుద్దు గ్రుద్ద అరవ రావణుడిక
చిన్ని మక్కెనపురి చిన్ని హనుమ! 90

హనుమతి లేప 'లఖను' అద్భుత సేవచే
రక్కసులను దునిమె రాశులవలె
హనుమ భుజము లెక్క ఆరామ లఖనులూ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 91

బ్రహ్మ అస్త్రమింక పడునుగ వదలగ
'ఇంద్రజిత్తు' మిగుల 'ఏత్తు' తోడ
మూర్ఛ జెంద లఖను మోహమున వాడగ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 92

సంజీవగిరి నింక శక్తితో తేగనూ
లక్ష్మణుడు లేవ లక్షణముగ
హనుమ శక్తి దెలిసి ఆశ్చర్యమొందగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 93

"కాలనేమి" నింక 'కాలుని' కడ కంప
"ధన్యమాలి" నింక ధన్యజేయ
భగణాదులింక పరిచయమవగనూ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 94

తనదు శక్తి గాదు తన సామి శక్తియే
'రామపాద' మింక రక్ష నిచ్చు
నంచు 'హనుమ' దెల్ప ఆనందమును గల్గ
చిన్న మక్కెనపురి చిన్న హనుమ! 95

హనుమ లంక దాట అతివేగము గను
'చేప' నోటి యందు చెమట పడగ
'మకరధ్వజుడు' బుట్ట మరి రక్కసులు బెంచ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 96

అన్న, దమ్ముల నిక అహి రావణుడు దాచ
హనుమ ఘగి నటకు అతని దునిమి
'మకరధ్వజు'ని కిక మరి రాజ్య మీయగా
చిన్న మక్కెనపురి చిన్నిహనుమ! 97

'పవన' సుతుని వలన పట్టాభిషేకమూ
విభిషణునకు జరగ వింత యౌనే
హనుమ కరుణ దెలియ అమిత భక్తి కలుగ
చిన మక్కెన పురి చిన్ని హనుమ! 98

హనుమ నింక గోర ఆ రామ చంద్రుడూ
'సీత' కింక దెల్పి చెచ్చెర వేగ
హనుమ శక్తి దెలియ ఆనంద మందగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 99

హనుమకీయ సీత ఆశీసుల నికను
సీత బొగడ నింక చిత్రము యానే
పొగడ 'మాత' యింక పొంగగ హనుమయా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 100

రామ లఖను సీతా రమణీయ బహుమతుల
సేవ జేయ నింక సేద దీర
రామ భక్త మనము రంజిల్లగా నిక
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 101

హారమీయ సీత ఆంజనేయునకును
'పళ్ళ' తోడ కోరికి పాడు జేయ
కతనమికక జరుగ కడు శాతిన్యముగను
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 102

రామ, సీత, లఖను రాళ్ళలోనను పరి
ఒక్క రాయి నైన ఓపరు గాను
వాగు లేని రాళ్ళు 'వట్టి' రాళ్ళే గదా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 103

చూడ గలరె వారి చోద్యము లేకను?
ఎచట నైన గాని ఎప్పుడైన
అడుగ విభీషణుడును ఆత్రముగా నిక
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 104

రామభక్తి యుండ రాముడచట యుండ
రామనామమేగ రమ్యమంబు
రాము లేని రాయి రత్నమెట్లగునది?!
చిన్న మక్కినపురి చిన్ని హనుమ! 105

గుండె నింక చీల్చి గుర్తు చెప్పగా!
"హనుమ" భక్తికింక అబ్బురపడి
రామ, సీత లక్ష్మణు రాతి గుండెను జూడ
చిన్న మక్కినపురి చిన్న హనుమ! 106

పడిన మగుదులికను వనరుగ గూడియు
రామ'సేవ' నుండి రయముమునింక
ఆత్రుత నిక జెంద హనుమను పదలింప
చిన్న మక్కినపురి చిన్న హనుమ! 107

ఆంజనేయు సేవ ఆదికాంతగ సేవె
హనుమ కుండ భక్తి అమిత శక్తి
'హనుమ' లేక యున్న ఆ రాము డుండునే
చిన్న మక్కినపురి చిన్న హనుమ! 108

పట్టి నొకటి జేసి పట్టుదలతో నిక
హనుమ నింక మిగుల హడల గొట్ట
'రాజముద్ర' వేయ రాజనభను నింక
చిన్న మక్కినపురి చిన్న హనుమ! 109

ఏమి మిగిలి యుండు యింక యని దలప
'అపలింత' సేవ నుమ కియు

'చిటికె'ల పనికిక చిన్న ముద్రను వేయ
చిన్న మక్కానపురి చిన్ని హనుమ! 110

రామ సంతకముతో రాజముద్రను వేయ
వదిన మరుదులింక వహ్వా యనగ
'సేవ' జేసి హనుమ చిటికెలు వేయుచూ
చిన్న మక్కానపురి చిన్ని హనుమ! 111

హనుమా కూరుచుండ ఆసీనుడై యింక
రామునెదుట నింక రక్తిగట్ట
సీతగోరి మిగుల చిగి ఏకాంతము నిక
చిన్న మక్కానపురి చిన్ని హనుమ! 112

హనుమ నెక్కి నింక అటక మీదకు నింక
ధ్యానమందు యుండ తపము వలన
'చిటికె' లాగకుండ చిటికెలె జేయగా
చిన్న మక్కానపురి చిన్ని హనుమ! 113

నోరు మూత పడక నోరు తెరచి యుండ
అందరింక జూసి అదిరిపడగ
గురువు కింక దెలియ గుర్తించె నాపద
చిన్న మక్కానపురి చిన్ని హనుమ! 114

అందరు నటు చూడ 'హనుమ' ఏడంచునా?!
గురుదేవులనడుగ నింక 'గుడ్లు' దేల!
పైన నుండె నవగ పైకప్పునను నింక
చిన్న మక్కానపురి చిన్ని హనుమ! 115

'హనుమ ! యంచు బిల్వ ఆతురతతో నిక
చి వగవులు యింక చిందులాడ
చిటిక లాగెనింక చి హాసము నడుచు
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ' 116

హమ్మ యంచు మిగుల ఆరాటమును తగ్గ
అందరిక యుండ అ రి యింక
'సీత' వచను గోర చేయు రాముని సేవ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 117

చిన మక్కెన పురీశ చిన్ని హనుమ యింక
అందుకొనుము యింక ఆశదీర
చిన్ని శతక మొకటి చేతగాకను వ్రాయ
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 118

రాసి యుంటివయ్య రాఘవేంద్ర కరుణ
మూలరాముడింక మెచ్చుటుండ
హనుమ సుహిమ దెలియ నందర కింపుగా
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 119

చిన్న మక్కెనపురి చిన్నవాడను యేను
శాస్త్రి యన్న జేం చెలగువాడ
శివ, సదాశివులకు చిన్న వాడను యేను
చిన్న మక్కెనపురి చిన్ని హనుమ! 120

ఓం శ్రీ సిద్ధి విఘ్నేశ్వరాయనమః

# గంగమ్మ శతకము

## రచనః– శతకకవి చి॥ల॥నా॥శాస్త్రి

శ్రీగవురమ్మవు నీవయె
గంగవునీవయె గదమ్మ గతులన్ మార్చన్
ఆగడముసేయగ కోరుచు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 1

ఊగవె కోవెలయందున
ఊగమె తీరని వెతలతొ యూరిని నింతన్
వేగమెబాధలు దొలగగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 2

సాగరె జనులును గుంపుగ
పొగడుచు పెక్కుడు మహిమల పరిపరి విధముల్
తగవుల దీర్చగ గొప్పగా
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 3

నగుమోముతొ ననుదినమును
నగుపింపవె నరవరులకు యగతులు దొలగన్
చిగురింపగ మనమునికను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 4

తగువేషములేయగ తీ
యగ మీసము సత్వరముగ యాదృచ్ఛికమున్
మొగమాటమేలతానిక
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 5

గంగను జుట్టరె గంధపు
పెగతో గండములు తొలగజేయగ నింకన్
రోగముల బాపరాగను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 6

అంగనయైనను ఏషయ
కొంగును బట్టుక తిరుగరె కూరిమిభక్తిన్
కంగులమున నిమరగనిక
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 7

బిగులపెంకెలు మెండుగ
అగరులు యెగయవె మొగదలయచ్చెరువొందన్
వగవుల మాయమవగనిక
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 8

గగనము కాదెపో కోరగ
త్రాగరె జూడరె నిజముగ కోర్కెలు దీరన్
త్రాగగ తీర్థము బిగువుగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 9

లోగడచేసిన తప్పులు
సాగిలముగపడగ మరిక శరణము నీయున్
అగువును దప్పగ తృటితో
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 10

చెంగలువ బూలతో నిం
పుగ బూజించియు మరికను పొంగలిబెట్టన్
చెంగుల నడుమను నెగురుచు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 11

గంగికి బెట్టిన గాజుల
క్రోగును శక్తిని చిరుతలు పొందుగ వాడన్
యిగురింపగ మనము నికను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 12

నాగళిదున్నగ రెడ్డియు
వగచుచు నగుపడదె పావ వడ్డున యింతన్
ఎగవెత్తగ " గంగ " యంచును
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 13

ఛంగున ఎగురుగ పల్లెను
గంగయు బెద్దగ బెరుగదె గమయుచు చింకన్ (పరిమళించుచు)
అంగన లమ్మోయ్యనగను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 14

బెంగయు నెందులకింకను
గంగమ నీదాపునుండ గతులను మారన్
సద్గతినొందగ నింకను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 15

బంగరు తల్లిగ నికను బె
రుగదె "యటవిలాల" యందు రాగము తోడన్
సంగతము లింక దెల్పగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 16

గంగమ గుణగణములు తెలి
యగ విచిత్రముగను జెప్పయాసముతోడన్
వగంమును మధురము గాగను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 17

గంగమ యందము తెలియగ
అగిలాలను చేరదునిక యంమృత తోడన్
వగవక పాశెపు గొలుసు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 18

వేగము కోరదె తనకీ
యగనిక క్రిష్ణనగరపు యధిపతి మిగులన్
లొంగదె పెదిరెడ్డి యునికి
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 19

గంగయు నగుబడగ రాకా
సిగవిక కత్తితో నరుకగ జొచ్చిన యటులన్
బాగగ తిరుపతి పురమున
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 20

దొంగగ దాగడె కైకా
యిగుడిసె యందున మరుగున యిరుకుగ నింకన్
గగనమె గావక యుండగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 21

అగడు పడిన పాళిడును
క్రుంగియు మనమున జొరబాడె కర్ణుపు వీధిన్
గంగయు తిరుగగ వెదకుచు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 22

గంగయు వెదుకదె తిరుపతి
నగరము నందున మరిమరి నరుకగ వానిన్
అంగన మోహితుడగుటను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 23

గగనమె గంగకు బిడ్డగ
దాగు కొనగ ముండ్ల పొదల దణియుచు యింకన్
తెగడగె యేడవరోజున
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 24

దాగడె తాతయ గుంటను
వేగమె మూర్ధపొదలందు విధివంచితుడై
ఉగ్రమున జంపగ వానిని
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 25

గంగయు గుండెను జీల్చియు
త్రాగగ రక్తము మరిమరి తనివియు దీఱన్
ఊగగ రౌద్రముతో నిక
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 26

జాగర మూండియు శాంతిం
పగ జాతరసేయ రెనిక పండగవోలెన్
తెగ మెచ్చగ గంగమ్మయు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 27

గంగను దేవతగా ఎరు
గగ నిక జాతర వరుసగ గ్రామము అందున్
జగతిని గూడను సేయగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 28

గంగను కోరరె యిట నిల
వగ తాతయ్యగుంట నొద్దు వనరుగ నింకన్
జగతిని మహిమలు విరియగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 29

గంగకు బలులను శాంతిం
పగ నిచ్చి గుడినిక గట్టి భక్తులు గోరన్
నగరప్రజ నాంటి బల్కగ
గంగను గురుతుగ గొలువుమ గమ్యము జేరన్ 30

గంగమ సోదరిమణులను పెద్ద
గంగమ ముత్తెలు పోలేరి ఘనముగ యంకా
ళి నేరెళ్ళ శాళ్ళన్ కాగను
గంగను గురతుగ గొలువుము గమ్యము జేరన్ 31

త్రాగగ రక్తము వారును
జగతియు కంపింప నింక చోద్యము లేకన్
జగతి కట్టడి సేయగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 32

తెగ జూడగ పొలిమేరల
గంగమసోదరి మణులను గతవైనమునన్
యగరుతో బూజలు సల్పగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 33

త్రాగగ రక్తము యింకను
ముగియగ వాల నరబలు మంత్రములతో నా
పగ యన్నమయ్య పూనగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 34

తెగువున నాతడు బదులీ
యగ జంతువుల నొప్పయవ్వార మికన్
యాగగ యంతటితో నిక
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 35

గంగయు కాపాడెదె నిక
నగరంపు ప్రజలను మిగులగ నమ్మిక తోడన్
జగతిని కీర్తింప బడగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 36

మోగగ చాటును మొదటిదగు
మంగళవారపు దినమున " మే " నెల యందున్
మంగళ మెగ నవిలాలకు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 37

పొగడగ తరమేర చాటును
నగుపడ కుంకుమ పసుపుతో యరసర చీరల్
మంగళ తూర్యమే మ్రోగగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 38

జగరములతో జాతర జ
రుగు యేడు దినముల సంబరములును మరునా
ట్మంగళవారము పురమున
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 39

గంగమ జాతర రోజుల
పగలే వేషములు వేయ 'పగలును' తొలగున్
శగలే శమించి పోవగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 40

గంగకు సంబరములచే
యగ సందడి కలుగదె నిక యాదృచ్ఛికమున్
మంగళము లిడక గంగకు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 41

మగవారిక మారరె పై
రాగులుగను మొదటిరోజు రంగులతోడన్
గంగయు తృప్తియు జెందగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 42

నగలతొ కుంకుమతో నిక
వగలను బోవరె మగలును వగవక యింకన్
యగులగ పొగలను మరియిక
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 43

నగరిని తిరుగరె కావ్యతో
పోవక మగువలకు రెండవదినమున నికన్
వగలను వగలను బోవగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 44

ఈగల పోసెను వ్రాలరె
బొగ్గును పూతుక తిరుగరె బిలబిల మంచున్
మిగులగ వేడను జుట్టియు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 45

తెగడిట్ట బూతు వేదము
లగ భావింపగ నిక గంగ లీలల్ జూపన్
(వళపర్చుకొనుట) లోగొనగ జనుల నింకను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 46

నాల్గవరోజున వరి వే
యగ పలువేషముల నికను యత్నముతోడన్
గంగయు మెచ్చగ గొప్పగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 47

ఆగియు యైదవ రోజున
గంగను వేషమున నుండి గంతులు వేయన్
గంగకు బల్కగ నింపుగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 48

లాగియు జుత్తు పుడి బిగిం
చగ నున్నవు కుండ నందు చోద్యము లేకుం
డగ మూడు కొండలుండగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 49

క్రమోగగ సప్పరములు యను
వుగ నిక వేయగ దరువును వుత్సాహమునన్
యద్గులు తడబడు చుండగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 50

అగరులు వదలగ నిక గుబు
రుగ మరువగలమె నిజముగ రూపమునింకన్
గగనమె కనుగొన యమ్మను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 51

ఆగలుగె కుండలు మాడును
తగులగ నొకదానిపై యదనముగ నుంచన్
లగువున కిలకిల యాడగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 52

మ్రోగగ పలకలుమరి తిరు
గగ పప్పరముల పురమున గలగల మనుచున్
రాగములో బూతు బలుక
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 53

గగనము నుండియు నికరా
లగ పూలను జలజల రెక్కలయు జేగన్
ఆగుగాక యంచు బల్కగ
గంగను గుతుతుగ గొలువుము గమ్యము జేరన్ 54

మంగళ వాద్యములిక మ్రో
గగ గింగురు మంచును నిక గలగల యంచున్
గంగమ దీవించ జనులను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 55

మంగళములునిక దెల్పుము
గంగకు మంచి నొనగూర్చ గగ్గుయులేకన్
పొంగగ బెట్టుచు వింతను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 56

మంగళవారము నాడును
మంగళములు జరుగ నింక మలినము పోదే
మంగళ తూర్యము మ్రోగగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 57

గంగయె గంగియు గాగను
గంగియె గంగమ యగుటను గణ్యము గాదే
గంగయె తల్లిగ నిలువగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 58

నగుమోముతో గనుపింపగ
పొంగుచు నాట్యము జరుపరె పొలిమెరను డీన్
గంగయు తలపున రాగా
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 59

అగుపించదెవిక గంగయు
యగు పిపింపదె మరి మనమున యనురాగముతోడన్
యగు పించగ నగుమోముతో
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 60

మంగళమేసుర కొలువగ
గంగను మంగళము గాదె 'గంగ'తో కొలువన్
మంగళము దెలుప గంగయు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 61

మంగళగౌరియు నామెయె
మంగళ సూచకము యామె మంగళమనగా
మంగళము దెల్పిదల్లికి
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 62

గగనము నంటగ సందడి
గగనమున కెగయ మిగులుగ గాలిపటములున్
గగనమెగయ సంబరములు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 63

పగులగ పలకలు నిక యరు
పగ అమ్మాయనుచు యరచి పనదుగ బిలువన్
గంగయు కదలదు రాగను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 64

నకరపు నందడియె గయగ
గగనము పులకింపదె నిక గలగల మనుచున్
గగనము మెరయగ ఉరుముల
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 65

రాగితొ నంబలి నిడ బై
రాగులు త్రాగగ మృదువుగ రంగుల తోడన్
రాగులె శుచిచేయగ నిక
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 66

ఉగ్గును బోయగ నమ్మయె
అగ్గియు గూడ నిక నామెయె యచ్చెరువొందన్
నిగ్గును దేల్చగ దుష్టుల
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 67

ఇగురింపగ మామనములు
చిగురింపగ నిక చెలిమియు చింతయు దీఱన్
గంగను తిన్నగ మ్రొక్కుచు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 68

బొంగరములవలె తిరుగగ
గింగురసప్పరముల నిడికొని గిరగిర మనుచున్
ఇంగున పలకలు మ్రోగగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 69

రంగుల తోడను స్వప్నము..
గింగురు మంచును తిరుగగ గిడికొన వేలా
బిగువును వదలియు గదలుచు
గ గను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 70

గంగమ్మ యంచును తలచుచు
గంగయ్యంచును పిలువగ గలవరమేలా
గంగమ యంచును యరచుచు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 71

బంగరు తల్లియు నామెయె
కొంగున బంగరును యామె కోరిన దీయన్
తంగున గంటలు మ్రోగగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 72

గంగను యడుగగ నింకను
గంగయు యీయదె మిగులగ కోరిన వరముల్
గంగమ తలపున యుండగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 73

గంగమ సత్యము దెలియగ
మంగళ శుక్రవారములేగ మహిమలు దెలియన్
పొంగలి పంచుచు పొగడుచు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 74

గంగమ శక్తియు దెలియగ
గంగను యికనైన తలచ ఘోరములాపున్
వెంగలి గను యుండ తగునె
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 75

పోగుగ దవ్వాతున్ యుం
చగ పొందుగ దల్దివెట్ట శక్తి గొలధియున్
పొంగలి బెట్టుచు గోముగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 76

గంగమ గుడినిక నడుగిడ
గంగను గొప్పగ గనగను ఘనతయు కలుగున్
గంగను మేల్కొల్పుచు నికను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 77

గంగను శరణము యనగగ
గంగయు శరణము నీయదె గతమును మారన్
నగవక శరణము వేడుచు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 78

పొంగలి బెట్టగ నింకను
పొంగుచు మిగులక వరములు పొందగ వేగన్
కొంగున బంగరు గూడగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 79

గంగను నభిషేకము సే
యగ నూటొక బిందెతోడ యరమరలకన్
ఓగుయు తొలగదె తిన్నగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 80

మంగళవారము పాలభి
షేకము సేయన్ మిగులగ వేగియు దొలగున్
గంగయు గోముగ నిమరగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 81

మంగళ హారతు లీయగ
మంగళములు కలుగజేవె మతిమరి మిగులన్
మంగళ గౌరియు నాగను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 82

ముంగిట యింటింటను యా
ర్తిగ యంబలికను బోయ తృప్తియు దీరన్
మ్రింగుచు గుటకలు వేయుచు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 83

గంగయె యింటింటను నొక
గంగమగ నిలచి వెలసితు గంజియు బోయన్
గగ్గోన శక్యమె గంగను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 84

గంగను జూడగ నికషుం
దుగ క్లేశాలు గనరె దుష్టము దొలగన్
వేగమె చేయుచు గంగను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 85

ఇగచేయుగ బొమ్మను నిలు
వగ శిలవలె నిక మహిమలు వ్యాపించగాన్
నగుపడదె పులివలె నింకను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 86

ధగధగ మెరయుచు నిక యూ
రేగి ప్రసాదమిడ భక్తి రెపరెప లాడన్
ఊగగ పేరంటాళ్ళను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 87

చెంగున ఎగురుచు చెంపను
తంగున గొట్టగ పగులగ దాలుచు నింకన్
మొగబడ మృత్తిక కైవిక
గంగను గురుతుగ గొలుపుము గమ్యము జేరన్ 88

అగుపుగ నిమ్మల దండల
పగడపు దండల వరెనిడి ప్రార్థన చేయన్
అందగ యుండగ మెండుగ
గంగను గురుతుగ గొలుపుము గమ్యము జేరన్ 89

నాల్గు పొలిమేరలందున
నల్గురి సుఖముమ గనగను నడయాడగనికన్
నగరికి రక్షగ యుండగ
గంగను గురుతుగ గొలుపుము గమ్యము జేరన్ 90

బిగువుగ వేపపు యాకుల
ను గట్టి మొక్కులను దీర్చి సుతులను ఐదుకన్
గంగయు హానమునుండగ
గంగను గురుతుగ గొలుపుము గమ్యము జేరన్ 91

గంగయె ధర్మము సత్యము
గంగయె శాంతియును నీతి గతియునుగాగన్
గంగయె నిత్యంబగుటను
గంగను గురుతుగ గొలుపుము గమ్యము జేరన్ 92

గంగకు కుంభము నిండుగ
తెగబోయగ కుంభవృష్టి బెంపుగ కురియన్
నింగియు పెళ్ళున యురుముగ
గంగను గురుతుగ గొలుపుము గమ్యము జేరన్ 93

రంగులతో స్రపములచే
యగ గోపురములు గనికను యత్నముతోటిన్
ఱంగున దప్పుల మ్రోగగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 94

మొగలిరేకుల వరె నిగ
నిగ మను పుత్యాల చిలకల సీటు రథమ్మున్
భాగ్య నగుల జేయగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 95

గంగకు పంచామృత యభి
షేకము చేయగ మరియిక వేవయు బెరుగున్
గంగయు శాంతింపగ నిక
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 96

గంగకు బెట్టిన నలుపు ము
పగులు చిరుతలకు తోడుగ రహాటులు దోలగున్
గంగమశక్తియు దెలియగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 97

పగులగ టెంకాయలు మిగు
లుగ యమరుగ నికను మనసులు విరియగ నికన్
గంగయు దీవెనలీయగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 98

పొంగలి బెట్టగ అమ్మకు
పొంగలి పంచగ మిగులుగ పదిమందికికన్
పొంగలి గోరగ గంగయు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 99

గంగను శరణము వేడర
గంగయు నీయదె శరణము గతులను మాకన్
గంగయె శరణము గాగను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 100

గంగయె తాపసి రూప వ
తిగ నిలువగ పురమునందు తిష్టయు వేయన్
గంగను మరువక దలచుచు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 101

జాగరణ చేయుచింకను
జాగరణయె జాత్రగాగ ఝాముల వరకున్
గంగమ జాతర జరుగగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 102

గంగమ యంచును పిల్లలు
గంగను చుట్టియు నెగురగ గలగల మంచున్
గంగయు గోముగ నిమురగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 103

గంగమ పంతము యేలనె
సద్గతిగలిగించ మాకుసాయము నీవే
వేర్గతియు లేదంచును
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 104

మ్రోగగ గుడిలో గంటలు
మ్రోగగ డప్పులు మరిమరి మోతల తోడన్
మంగళహారతి నిచ్చుదు
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 105

అగుపడవే కలలందున
యగుపడవే హృదయ మందు యాశ్చర్యమునన్
యగుపడగను నింటింటను
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 106

గంగను నమ్మర నింకను
గంగమచరితము చదువక కొరతలు దీరన్
గంగయు హృదిలో మెదలగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 107

గంగమ్మ చరితము నిక వ్రా
యగ నెంచియు వ్రాసితి గద యణకువతోడన్
గంగయె తోడును యుండగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 108

గంగమ యేను చినమకెన
నగరపు వాసుడను శాస్త్రి నామము తోడన్
చిగురింపగ నిక యాటనిట
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 109

దిగువున వ్రాయగ నెంచగ
గంగయు చేదోడు రాదె గజిబిజి తొలగిం
పగ నిక రచనము నందున
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 110

గంగమ చి॥ల॥సౌ॥ శాస్త్రిని
నగరము చినమకెన గాదె నికరముగ వికన్
తగురీతిన దీపింపగ
గంగను గురుతుగ గొలువుము గమ్యము జేరన్ 111

# గంగమ పంచరత్నములు

50229

గంగమ మొగమును జూడగ
గంగమ పాదములదాక కార్యముగూడ[illegible]
గంగమ రూపము దలచుచు

గంగమ ముక్కెరయదిగో
గంగమ హారములు గనగ కపటము [illegible]
గంగమ హృదివిక చాకగ గం॥

గంగమ జుట్టును ముందుగ
గంగమ జాడను తదుపరి గతులను మారన్
గంగతో నభిషేకించుచు గం॥

గంగకు బెట్టిరె చీరెలు
గంగకు పూయగ పసుపును గాజులు పిలుపన్
గంగకు కుంకుమ బెట్టుచు గం॥

గంగకు బెట్టిగ పారెము
గంగవె మేల్మను మనకును కలికాలమునన్
మంగళహారతి నిచ్చుచు గం॥

శతకమంజరి మొదటిభాగం సమాప్తం

---

ముద్రణ :- మల్లేశ్వరి ప్రెస్, బాపట్ల.